వనితా
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 21 పేజీలు: 16 వెల: 6.50

రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక 2లో
జయలలిత ఆభరణాలకు ఆరు ట్రంకు పెట్టెలు! 5లో




# 100% సాక్షరతకే 'తోఫా'లు

- వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారులకు నగదు జమచేసిన సిఎం జగన్
- ఇప్పటిదాకా 56,194 మందికి 78.53 కోట్లు జమ



**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చదువు మనిషికి ఆలోచన శక్తిని ఇస్తుందన్నారు.అందుకే అన్ని ప్రాధాన్యత కార్యక్రమాలకు ప్రభుత్వం కనీస విద్యాజ్ఞానం ఉండే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. మంగళవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి అక్టోబరు- డిసెంబరు-23 త్రైమాసికానికి అర్హులైన 10,132 మంది లబ్ది దారులకు కంప్యూటర్ బటన్ నొక్కి రూ.78.53 కోట్లు జమ చేసారు.ఇప్పటి వరకు 56,194 మంది 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' లబ్ధిదారులకు రూ.427.27కోట్లు జమ చేసినట్లు తెలిపారు.రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరాతాంధ్రగా చూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని, కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమం ద్వారా లబ్ది లభించాలంటే వధువు,వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు.బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం,పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తము మ్డిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కూడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ది రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. తమ ప్రభుత్వం కల్యాణ మస్తు, షాదీతోఫా కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత 2022 అక్టోబరు- డిసెంబరు త్రైమాసికంలో 4,536 లబ్దిదారులకు రూ.38.18కోట్లు, జనవరి-మార్చి2023 త్రైమాసికంలో 12,132 మంది లబ్దిదారులకు రూ.87.32 కోట్లు, ఏప్రిల్- జూన్ 2023లో 18,883 మంది లబ్దిదారులకు రూ.141.60కోట్లు, జూలై-సెప్టెంబరు 2023 త్రైమాసికానికి 10,511 మంది లబ్దిదారులకు రూ.81.64కోట్లు,అక్టోబరు-డిసెంబరు23 అంటే ప్రస్తుత త్రైమాసికానికి 10.132 లబ్దిదారులకు. రూ.78.53కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో 17.709 మంది లబ్దిదారులకు రూ.68.68కోట్లు ఇచ్చి సరిపెట్టారన్నారు. అదే తమ ప్రభుత్వం దాదాపు రెండు రేట్లు మేరకు లబ్దిదారులకు ప్రయోజనం కల్పించిందని ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు,ఆయా కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్సిలు, జిల్లాకలెక్టర్లు, ఆయాశాఖ జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి,వారి వివాహన్ని గౌరవప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.ఎస్‌సి,ఎస్‌టీ.బీసీ.మైనార్టీలు,దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా"ను అందిస్తున్నామన్నారు.వధూవరుల వివాహమైన 30 రోజులలోపు తమదగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. వేరిఫికేషన్ పూర్తయిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" అందిస్తామన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలు >>2



## కేంద్ర విద్యాసంస్థలు జాతికి అంకితం

### హైదరాబాద్, తిరుపతి, కర్నూలు, విశాఖలో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

### ఎన్డీయె హయాంలోనే కాశ్మీర్ అభివృద్ధి

### 370 ఆర్టికల్‌పై సినిమాను స్వాగతిస్తున్నా: ప్రధాని మోడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను అందుబాటులోకి తెచ్చింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రకటించిన కేంద్ర విద్యాసంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భవనాలను ప్రధాని జాతికి అంకితం చేశారు. ఐఐఎం విశాఖ, ఐఐఐ టిడిఎం కర్నూల్ శాశ్వత క్యాంపస్‌లను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్‌ను వర్చువల్ మోడ్‌లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇచ్చిన >>2

# రైతుల చర్చలు మళ్లీ విఫలం



## శంభూ సరిహద్దులో మోహరించిన రైతులు

## ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఢిల్లీ శివార్లలో హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనలతో ఢిల్లీ పరిసరాలు అట్టుడుకుతున్నాయి. పంటలకు కనీస మద్ధతు ధరపై నాల్గో దవిడత చర్చలు కూడా విఫలం కావడంతో బుధవారం ఢిల్లీని ముట్టడిస్తామని రైతు సంఘాలు ఇప్పటికే ప్రకటించాయి. దీంతో హై అలెర్ట్ నెలకొంది. పలు వైపులనుంచి ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు వేల సంఖ్యలో బయల్దేరివెళుతున్నారు. అయితే ఢిల్లీ ముట్టడి ప్రకటన నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తమై రైతులను అడ్డుకుంటున్నారు.

పంజాబ్ హార్యానా సరిహద్దులోని శంభు బోర్డర్ నుంచి భారీ యంత్రాలతో రైతులు ఢిల్లీవైపు దూసుకొస్తున్నారు. బుల్‌డోజర్లు, జేసీబీలతో రైతులు రావడంతో పరిస్థితి అదుపుతప్పుతోందని కేంద్రం భావిస్తోంది. అయితే పోలీసుల బారికేడ్లు బద్దలు కొడ్తామని రైతు సంఘాలు మొడిగా ముందుకు వెళుతున్నాయి. ఈ క్రమంలో రైతుల ఆందోళనపై పంజాబ్ హార్యానా కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆందోళన చేసే హక్కు అందరికీ ఉందని,, కానీ ప్రశాంతంగా నిరసనలు చేపట్టాలని కోరింది. హైవేలపై ట్రాక్టర్లు, ట్రాలీలతో రైతులను అనుమతించొద్దని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తమకు అవసరమైన పంటలు కాకుండా ప్రభుత్వానికి నచ్చిన పంటలకు ఐదేళ్లపాటు కనీస మద్దతు ధర గ్యారంటీగా ఇస్తామని కంద్రం చెబుతోందని, లిఖితపూర్వక హామీనివ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే నాల్గో విడత చర్చలు కూడా విఫలం కావడంతో కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోకి ఎవరిని ఎంటర్ కానివ్వకుండా చర్యలు తీసుకున్నారు.

కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలను రైతు సంఘాలు అంగీకరించలేదు. దీంతో బుధవారం మరోసారి ఛలో ఢిల్లీకి రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. తాము శాంతియుతంగానే చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతామని రైతు సంఘాలు వెల్లడించాయి. తమ డిమాండ్ల సాధనకు ఆరు రోజులుగా ఢిల్లీ శివారు శంభూ వద్ద రైతులు ఆందోళన చేస్తున్నారు. రైతు సంఘాల నేతలతో నాలుగు విడతలుగా కేంద్ర ప్రభుత్వం తరపున మంత్రులు చర్చలుజరిపారు. ఢిల్లీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆందోళన విరమించాలని, ప్రభుత్వం డిమాండ్లను పరిశీలి స్తుందని చెప్పినా రైతులు వినిపించుకోవడం లేదు. శంభూ >>2

# రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి అధికార పార్టీకి చెందిన ముగ్గురు వైఎస్సార్సీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నామినేషన్‌ల ఉపసంహారణకు తుది గడువు ముగిసింది. రంగంలో నిలిచిన వైఎస్సార్సీ అభ్యర్థులు గొల్లబాబురావు, వైవీ సుబ్బారెడ్డి,మేడా రఘునాధరెడ్డి ఏకగ్రీవమైనట్లు స్పష్టమైంది. ఇందుకు సంబంధించి ఎన్నికల అధికారి అధికార ప్రకటన చేయాల్సివుంది. రాజ్యసభలో ఇప్పుడు వైకాంగ్రెస్ పార్టీ 11 మంది ఎంపీలున్నాయి.

ఒకరకంగా ఆ పార్టీ పలు సందర్భాలో రాజ్యసభలో నిర్మాణ శక్తిగా నిలువనున్నది.ఈ పరిణామాల నేపథ్యంలో టిడిపికి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నాలుగు దశాబ్దాలుపై బడిన రాజకీయ చరిత్ర కలిగిన టిడిపి ఈ పరిస్దితి రావడం ఇదే ప్రథమం. రాజ్యసభకు ఎన్నికైన వైఎస్సార్సీ అభ్యర్థులు గొల్లబాబురావు,వైవి సుబ్బారెడ్డి,మేడా రఘునాధరెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.



సిఎం జగన్‌తో రాజ్యసభకు ఎంపీలుగా ఎన్నికైన గొల్లబాబురావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడి!

- అధిక ఛార్జీలతో దోచుకుంటున్న టాక్సీ డ్రైవర్లు
- ప్రిపెయిడ్ విధానానికి గ్రహణం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులు తీర్చుకునేందుకు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై అధిక ఛార్జీలు వసూలుచేసి ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంతదూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోఫణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలుమార్లు భక్తులు "డయల్ యువర్ ఇఒ"కు ఫిర్యాదు చేస్తున్నారు. నిర్ణీత ఛార్జీలు వసూలుచేసేలా, ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడిపేలా టిటిడి, తిరుపతి జిల్లా పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే గత ఏడునెలలుగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీయజమానుల ఒత్తిళ్లు, రాజకీయ నేతల ప్రోద్బలం పోలీసు అధికారులపై రావడంతోనే మిన్నకుండిపోయారనే వాదన లేకపోలేదు. తిరుమలకు దేశవిదేశాల నుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటే వీరిలో 70శాతం మంది భక్తులు ఆర్టీసీ బస్సులు, రైళ్లలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందురోడ్డుపై నుండి సిఆర్ఒ, పిఎసిలు, పద్మావతి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే 300రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చుయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధిక శాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూ కాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు!:**

తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్లాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే. భక్తులకు సేవల పేరుతో,బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500 వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.



మంగళవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల


## మళ్లీ సొంత గూటికి ఆళ్ల

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) మళ్లీ వైకాంగ్రెస్ గూటిలో చేరారు. సిఎం జగన్ ఆయనను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. రాజకీయాల్లో అనుహ్య నిర్ణయంతో ఒక్కసారిగా సంచలనం సృష్టించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీకి, ఎంఎల్ఏ పదవికి డిసెంబరులో రాజీనామా చేసారు. ఆయన ఎంఎల్ఎ పదవి రాజీనామాకు ఇంకా ఆమోదం లభించలేదు.

ఆళ్ల రాజీనామా అప్పట్లో తీవ్ర సంచలనం >>2

# ఉత్తరాంధ్ర గర్జనతో జగన్ గుండె గుబులు

## నర్సీపట్నం 'శంఖారావం'లో లోకేష్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బాబు హయాంలో ఉత్తరాంధ్రను అద్భుతంగా అభివృద్ధి చేస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి ఒక్కటే తీసుకువచ్చారని, బాబు హయాంలో పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు తీసుకువస్తే, ఈప్రభుత్వంలో రోజుకో కుంభకోణం, రోజుకో కిడ్నాప్, రోజుకో హత్యలు జరుగుతున్నాయని టిడిపి యువనేత నారాలోకేష్ వీమర్శించారు. నర్సీపట్నం ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. విశాఖపట్నం ఎంపి భార్య, కొడుకు కిడ్నాప్ అయ్యారంటే ఇక మన పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించాలన్నారు. అంతేకాందు..రోజుకో బూకబ్జా.వైకాపాభూకబ్జాలకు వ్యతిరేకంగా మాట్లాడిన విశాఖ ఎమ్మార్వో రమణయ్యను అతికిరాతకంగా కొట్టిచంపారన్నారు. జగన్ ప్రతి సభలో తండ్రి వయసున్న చంద్రబాబును ముసలోడు,ముసలోడు అంటున్నారని, రోజుతో ముసలోడు ఎవరో తేలిపోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ బస్సు నుంచి దిగాలంటే స్టూల్ వేయాలి. కొబ్బరికాయ కొట్టాలంటే రాయిని ఇద్దరు పైకి ఎత్తాలి నడుం కూడా వంగదు జగన్‌కు, జగన్‌కు బైక్ నడపడం కూడారాదు. ఆటు ఇద్దరు ఇటో ఇద్దరు పట్టుకోవాలి, గత నాలుగేళ్ల పది నెలలుగా గంట సేపు కూర్చొని ఒక్కశాఖకూడా సమీక్ష చేయలేదని విమర్శించారు. సాయంత్రం 6గంటలయితే చాలు ఇంటికెళ్లి పడుకుంటాడన్నారు. జగన్ టైం, డేట్‌నువ్వు ఫిక్స్ చేయి...తిరుమల >>2

చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే! 5లో



మంగళవారం సుల్తాన్‌పూర్‌లో ప్రత్యేక కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

# 100% సాక్షరతకే 'తోఫా'లు

>> చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే,అదే కులంలో వివాహాలు చేసుకున్న వధువులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని పలువురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్ళికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు. 17,709 మంది లబ్దిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ..68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందనాన్నరు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని, కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు, ఎస్‌టి వధువు పెళ్లికి రూ.లక్ష,కులాంతర వివాహం చేసుకునే ఎస్టి వధువుకు 1.20లక్షలు,బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు, బిసి వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు,మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష,విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద అంది స్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి మంత్రులు సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసగోపాకృష్ణ (వేణు), సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్,, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వర్చువల్ పలు జిల్లాల నుంచి లబ్దిదారులు సిఎం జగన్‌తో మాట్లాడారు.



మంగళవారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి అయోధ్యలోని రామాలయం సందర్శించిన దృశ్యం

# తెలంగాణలో ఉచిత విద్యుత్‌కు ఆంక్షలెన్నో

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణలో ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు విద్యుత్ శాఖ చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తయింది. మార్చి నెల నుండి అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఉచిత కరెంట్ పథకం అమలుకు విద్యుత్ శాఖ సిద్ధం చేసిన మార్గదర్శకాల్లో పలు ఆంక్షలు, నిబంధనలు విధించినట్లు తెలియవచ్చింది. నెల వారీగా ఉచితంగా అనుమతించే వినియోగం పేరిట ( ఫ్రీ మంత్లీ కంన్జప్షన్ (ఎంఇసి)) పేరిట ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనుంది. విద్యుత్ శాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు షరతులు వర్తించనున్నాయి. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున వాడిన విద్యుత్‌కు అదనంగా 10 శాతం విద్యుత్‌ను మాత్రమే గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా సరఫరా చేయనుంది. నెలకు 200 యూనిట్ల గరిష్ట పరిమితికి లోబడి ఈ పథకం అమలు కానుంది. అంటే గత ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబ వార్షిక విద్యుత్ వినియోగం 960 యూనిట్లు అయితే, సగటున నెలకు 80 యూనిట్లు వాడినట్లు నిర్ధారిస్తారు. దీనికి అదనంగా మరో 10 శాతం అంటే 8 యూనిట్లును కలిపి గరిష్టంగా 88 యూనిట్ల కరెంటును మాత్రమే ఆ కుటుంబానికి ఉచితంగా సరఫరా చేయనున్నారు. 88 యూనిట్లకు మించి వాడిన విద్యుత్‌కు సంబంధిత శ్లాబ్‌లోని రేట్ల ప్రకారం బిల్లులు వసూలు చేయనున్నారు. ఒక వేళ 2022-23లో సగున నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినట్లయితే ఇక పథకం వారికి వర్తించదు. ఈ విధంగా వార్షిక విద్యుత్ వినియోగం 2,400 యూనిట్లు మించిన వినియోగదారులు ఈ పథకానికి అర్హులు కారు. ఇక నెలకు అనుమతించిన పరిమితి (ఎంఈసీ) మేరకు ఉచిత విద్యుత్‌ను వాడిన వినియోగదారులకు జీరో బిల్లులను జారీ చేయనున్నారు. అంటే వీరు ఎలాంటి చెల్లింపులూ చేయాల్సిన అవసరం ఉండదు. ఒక వేళ వినియోగం అనుమతించిన పరిమితికి మించినా, గరిష్ట పరిమితి 200 యూనిట్ల లోపే వాడకం ఉండాలి. ఇప్పుడు కూడా అదనంగా వాడిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లును సంబంధిత టారిఫ్ శ్లాబు ప్రకారం జారీ చేశారు. అదే నెల వినియోగం 200 యూనిట్లకు మించితే మాత్రం వాడిన మొత్తం కరెంట్‌కు బిల్లును యదాతథంగా జారీ చేస్తారు. ఇటువంటి వారికి ఎలాంటి ఉచితం వర్తించదు. కాగా విద్యుత్ బిల్లులు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సిన వినియోగదారులకు గృహ జ్యోతి పథకం వర్తించదు. బకాయిలన్నీ చెల్లించిన తర్వాతే ఈ పథకాన్ని వర్తింప చేస్తారు. గృహ జ్యోతి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బిల్లులను చెల్లించకుండా బకాయి పడిన వారికి సైతం పథకాన్ని నిలుపుదల చేస్తారు. బిల్లులు చెల్లింన తదుపరే మళ్లీ పునరుద్ధరిస్తారు. ఇదే సమయంలో పరిమితికి లోబడి యూనిట్లు వాడిని ఒక కుటుంబంలో ఒక కనెక్షన్‌కు మాత్రం ఉచితాన్ని అందించనున్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండి తదుపరి విడిపోయి ఒకే ఇంట్లో వేర్వేరు విద్యుత్ కనెక్షన్లతో ఉన్నా వారిలో ఒక్కరికి మాత్రమే దీన్ని వర్తింప చేయనున్నారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 1,09,01,255 దరఖాస్తులు రాగా, ఇందులో 64,57,891 దరఖాస్తులు ఆధార్‌తో అనుసంధానమైన తెల్ల రేషన్ కార్డులను కలిగి ఉన్నారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ నిర్ధారించింది. వీరిలో 34,59,585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండటంతో, వీరికి తొలి విడతగా ఉచిత కరెంట్‌ను వర్తింప చేయనున్నారు.

# రైతుల చర్చలు మళ్లీ విఫలం

>> సరిహద్దుల్లో బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన రైతులు వేల సంఖ్యలో ఇక్కడికి చేరుకున్నారు. రైతులతో చర్చలు విఫలమైన నేపథ్యంలో హర్యానాలో ఇంటర్నెట్ సేవలపై విధించిన నిషేధాన్ని పొడిగించారు. ఇంటర్నెట్, ఎస్ఎంఎస్‌లపై కూడా నిషేధం అమలు చేస్తున్నారు. రైతులు ఢిల్లీకి ఎంటర్ కాకుండా శంభూ బార్డర్ వద్ద పెద్ద ఎత్తున భద్రతా దళాలు మోహరించాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక



**జైపూర్,ఫిబ్రవరి :** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే రాష్ట్రం నుంచి నామినేషన్ వేసిన బిజెపి నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగిసింది. రాష్ట్రంలో మూడు స్థానాలకు బరిలో ముగ్గురు మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది.లోక్‌సభ ఎంపీగా 6పర్యాయాలు పనిచేసిన సోనియా గాంధీ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కుచెందిన జైపూర్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా సోనియా సోనియా 2006 నుంచి రాయ్‌బరేలీ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అమేథీలో రాహుల్ ఓడిపోయినప్పటికీ సోనియా రాయబరేలీ స్థానాన్ని గెలుచుకొని ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుచుకున్న ఏకైక స్థానంగా నిలిచింది.

# నేటినుండి మేడారం మహాజాతర

## గద్దెలకు చేర్చేందుకు పయనమైన పూజారులు



**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర మొదలుకానుంది. కోట్లాదిమంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూస్తున్నారు. నేడు బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. గురువారం ఉదయం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి మేడారానికి తీసుకురావాల్సిన దేవతలను తీసుకువచ్చేందుకు ఇక్కడి నుండి వేరువేరుగా వెళ్తారు. కొండాయిలోని గోవిందరాజు, కన్నెపెల్లిలోని సారలమ్మ, పూనుగొండ్లలోని పగిడిద్దరాజును సిద్ధం చేసి పెనక వంశస్తులు పయనం చేస్తారు. అక్కడ బయలుదేరి లింగాల మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో విడిది చేస్తారు. పోలీసుల బందోబస్తు రోప్‌ త్రాడు మధ్యన పెనక వంశస్తులు సాయంత్రం 4 గంటలకు పయనమై పస్ర నుండి పడిగాపురం చేరుకుంటారు. ఇక్కడ పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడి నుండి 5 -6 గంటల సమయంలో మేడారం చేరుకుని సమ్మక్క గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ట చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ట జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.

**మరుసటి రోజు సమ్మక్క ఆగమనం**

మరుసటి రోజు గురువారం చిలకలగుట్టలో కొలువైన సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం సిద్దమవుతుంది. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ, మునేందర్, మిగతా పూజార్లతో కలిసి ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంత్రి సీతక్క ప్రత్యేక అధికార లాంఛనాలతో అధికారులను పూజార్ల చెంతకు పంపిస్తారు. ప్రభుత్వం తరుపున కలెక్టర్, ఇద్దరు మంత్రులు, జిల్లా ఎస్పీ, చిలకలగుట్ట దగ్గర సమ్మక్క కోసం ఎదురుచూస్తారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:20/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 966820
2nd Prize Rs.7000/- 30396
3rd Prize Rs.3500/-
12371 27321 37133 78564 79962
81875 84608 88906 89235 95853
4th Prize Rs.200/-
0066 2409 2799 3982 4194 4460 7840
9448 9875 9987
5th Prize Rs.100/-
0705 1561 4760 4794 5115 5191 5628
5862 6716 7862
6th Prize Rs.50/-
0023 1321 2104 3847 5455 6914 8729
0158 1342 2385 3923 5585 6997 8995
0225 1345 2444 3970 5731 7199 9046
0380 1410 2654 4180 5770 7399 9171
0489 1548 2726 4232 5813 7409 9361
0595 1644 2832 4270 5815 7455 9386
0617 1671 3025 4283 5841 7470 9466
0785 1696 3115 4288 5902 7597 9705
0851 1788 3178 4329 6103 7725 9764
0879 1852 3224 4547 6159 8174 9994
0998 2029 3294 4765 6193 8287
1145 2036 3457 5007 6202 8444
1210 2041 3602 5008 6437 8505
1215 2045 3624 5299 6463 8652
1261 2088 3638 5391 6640 8693

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 215497
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
00204 03125 05714 10597 22468
23980 35474 85522 88846 91981
4th Prize Rs.200/-
1767 2243 2876 3310 3349 3362 4092
4963 6427 7964
5th Prize Rs.100/-
0985 1865 2001 2603 4045 4232 5400
6331 7098 8845
6th Prize Rs.50/-
0051 1470 2781 4526 5435 6680 8391
0102 1497 2871 4528 5505 6788 8701
0111 1552 2901 4599 5689 6832 8706
0281 1827 3030 4602 5719 6987 8715
0456 2104 3339 4895 5755 7036 8818
0646 2105 3445 5028 5793 7460 8830
0683 2165 3496 5146 6209 7574 9284
0715 2217 3706 5153 6244 7669 9767
0859 2279 3750 5188 6360 7692 9777
1047 2433 3846 5191 6488 7731 9893
1109 2449 3960 5299 6506 7941
1114 2584 3989 5301 6520 7951
1120 2666 4179 5311 6546 8015
1277 2699 4262 5343 6578 8201
1427 2701 4468 5351 6583 8205

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:20/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 678246
2nd Prize Rs.7000/- 18526
3rd Prize Rs.3500/-
16305 21586 30360 50237 59015
62274 66669 80232 97670 98577
4th Prize Rs.200/-
2333 3577 4149 6530 6918 7239 8404
9277 9618 9947
5th Prize Rs.100/-
0633 2656 2930 4748 6361 6757 7630
8803 9029 9992
6th Prize Rs.50/-
0036 1479 2560 4191 6047 7277 8750
0095 1591 2648 4223 6174 7321 8929
0300 1623 2687 4499 6181 7417 8953
0307 1629 3044 4532 6329 7522 9107
0482 1674 3385 4669 6448 7536 9414
0507 1720 3448 4726 6560 7561 9513
0523 1728 3486 4813 6596 7897 9520
0559 1816 3545 4879 6605 7899 9522
0735 1835 3591 4984 6615 7954 9653
0748 1909 3739 4999 6694 8116 9862
0808 2034 3810 5525 6886 8221
1242 2177 3869 5582 6974 8224
1271 2191 3935 5793 6979 8614
1371 2408 4042 5799 6995 8690
1441 2499 4046 5993 7064 8742

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 154573
2nd Prize Rs.7000/- 64835
3rd Prize Rs.3500/-
06444 12008 56163 57191 66141
69759 84370 85597 86097 92225
4th Prize Rs.200/-
1387 1620 2868 3230 4450 5900 5981
7518 7639 8816
5th Prize Rs.100/-
1734 2873 6000 6040 7010 7471 7649
7817 9428 9652
6th Prize Rs.50/-
0193 2077 3502 4715 5686 6909 9000
0235 2099 3505 4745 5798 6924 9082
0258 2173 3524 4756 5855 7154 9199
0426 2333 3676 4775 5917 7531 9315
0567 2340 3695 4792 5982 7631 9461
0611 2366 3716 4821 5997 7914 9518
0808 2540 3829 4986 6005 7943 9585
1151 2659 3991 5101 6053 7946 9670
1269 2724 4092 5191 6310 8180 9710
1377 2903 4197 5267 6458 8270 9969
1384 2910 4258 5364 6464 8345
1417 2978 4451 5368 6550 8455
1462 3250 4551 5469 6657 8657
1551 3310 4571 5484 6682 8798
1652 3431 4649 5536 6877 8885

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:20/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 333340
2nd Prize Rs.7000/- 86161
3rd Prize Rs.3500/-
03229 04306 07176 39862 47763
63100 69137 84762 87006 98995
4th Prize Rs.200/-
1172 2526 3150 3741 4562 4966 5326
5411 7792 8230
5th Prize Rs.100/-
0061 2597 5026 5156 5468 6048 7290
7496 7621 7756
6th Prize Rs.50/-
0066 1218 2969 4134 6281 7925 8875
0073 1360 3017 4456 6284 7953 9046
0268 1471 3134 4478 6306 8046 9078
0342 1649 3233 4543 6418 8123 9116
0444 1846 3291 4768 6520 8175 9291
0501 1915 3366 4812 6702 8259 9540
0559 1967 3396 4832 6753 8346 9597
0803 2034 3425 4838 6799 8380 9627
0825 2134 3491 4909 7217 8391 9645
0919 2235 3531 5229 7271 8413 9650
0962 2289 3584 5252 7282 8414
0978 2333 3656 5706 7368 8427
1040 2549 3728 5908 7403 8455
1054 2640 3872 6256 7477 8712
1056 2834 4125 6266 7865 8738

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 583605
2nd Prize Rs.7000/- 20632
3rd Prize Rs.3500/-
04522 18223 22944 26622 30917
36044 64498 67228 79466 86510
4th Prize Rs.200/-
3769 4615 5276 7220 7258 7530 8190
9161 9578 9788
5th Prize Rs.100/-
0586 2021 3088 3112 4070 5671 5898
8574 8808 9169
6th Prize Rs.50/-
0236 1311 3271 4572 6088 7554 9160
0309 1355 3308 4604 6099 7581 9186
0324 1815 3420 4631 6106 7738 9364
0340 1822 3482 4833 6238 7812 9407
0366 1907 3668 4864 6285 7924 9419
0390 2139 3844 4870 6315 8080 9453
0411 2223 3872 4913 6458 8288 9510
0512 2381 3929 5245 6641 8338 9881
0760 2501 3970 5455 6648 8345 9890
0805 2740 3992 5553 6743 8399 9906
0825 2930 4151 5602 6803 8434
1048 2940 4343 5796 6929 8754
1114 3014 4392 5877 7261 8798
1234 3033 4480 5888 7280 8929
1258 3208 4562 5996 7510 9095

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:20/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 415773
2nd Prize Rs.7000/- 76068
3rd Prize Rs.3500/-
02664 11873 25574 33489 41797
54413 70028 85453 92658 93129
4th Prize Rs.200/-
1956 2140 3373 3950 6194 8163 8208
9081 9325 9588
5th Prize Rs.100/-
0010 0476 1465 3003 3052 3788 5114
6596 8301 9766
6th Prize Rs.50/-
0158 2352 3402 4202 6033 7341 9330
0252 2374 3480 4498 6051 7407 9347
0588 2380 3546 4565 6108 7482 9512
0677 2464 3549 5023 6133 7532 9517
0867 2506 3597 5072 6289 7646 9548
0948 2551 3609 5125 6378 7800 9556
1138 2618 3659 5150 6618 7954 9574
1332 2638 3761 5196 6623 7957 9625
1376 2669 3803 5209 6625 8253 9892
1379 2710 3813 5292 6748 8262 9978
1679 2772 3853 5328 6847 8748
1928 3019 3959 5387 6864 8863
2055 3325 4111 5411 6944 8967
2160 3348 4124 5508 7299 9193
2340 3354 4175 5637 7301 9278

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 859276
2nd Prize Rs.7000/- 89715
3rd Prize Rs.3500/-
05452 13038 13323 42258 61275
65690 70760 73135 80053 85675
4th Prize Rs.200/-
1716 2980 4242 4396 5855 5935 5970
6572 7729 7954
5th Prize Rs.100/-
0826 1446 3265 4042 4361 5878 6509
6855 7321 8546
6th Prize Rs.50/-
0031 1276 2318 4061 5582 7180 8988
0107 1302 2381 4115 5660 7351 9010
0231 1421 2394 4121 5666 7387 9013
0308 1510 2399 4185 5778 7396 9229
0318 1600 2426 4261 5838 7477 9328
0335 1612 2608 4446 6009 7530 9334
0403 1715 2628 4580 6132 7561 9488
0574 1724 2892 4604 6156 7845 9547
0608 1838 2942 4704 6359 7914 9826
0631 1887 3034 4719 6551 8129 9912
0835 1896 3150 4976 6770 8253
1003 1981 3212 5160 6838 8456
1064 2072 3442 5280 6907 8576
1158 2209 3589 5323 7000 8740
1198 2315 3919 5415 7066 8749

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:20/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 743542
2nd Prize Rs.7000/- 24322
3rd Prize Rs.3500/-
05687 40847 48992 50566 55359
58130 61262 68527 79326 88006
4th Prize Rs.200/-
0589 1078 2926 5085 5779 6596 7606
8576 9638 9686
5th Prize Rs.100/-
0111 0244 2072 2519 4047 5401 5777
7710 8012 9928
6th Prize Rs.50/-
0011 1499 2484 4043 5373 6923 8597
0108 1615 2509 4164 5389 6991 9132
0162 1618 2566 4368 5577 7003 9323
0261 1713 2735 4371 5787 7030 9378
0279 1804 2774 4602 5791 7092 9401
0367 1856 3016 4650 5802 7145 9643
0378 1959 3083 4886 5878 7205 9712
0460 2079 3467 4970 6172 7459 9722
0578 2088 3499 5110 6258 7611 9760
0618 2208 3706 5184 6279 7711 9867
0793 2256 3737 5235 6435 7840
0830 2351 3773 5238 6483 7977
1008 2373 3800 5249 6576 8045
1205 2459 3942 5351 6669 8162
1378 2474 3977 5361 6763 8315

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 156691
2nd Prize Rs.7000/- 36184
3rd Prize Rs.3500/-
09172 12121 15572 33948 39294
41150 43273 56650 67819 83347
4th Prize Rs.200/-
0517 0939 1869 3463 3581 5058 6727
6832 7655 7740
5th Prize Rs.100/-
0711 0976 1554 1565 1756 5632 6278
6418 6628 7252
6th Prize Rs.50/-
0069 1353 2677 4345 5635 7696 9248
0259 1398 2765 4447 5644 7727 9283
0286 1422 2975 4568 5789 7764 9336
0390 1546 3328 4780 5870 7805 9341
0486 1679 3399 4781 5995 7927 9399
0527 1709 3549 4790 6114 7986 9470
0560 1776 3614 4796 6381 8116 9527
0852 1890 3772 4811 6699 8515 9627
0870 1956 3821 4940 6780 8651 9653
0942 2081 3879 4954 6963 8753 9681
0960 2215 3923 5092 7092 8831
0978 2258 3978 5249 7196 8937
1015 2540 3985 5354 7303 9134
1025 2622 4217 5515 7351 9179
1117 2669 4249 5615 7644 9209

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:20/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 638335
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
16322 27731 38916 49531 51684
62343 73325 73944 84365 95382
4th Prize Rs.200/-
1145 1222 3053 3453 3669 4584 5678
6451 6962 9545
5th Prize Rs.100/-
3698 4108 4857 5271 5584 6676 7100
7991 8828 9408
6th Prize Rs.50/-
0077 1394 2516 3926 5169 6843 8971
0191 1422 2547 3952 5364 6888 9364
0379 1508 2548 4132 5417 6913 9375
0683 1526 2559 4271 5593 7028 9376
0734 1528 2643 4285 5754 7206 9419
0746 1596 2661 4497 5842 7366 9458
0769 1674 2840 4501 6111 7537 9463
0858 1685 2947 4614 6129 7936 9615
1019 1842 2951 4637 6222 7959 9825
1152 1943 3270 4685 6262 8025 9865
1241 2124 3271 4693 6331 8189
1248 2128 3399 4760 6497 8262
1306 2144 3484 4806 6757 8297
1328 2219 3618 4841 6766 8826
1380 2471 3732 5086 6817 8865

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 126735
2nd Prize Rs.7000/- 72750
3rd Prize Rs.3500/-
15655 26296 26911 37235 48689
59786 61604 72217 83150 94656
4th Prize Rs.200/-
0363 1309 2490 3927 4384 4917 5503
6875 8160 9061
5th Prize Rs.100/-
1700 2444 3331 4290 4647 4730 8386
9543 9639 9820
6th Prize Rs.50/-
0003 1588 2922 4851 6257 7581 9097
0208 1800 3081 4951 6374 7825 9158
0236 1831 3282 5102 6530 7862 9394
0350 1996 3314 5475 6827 7865 9425
0358 2003 3463 5514 6893 7934 9494
0424 2057 3490 5570 6934 8010 9618
0562 2108 3671 5621 6938 8108 9675
0984 2471 3960 5622 7169 8138 9695
1243 2493 3996 5703 7211 8243 9769
1300 2602 4119 5864 7221 8394 9957
1334 2729 4205 6017 7388 8471
1403 2733 4256 6029 7397 8514
1428 2795 4466 6156 7412 8820
1497 2901 4572 6231 7530 8833
1566 2904 4805 6234 7569 8951

# విద్యా సంస్థలు జాతికి అంకితం

>> మాట నిలబెట్టుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు. ప్రధాని మోడీ జమ్మూ పర్యటన విజయవంతమైంది. పలు అభివృద్ధి పనులకు శఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా ఉన్నత విద్యలో ఉన్నత ప్రమాణాలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు ఆధునిక శిక్షణ కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు సిద్ధమని ప్రకటించారు. 2024కు ముందు జమ్మూకాశ్మీర్‌లో నాలుగు మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పుడు 12 కాలేజీలకు పెంచామన్నారు. దీనితో 500సీట్ల నుంచి 1300సీట్లకు పెరిగాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌ను అభివృద్ధిచేసి తీరుతామన్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా ఆర్టికల్ 370 గురించి మరోసారి ప్రస్తావన తెచ్చారు. ఆ ప్రాంతంలో చోటుచేసుకున్న అభివృద్ధి, వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో మమేకమయ్యారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానున్నట్లుగా తాను విన్నట్లుగా పేర్కొన్నారు. ఇది మంచి విషయమని ఆయన తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ చిత్రం ఉపయుక్తమవుతుందన్నారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధాన అడ్డుగోడగా ఉండేదని అన్నారు. దీనిని బీజేపి తొలగించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి దిశలో పయణిస్తుందన్నారు. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజల రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని అన్నారు. వారసత్వ రాజకీయాలపై ఆయన మండిపడ్డారు.

# జగన్ గుండె గుబులు

>> కొండనో, ఇక్కడున్న రామతీర్థం కొండనో నువ్వు డిసైడ్ చేయి.చంద్రబాబునాయుడు వస్తారు ఇద్దరిలో ఎవరు ముందుంటారో చూద్దాం. ఎవరు ముసలోడో తేలిపోతుందని ఛాలెంజ్ విసిరారు. ఆయన నాడు-నేడు అంటే చాలా మంది ఆశ్చర్యపోయారు.32 వేల పాఠశాలల్లో పనులు ప్రారంభించి ఆపేశారని, జగన్ ఓ మెంటలోడని...మనం కట్టిన భవనాలు, పాఠశాలకు రంగులేసి ఏదో ఈయన పొడిచినట్టు బిల్డప్ ఇస్తున్నారన్నారు. మన పిల్లలకు విద్య దూరం చేసారని ఆరోపించారు. అన్ని పాఠశాలలు కలిపి మన దగ్గరకు తీసుకువస్తాడంట. 117 జివొ తీసుకువచ్చి ఉపాధ్యాయులకు పోస్టులు ఇచ్చే పరిస్థితి లేదు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కూల్స్ డ్రాపౌట్స్‌లో దక్షిణ భారతదేశంలోనే మన రాష్ట్రం ఒకటో స్థానంలో ఉంది. భారతదేశంలో 12.6 శాతం ఉంటే ఎపిలో 16.3 శాతంఉందన్నారు. గతేడాదిలో లక్షా 73 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లకుండా ఆగిపోయారు. ఆనాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాఠశాలలు కట్టారు. ప్రహరీగోడలు నిర్మించారు, మరుగుదొడ్లుకట్టారు. ఏకంగా డిజిటల్ క్లాస్ రూమ్‌లు కూడా తీసుకువచ్చారు. మేం వస్తే 117జిఒ రద్దుచేసి, విద్యను ప్రతి గడపకు తీసుకువెళ్తాం.అన్న ఎన్టీఆర్, చంద్రబాబుకలిసి లక్షా 75 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసాం. టిడిపి-జనసేన ప్రభుత్వంలో పెండింగ్ పోస్టులన్నీ డిఎస్సీ ద్వారా భర్తీచేస్తామన్నారు.

# మళ్లీ సొంత గూటికి ఆళ్ల

>> కలిగించింది. వ్యక్తిగత కారణాలతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెలువరించారు. సిఎం జగన్ తాను ఆశించిన రీతిలో మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతర పరిణామాల్లో షర్మిల తన కుమారుని వివాహ నిశ్చితార్థానికి తన అన్న సిఎం జగన్ శుభలేఖ ఇవ్వడానికి వచ్చారు.ఆమె వెంట ఆళ్ల సిఎం జగన్ దగ్గరకు వెళ్లారు.అనంతర పరిణామాల్లో షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరారు.ఎందుకనో నెల తిరిగి,తిరిగక ముందే ఆర్కే మళ్లీ తన సొంత గూటికి చేరుకున్నారు.ఆయన పార్టీకి చెందిన ఎంపీ అయోధ్యరెడ్డి తదితరులతో కలిసి సిఎం జగన్‌ను కలిసారు. సిఎం జగన్‌ను కలిసిన తరువాత ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో బిసి అభ్యర్థిని పార్టీ నిలబడెతుందన్నారు.ఆ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు.నారా లోకేష్‌కు రెండవసారి పరాజయం తప్పదన్నారు. అనుకోని కారణాలు, ఇతరంశాలతో తాను రెండునెలలు పార్టీకి దూరంగా ఉన్నానన్నారు. తనకు వైఎస్ కుటుంబం అంటే అభిమానం అన్నారు. వైఎస్ జగన్ మాత్రమే ముఖ్యమంత్రిగా పేద ప్రజలందరికి న్యాయం చేస్తానన్నారు.అప్పటికి,ఎప్పటికి సిఎం జగన్ తన పట్ల చూపిస్తున్న ఆదరణ మరువలేనిదన్నారు.తాను ఆయనతోనే ఇక ఉంటానన్నారు. ఎపిలో జగన్ తిరిగి సిఎం కావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175,వైనాట్ 25 ఎంపీ అనే రీతిలో తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 21-02-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ 11:28 , పునర్వసు మ 2:17
వ,రా 11:05 -12:51,
దు:మ 12:06 - 12:53,
శుభసమయం –
రాహుకాలం - మ .12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రయ విక్రయాల్లో లాభాలు కాంట్రాక్టులు పొడిగింపు సఫలం .

**వృషభ:** చర్చలు సపలీకృతం . అవసరాలకు ధనం అందుతుంది .

**మిథునం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది . క్రయ జయం.

**కర్కాటకం:** మానసిక ప్రశాంత దూరం అవుతుంది ఆలోచనలు వేధిస్తాయి.

**సింహం:** నూతన ప్రణాళికలు ఫలిస్తాయి . ప్రేమ వివాహాలు కుదురుతాయి .

**కన్య:** ఆరోగ్య విషయం లో మెలకువలు అవసరం . కొత్త స్నేహాలు.

**తుల :** కోర్టు వ్యవహారాలు అనుకూలం. ఆస్తి లాభం .రాజకీయ పైరవీలు లభిస్తాయి.

**వృశ్చికం:** అధికారులతో జాగ్రత్త . చర్చలు సఫలం .

**ధనుస్సు:** ప్రయాణాలు కలిసి వస్తాయి . బంధువులతో ఆనందంగా గడుపుతారు.

**మకరం :** నూతన ప్రణాళికలుతో లాభాలు పొందుతారు . వస్త్ర లాభం

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సంతాన పురోగతి.

**మీనం :** కార్య జయం. కొత్త విద్య అవకాశాలు లభిస్తాయి .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# దక్షిణ కైలాసంలో కన్నుల పండువగా భీష్మఏకాదశి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో మంగళవారం అంగరగ వైభవంగా భక్తి శ్రద్ధలతో భీష్మఏకాదశి పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లతో పాటు వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామని అందంగా ఆలంకరించారు. అక్కడ ఇఒ నాగేశ్వరరావులు పూజలు జరిపి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. స్వామి అమ్మవార్లను పాతాళ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న గోపురం నుంచి రాజగోపురం ద్వారా ఆలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాలపై ప్రతిష్టించి ఉభయదారులు వెంటరాగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లను కన్నుల పండువగా భక్తులు దర్శించుకుంటుండగా గ్రామోత్సవం నిర్వహించారు. తేరువీధిలోని అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ఎస్ఎంకె పరశురాం (అచ్చిత) గురుకుల్ చే హారతులందించారు. అక్కడే గల షణ్ముఖ స్వామి ఆలయం వద్ద హారతులిస్తూ ఊరేగింపు సాగింది. నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం కోనేరు వద్ద నుంచి స్వామి అమ్మవార్లను విజ్ఞాన గిరి వద్దకు చేర్చారు.అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు చుట్టుపక్కల ప్రజల హారతులందుకున్న స్వామి అమ్మవార్లను తరువాత ఆలయానికి చేర్చారు.

**ఏడాదిలో ఒక్కరోజూ . . . భీష్మఏకాదశి నాడు :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రతి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నెల నెలా ఒక ఉత్సవంతో పాటు ప్రతి పౌర్ణమికి అలయం లోపల ఉయ్యాల సేవ, అలాగే అమావాస్యకు గ్రామోత్సవం నిర్వహించటమే కాకుండా భక్తుల సౌకర్యార్థం నంది సేవను ఏర్పాటు చేశారు. ఇక ఏడాదిలో ఒక్కరోజే లోబావి ఉత్సవం , వైష్ణవ కోనేరులో తెప్పోత్సవం నిర్వహించటం ఆనవాయితి. అలాగే భీష్మఏకాదశి నాడు విజ్ఞానగిరి వద్దకు స్వామిఅ మ్మవార్లను చేర్చి అక్కడ పూజలు, హాజతులిచ్చి చుట్టుపక్కల ప్రజలకు దర్శన భాగ్యం కల్పించటం జరుగుతుంది.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామి అమ్మవార్లను ఇక్కడకు చేర్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ చక్కటి ఏర్పాట్లను చేపట్టారు.ఆర్జి నుంచి మామిడి తోరణాలు, పూల అలంకరణలతో ముస్తాబు చేశారు. నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేశారు. ఇక్కడ పండగ వాతావారణం కల్పించారు.సగం పట్టణం భక్తి భావంతో మోకరిల్లి పూజలు జరుపుకున్నారు. ఉత్సవంతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదఫ్, దఫేదార్ రాజా తదితరులు వెంటరాగా ఉత్సవం సాగింది.



## నంది గోశాలను సందర్శించిన భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారంఉదయం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా బేటరాయణహల్లి గ్రామంలోని నంది గోశాలను సందర్శించారు.. ఈసందర్భంగా గోమాతలకు పూజలు చేశారు.. గోసేవ అనంతరం, గోశాల నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.. గోమాతలకు అందుతున్న ఆహారం, సౌకర్యాలపై ఆరా తీశారు.. ఈసందర్భంగా గోశాల నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు.

# కుటుంబకలహాలతో విజయవాడ భక్తుడు ఆత్మహత్యాప్రయత్నం

### - సకాలంలో స్పందించిన తిరుమల సిఐ సత్యనారాయణ

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తమ కష్టాలు స్వామితో మొరపెట్టుకుని సంతోషజీవితం గడుపుదామని వచ్చిన ఓ భక్త బృందంలోని దంపతులు చివరకు స్వామివారి చెంత విబేధాలతో, భర్త ఆత్మహత్యాప్రయత్నానికి పాల్పడేందుకు సిద్ధమయ్యాడు. అయితే విషయం తెలుసుకున్న తిరుమల 2టౌన్ సిఐ ఎ.సత్యనారాయణ తమ సిబ్బందితో సకాలంలో అక్కడకు చేరుకుని ఈ ప్రయత్నాన్ని అడ్డుకుని కాపాడారు. వివరాలిలా....విజయవాడకు చెందిన సాయిహర్ష(32) కుటుంబసభ్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమలకు వచ్చాడు. తిరుమలలో సప్తగిరి రెస్ట్‌హౌస్‌లో గదిని తీసుకున్నారు. రాత్రి కుటుంబసభ్యులతో కలసి ఏడుకొండలవాని దర్శనం చేసుకున్నారు. తిరిగి గదికి వచ్చారు. ఆ సమయంలో భార్యభర్తల మధ్య చిన్నపాటి విషయంగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో అతని భార్య గదినుండి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపం చెందిన హర్ష జీవితంపై విరక్తితో కాలినడకదారిలో తిరుపతికి చేరుకునేందుకు బయలుదేరాడు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో అవ్వాచారికోన వద్దకు చేరుకున్నాడు.అప్పటికీ భార్య ఆచూకీ సమాచారం లేకపోవడంతో ఇక జీవితం వద్దని నిర్ణయించుకుని లోయలో దూకి ఆత్మహత్యా ప్రయత్నానికి ప్రయత్నించాడు. దానికంటే ముందుగా అక్కడ ఉన్న టిటిడి సూచనల బోర్డుల్లోని తిరుమల 2 టౌన్ సిఐ సత్యనారాయణ ఫోన్‌నంబర్‌కు విషయం చెప్పాడు. లోయలో దూకేస్తున్నానని చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన సిఐ సత్యనారాయణ సమాచారాన్ని సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి అందజేసి విజయవాడ వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోగలిగారు. అవ్వాచారి కోన వద్దకు చేరుకున్న పోలీసులు హర్షను పట్టుకుని తిరుమలకు తీసుకెళ్ళారు. అక్కడ అతని కుటుంబసభ్యులకు అప్పగించడంతో పోలీసుల సమయస్ఫూర్తిని, కుమారుడి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో ఒకింత ఆనందం వ్యక్తం చేశారు.

# మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్‌రెడ్డి

### - సిటిజన్‌షిప్ ఎమెండ్‌మెంట్ యాక్ట్‌కు బేషరుతుగా పార్లమెంట్‌లో మద్దతు పలికింది నిజం కాదా?

### -ఎన్నికల వేళ మైనారిటీల ఓట్లకోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలు -'మండలి' మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సెక్యులర్ భావాలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు పార్లమెంట్‌లో సపోర్టు చేశామని విజయసాయిరెడ్డి మాట్లాడటం అబద్ధమని, మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని, టిడిపిని నమ్మొద్దు అని విజయసాయిరెడ్డి మాట్లాడటం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా ఉందని శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ అన్నారు.. భాజపాతో పొత్తు కోసం జగన్ చేయని ప్రయత్నం లేదన్నారు. అవినీతి నేరాల్లో పీకల్లోతు కూరుకుపోయిన వైకపాతో పొత్తుఉ భాజపాతో సహా అన్ని పార్టీలు విముఖత చూపుతున్నాయనేది నిజం అని అన్నారు.. భాజపా ఏ బిల్లు ప్రవేశపెట్టినా వ్యతిరేకించమని సాక్షాత్తూ విజయసాయిరెడ్డి 2019 డిసెంబర్20న పార్లమెంట్‌లో వ్యాఖ్యలు చేశారని షరీఫ్ గుర్తు చేశారు. గడచిన అయదేళ్లలో భాజపా ప్రవేశ పెట్టిన అన్ని బిల్లులను జగన్‌రెడ్డి సమర్ధించారని అన్నారు.. ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా సిఏఏ (జాతీయ పౌరసత్వ సవరణ) బిల్లు ప్రవేశపెట్టినపుడు ముస్లీంల మనోభావాలను పట్టించుకోకుండా స్వార్థప్రయోజనాల కోసం విప్ జారీ చేసి మరీ బేషరతుగా మద్దతు తెలిపారని అన్నారు.. ఎన్నికల సమయంలో మైనారిటీల ఓట్ల కోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలకు తెర తీస్తున్నారని షరీఫ్ ధ్వజమెత్తారు. గడచిన అయిదేళ్లుగా రాష్ట్రంలో మైనారిటీలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, మైనారిటీ సబ్‌ప్లాన్‌ను నీరుగార్చారని అన్నారు. షాదీతోఫా పథకానిన అటకెక్కించారని ధ్వజమెత్తారు. రంజాన్ తోఫాను రద్దుచేశారని ఆయన గురుచేశారు. హజ్ హౌస్‌ల నిర్మాణాలను నిలిపివేశారని అన్నారు. మసీదుల, షాదీఖానాలకు నిధులు విడుదల చేయలేదన్నారు మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు.. వైకాపా నాయకుల ఒత్తిడితో నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారని అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో




పదవతరగతి చదువుతున్న మిస్బా ఆత్మహత్య చేసుకునేలా ఒత్తిడి తెచ్చారన్నారు. లౌకిక విధానంలో మత సామరస్యం, శాంతియుత సోదర భావంతో కూడుకున్న కుల ాలకు, మతాలకు అతీతంగా శాంతిని కాపాడింది తెలుగుదేశం పార్టీనే అని, 1983కు ముందు మత ఘర్షణలుకు మారుపేరుగా నిలిచిన హైదరాబాద్ పాతబస్తీలో శాంతియుత వాతా వరణం నెలకొల్పి, మతసామరస్యాన్ని కాపాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని షరీఫ్ పేర్కొన్నారు.

## టిడిపికి గుడ్‌బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీకి బలమైన బీసీ నాయకుడిగా ఉన్న మాజీ ఎంఎల్ఏ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేసారు.మాజీ ఎంఎల్ఏకు రాజకీయాల్లో మంచిపట్టే ఉంది.ఆయన స్వతంత్ర అభ్యర్థిగాను తన సత్తా చాపిన పరిస్థితులున్నాయి.దీర్ఘకాలికంగా ఆయన టీడీపీని నమ్ముకున్నారు.ఆయన నిన్న.మొన్నటి వరకు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న నూజీవీడు నియోజకవర్గం ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిదిలో ఉంది.ఈ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా పోటీ చేసేందుకు ముద్దరబోయిన పూర్వరంగం సిద్ధం చేసుకున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్‌కు చెందిన కృష్ణాజిల్లా పెనమలూరు ఎంఎల్ఏ కొలసు పార్ధసారధి టీడీపీలో చేరారు.దాంతో ఆయనను ఇక్కడి టీడీపీ ఇన్‌చార్జ్‌గా నియమించింది టీడీపీ అధిష్టానం,అప్పటికే టీడీపీ అదిష్టానంపై గుర్రుగా ఉన్న ముద్దరబోయిన టీడీపీని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు.ఆయన ఇప్పటికే సీఎంవో కార్యాలయానికి వెళ్ళి సీఎం జగన్‌ను కలిసినట్లు ప్రచారం జరుగుతుంది .ఆయన ఒక్కటి ,రెండు రోజుల్లో టీడీపీని వీడి సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయంటున్నారు. నూజీవీడు సిట్టింగ్ ఎంఎల్ఏకే వైకాంగ్రెస్ టిక్కెట్టును తిరిగి ఇచ్చే పక్షంలో ముద్దరబోయినను కృష్ణాజిల్లాలో మరో నియోజకవర్గానికి పంపుతామని వైకాంగ్రెస్ అధిష్టానం వాగ్దానం చేసినట్లు సమాచారం, టీడీపీకి రాజీనామా చేసిన విషయాన్ని ముద్రబోయిన మీడియాకు ధృవీకరించారు. రాజీనామా లేఖను ప్రదర్శించారు.

# భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, భద్రత చర్యలు భేష్

### -టిటిడిపై హోం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ప్రశంసలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలు భేష్‌గా ఉన్నాయని భారత హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభినందించింది. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు స్వామివారి దర్శనంతో బాటు అన్నప్రసాదాలు, వసతి కోసం గదుల కేటాయింపు, భద్రత తదితర అంశాలపై టిటిడి అనుసరిస్తున్న విధానం బావుందని ప్రశంసించారు. హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ బ్రిజ్‌లాల్, కమిటీ సభ్యులు బిప్లవ్‌కుమార్‌దేవ్, నీరజ్‌శేఖర్, దిలీఫ్‌ఘోష్, దులాల్‌చంద్రగోస్వామి, రాజా అమరేశ్వర్‌నాయక్, డాక్టర్ సత్యపాల్‌సింగ్, డాక్టర్ నిషికాంత్‌దూబే, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, జిల్లా ఎస్‌పి మల్లికా గార్గ్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒ నందకిశోర్ తదితరులతో కలసి మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో సమీక్షించారు. శ్రీవారి దర్శనానికి దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు నిత్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తిరుమలకు వస్తున్న యాత్రికులను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణతోబాటు భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చర్యలు, విపత్తుల నిర్వహణ ప్రణాళికలను ప్రశంసించారు. అనంతరం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి ఆవిర్భావం నుండి చేపడుతున్న వివిధ సామాజిక, ధార్మిక, సంక్షేమ కార్యకలాపాలను 40నిమిషాలు ఆడియో విజువల్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## కృష్ణాబోర్డు పరిధిపై విచారణ ఏప్రిల్ 30కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) పరిధి అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది.విద్యుత్తు కేంద్రాలను కెఆర్ఎంబీ పరిధిలోకి తీసుకుని రావాలని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో కీలకంగా ప్రస్తావించింది.ఈ అంశాలపూ వచ్చే ఏప్రిల్ 30న తుది వాదనలు వింటామని కేసు విచారణను చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ కేసులో కేఆర్ఎంబీ వ్యవహరించిన విధానాలు,విద్యుత్తు కేంద్రాలకు సంబంధించిన మార్గనిర్దేశకాలు, నిర్లక్ష్యదోరణిని ఏపీ సుప్రీం కోర్టులో సూటిగా ప్రస్తావించింది.ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు పలు అంశాల్లో కెఆర్ఎంబీ పొంతనలేని రీతిలో వ్యవహరించిందని అభియోగించింది,అయితే ఏపీ వాదనలకు ప్రతి వాదనలు చేయలేని పరిస్థితుల్లో సుదీర్ఘ వాదనలు కోసం విచారణ వాయిదా వేయాలని తెలంగాణా ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు.దీనిపై ఏపీ ప్రభుత్వ న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు,తెలంగాణా వాదనలు వినేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.ప్రతివాదనలు సిద్ద మన్నారు. రెండు ప్రభుత్వాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత విచారణను సుప్రీం కోర్టు ధర్మాపరం వాయిదా వేసింది.



## నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా కొలుసు పార్ధసారధి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఏలూరు పార్లమెంట్, నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా కొలుసు పార్ధసారధిని నియమించటమైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటనలో తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అదనపు డిఆర్ఎంలకు స్థాన చలనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న అదనపు డిఆర్ఎంలకు స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు ఆపరేషన్స్ అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న కె.సూర్యనారాయణను జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, డిజైనింగ్ విభాగం చీఫ్ ఇంజినీరింగ్‌గా నియమించారు. ప్రస్తుతం ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యు.సుధాకర్‌ను గుంతకల్లులోనే పూర్తిస్థాయిలో అదనపు డిఆర్ఎంగా సర్దుబాటు చేశారు. అలాగే హైదరాబాద్ ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న యం.కోటేశ్వరరావును అదే డివిజన్‌లో అదనపు డిఆర్ఎంగాను, అక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేసున్న యస్.ఆదీల్ ఉర్ రహీమాన్‌ను హైదరాబాద్ పూర్తి స్థాయి అదనపు డిఆర్ఎంగాను,

గుంటూరు డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న ఆర్.శ్రీనివాస్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేకు బదిలీ చేశారు. గుంటూరు డివిజనల్‌లో ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్ఎంగా పని చేస్తున్న కె.సైమన్‌ను అక్కడే పూర్తి స్థాయిలో అదనపు డిఆర్ఎంగా నియమించారు.

## సెకండరీ హెల్త్ డైరెక్టరేట్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సెకండరీ హెల్త్ డైరెక్టరేట్(గతంలో ఏపీవీవీపీ) పరిధిలో 185 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్లు నియామకానికి ఈ నెల28, మార్చి 1వ తేదిలో వాకిన్ రిక్రూట్‌మెంట్‌ను నిర్వహించనున్నట్లు వైద్యసర్వీసుల నియామక సంస్థ సభ్య,కార్యదర్శి ఎం శ్రీనివాపరావు మంగళవారం మీడియాకు వెల్లడించారు.ఈ నెల 21,23,26 తేదిల్లో నిర్వహించాల్సిన ఈ వాకిన్ రిక్రూట్మెంట్‌ను అనివార్య కారణాలతో ఈ నెల 28,మార్చి1 నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యూలర్ కాంట్రాక్ట్ కోటేషన్ పద్దతిలో పోస్టుల్ని భర్తీ చేస్తామన్నారు.ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తాడేపల్లిలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ భవనంలో నిర్వహిస్తామన్నారు.ఈ నెల 21,23.26 తేదీల్లో నిర్వహించాలనుకున్న వాకిన్ రిక్రూట్ ట్మెంట్‌కు బదులు 28, మార్చి1 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. అనివార్య కారణాల వల్ల వాకిన్ రిక్రూట్‌ట్మెంట్ తేదీల్ని రీషెడ్యూల్ చేయాల్సి వచ్చిందన్నారు.జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ,, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్ ,రేడియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాలకు ఈ నెల 28న,గైనకాలజీ, పిడియాట్రిక్స్, ఎనస్టీసియా, ఇఎన్‌టీ,అప్మాల్మరాజీ, పథాలజీ విభాగాలకు వాకిన్ రిక్రూట్మెంట్ ఉంటుందన్నారు.

# తిరుమల సమాచారం

## విష్ణుసహస్రనామ అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** భీష్మ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపై విష్ణుసహస్ర నామ స్తోత్ర అఖండ పారాయణం చేపట్టారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విష్ణుసహస్రనామస్తోత్రం 108 శ్లోకాలను మూడుదఫాలు పారాయణం చేశారు. లోక కల్యాణం కోసం తిరుమలలో విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని టిటిడి వేదపండితులు పారాయణం చేస్తున్నారు. మంగళవారం అఖండపారాయణంలో భాగంగా తిరుమల వేదవిజ్ఞాన పీఠం ఆచార్యులు కోగంటి రామానుజాచార్యులు, మారుతి, అనంతగోపాలకృష్ణ అఖండ పారాయణం చేశారు. మొదట శ్రీగురు ప్రార్థనతో సంకల్పం చెప్పారు. భీష్మాచార్యులు విష్ణుసహస్రనామాన్ని ధర్మరాజుకు వివరించగా మహావిష్ణువు ఆమోదించారని, ఈ పారాయణం వల్ల విశేష ఫలితాలు సిద్దిస్తాయని పురాణాల ఐతిహ్యం. టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు వందే కృష్ణం నామోచ్చరణ చేశారు.

## రూ.43లక్షలు టిటిడి ట్రస్టులకు విరాళాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలైన భక్తులు విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం కర్నాటక బెంగుళూరుకు చెందిన యాక్సిస్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు వర్ధమాన్‌జైన్ టిటిడి ట్రస్టులకు 43లక్షలు రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఉదయం తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో అందించిన డిడిలలో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు 33.33లక్షలు రూపాయలు, ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10.11లక్షలు రూపాయలు వినియోగించాలని కోరారు.

## మార్చి 8నుండి జూబ్లీహిల్స్ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8వతేదీ నుండి 16వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు మార్చి 7వతేదీ సాయంత్రం అంకురార్పణతో మొదలవుతాయి. తొమ్మిదిరోజులపాటు అంగరంగవైభవంగా జూబ్లీహిల్స్‌లోని స్వామివారి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు, రాత్రి 8గంటల నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 17వతేదీ సాయంత్రం 3గంటల నుండి 5గంటల వరకు పుష్పయాగం జరిపిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో వాహనసేవలు జరిగే వివరాలు... మార్చి 8వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్ద శేష వాహనం, మార్చి 09 వతేదీ శనివారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంస వాహనం,10 వతేదీ ఆదివారం ఉదయం సింహ వాహనం ,రాత్రిముత్యపు పందిరి వాహనం, 11న సోమవారం ఉదయం కల్పవృక్షవాహనం ,రాత్రి సర్వభూపాలవాహనం,12న మంగళవారం ఉదయం (పల్లకీఉత్సవం) మోహినీ అవతారం, రాత్రి గరుడసేవ , 13న బుధవారం ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనం,14 గురువారం ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 15 శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 16న శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జూబ్లీహిల్స్ ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు.

## తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పాలన

### అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం - తెలంగాణ మంత్రి పొంగులేటి



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌పార్టీని గెలిపించి అధికారం ఇచ్చారని, వారి విశ్వాసాన్ని చూరగొనేలా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలంగాణా మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని, అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,మంత్రులు ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి మంచి పరిపాలన సాగిస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన మంచి నిర్ణయాన్ని వారికి అన్ని విధాలా ఆదుకునేలా అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. తెలంగాణా రాష్ట్రప్రజలతో బాటు తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.కుటుంబసభ్యులతో కలసి మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిఎస్సీలో ఎస్టీటి పోస్టులపై నేడు హైకోర్టులో విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులకు బీఇడీ అభ్యర్థుల అనుమతించడంపై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది.ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు దాఖలు చేసిన పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్థులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్థులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్థులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ధ ఏముందని ఏజీని న్యాయస్థానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకోమంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్థించారు.దానిపై విచారణకు బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది.

వార్త, బుధవారం 21, ఫిబ్రవరి 2024

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# తెలుగుకు అన్యాయం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగక తప్పదు.తెలుగు ప్రజలప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు, మరొకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించింది. ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఆ ప్రభుత్వంమూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది.ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శల వెనుక తెలుగుభాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతితెలుగువారు సంతోషించదగ్గ పరిణామం.దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తేప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశ భాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉండేది.కానీ 2011నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య6.93శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠిభాష దక్కించుకున్నది. 2001లో 6.99శాతంతో ఉన్న మరాఠి భాష 2011 నాటికి 7.09శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది.ఇక ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమో ననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవచ్చు.అన్యభాషలను ద్వేషించమనిచెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిదికాదు.మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం.తెలుగురాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగుమాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతంచిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లం వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారేతప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగాభావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు.వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధి కార సంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండురాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుచేయని అధికారులపై చర్యలుతీసుకునే అధికారం కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్రఉంది.క్రీ.పూ.నాటికి తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి.క్రీ.పూ 200సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజుఎరికల్ ముతురాజ్ ధనుంజేయుడు చెక్కించడాన్ని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహనరాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథాసప్తశదిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. ఏకోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకు పైగా చరిత్రఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్ లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది.ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించినఅనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు.అలాని ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు.సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహా సభల్లో కూడా ఎంతోఘనంగా జరుపుకుంటున్నాం. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడంలేదు. అటు అభివృద్ధిపైన,ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావంపడుతుందంటే ఆశ్చర్యం కలగక తప్పదు. పోలీసు స్టేషన్‌ల్లో నమోదు అవుతున్నకేసులు, న్యాయస్థానంలో వాదన ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాకఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషువాడడంవల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధి తో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.సదస్సులు,ప్రపంచ మహాసభలు అంటూ పెద్దఎత్తున కార్యక్రమాలుచేయడమేకాదు త్రికరణ శుద్ధిగా తెలుగు అమలుకు పాలకులు కృషి చేయాలి.

# బీటలు వారుతున్న మాతృభాషా సౌధాలు

**ఆంగ్లభాషావ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్న మాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి. పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.**



సుంకవల్లి సత్తిరాజు

నాగరికత లేని మానవ ప్రపంచ అస్థిత్వాన్ని, మానవ సంబంధాలకు దూరమైన జీవితాలను, భాషలు లేనిప్రపంచాన్ని ఊహించలేం. వర్ణించలేం. వ్యక్తుల, వ్యవస్థల, దేశాల మధ్య వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు నెలకొల్పడంలో 'భాష' ప్రధాన పాత్ర వహిస్తున్న మాట కాదనలేని సత్యం. గతంలో ప్రస్తుతం జీవిస్తున్న మనం లేము. అయినప్పటికీ గతం మనకు తెలియకుండా పోలేదు. దానికి కారణం గతానికి సంబంధించిన జ్ఞాపకాలను చరిత్ర పుస్తకాల్లో పదిలంగా భద్రపరచుకోవడమే. శతాబ్దాల ప్రపంచ జీవనప్రస్థానంలో చోటు చేసుకున్న అనేక పరిణామాలను,మానవ ప్రపంచం రాతియుగం నుండి ఆధునిక యుగంవరకు సాగించిన సుదీర్ఘ పయనంలో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి తరతరాలకు అందించడంలో తోడ్పాటునందించిన భాషల విలువను విస్మరించలేం.భాషల వలనే చరిత్రను గ్రంథస్తం చేసి తరతరాల వారసత్వ సంపదను సుస్థిరం చేయగలిగాం. భాషలు లేని కాలంలో అభివృద్ధి జరగలేదు. ఏ భాషలైతే మూగసైగల నుండి ఆధునిక నాగరితక వైపు మనిషిని పయనింప చేసాయో, ఆ భాషలన్నీ క్రమక్రమంగా అంతర్థానమైపోతున్నాయి. చరిత్ర గర్భంలో కలిసిపోతున్నాయి. వేలాది భాషలు అంతరించిపోయి,వేళ్ల సంఖ్యలో లెక్కించే విధంగా పరిమిత సంఖ్యకు కుదించబడుతున్నాయి. భవిషత్తులో కేవలం ఆంగ్ల భాష మాత్రమే ఏకైక ప్రపంచ భాషగా మిగిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సంకేతాలు, సాంకేతిక భాషలే ప్రపంచాన్ని శాసించే రోజులు ఏర్పడుతున్నాయి.ఈ నేపథ్యంలోప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి వారి మాతృభాషలను పరిరక్షించుకోవడం,ఆయా ప్రాంతాల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగాభావిస్తున్న మాతృభాషల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల ప్రజల మాతృభాషల్లోనే వారి చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాలి. 'హస్తినకు రాజైనా అమ్మకు బిడ్డే' అన్నట్టుగా ప్రపంచంలో ఎన్ని భాషలున్నా, ఎవరెన్ని భాషలు నేర్చుకున్నా, ఎంతగా ఆంగ్ల భాషా ప్రావీణ్యమున్నా ప్రతీ ఒక్కరూ వారి మాతృభాషతో ఒక విడదీయరాని అనిర్వచనీయమైన ఆత్మీయబంధాన్ని కలిగి ఉండడం సహజం. మాతృభాషల పట్ల మమకారం ప్రదర్శించడం కూడా సమంజసం, సముచితంగానే భావించాలి. ప్రపంచంలోను, భారతదేశంలోను తమ తమ భాషల మనుగడ కోసం తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి.అయినప్పటికీ కొన్నిభాషల పట్ల వివక్షత కొనసాగడం, బలవంతంగా ప్రజలపై రుద్దే కార్యక్రమాలు కొనసాగడం భావ్యం కాదు.ప్రపంచంలో సుమారు 7వేల భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. స్పెయిన్‌లో ఏడు అధికార భాషలున్నాయి. పాపువా న్యూగినియాలో 800 భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. ఆంగ్లా భాష మాట్లాడే వారి సంఖ్య సుమారు 1452 మిలియన్లు, చైనీస్(మాండరిన్)లో 1118 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడతారు.పాపువా న్యూగినియా అత్యధికభాషలు గలదేశంగా పిలవబడుతున్నది. ఇంగ్లీష్, చైనీస్ మాండరిన్, హిందీ, స్పానిష్ ఫ్రెంచ్ వంటి భాషలను ప్రపంచవ్యాప్తంగా సుమారు తొమ్మిదికోట్లకు పైగా ప్రజలు మాట్లాడు భాషగాప్రపంచంలో 16వ స్థానంలో ఉన్నట్టుగా తాజానివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో అధికార భాషగా ఉన్న హిందీని సుమారు 60కోట్ల మంది ప్రజలు మాట్లాడతారు. హిందీ భాష ప్రపంచంలో మూడవ స్థానంలోఉంది.ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో మరాఠా 15వ స్థానంలోను, తమిళం 18వ స్థానంలోను, బెంగాలీ 7వ స్థానంలోను ఉంది. ప్రపంచలో వేలాది భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మందికేవలం 23 భాషలను మాత్రమే మాట్లాడతారు. కేవలం 40 భాషలను మాత్రమే ఎక్కువ మంది ప్రజలు మాట్లతారు. 28 రాష్ట్రాలు, 8కేంద్ర పాలిత ప్రాంతాలున్న భారతదేశంలో అత్యధికులు హిందీ మాట్లాడతారు.బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడ భాషలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 780భాషలు ఉన్నాయని, పాపునా న్యూగినియా తర్వాత భారతదేశంలోనే అత్యధిక భాషలున్నాయని తెలుస్తున్నది. భారతదేశం 22 అధికార భాషలున్నాయి. భారతదేశంలో 41శాతం పైగా హిందీ మాట్లాడే ప్రజలున్నారు. భారతదేశంలో సుమారు 121 భాషలు,19 వేలకు పైగా మాండలికాలు ఉన్నట్టు అంచనా. అందుకే భారత దేశాన్ని బహుభాషా సంపద దేశంగా పిలుస్తారు.భావ వ్యక్తీకరణకు సులువైన మార్గం'భాష'.వివిధదేశాల్లోని విభిన్నమైన సంస్కృతులను, జీవన విధానాలను,ఆచార వ్యవహారాలను, ఆయా దేశాల చారిత్రక,సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా ప్రపంచానికి తెలియచెప్పడానికి 'భాష' ఒక వారధి లాంటిది. భాషల వలన గ్రంథసౌలభ్యం ఏర్పడింది. వివిధ దేశాలకు సంబంధించిన సాంఘిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక అంశాలను గ్రంథస్తం చేయడంలో భాష అత్యంత కీలకపాత్ర వహిస్తున్నది. ఒక్కోదేశంలో ఒక్కోభాష వ్యాప్తిలో ఉండడం, భారత దేశం వంటి కొన్ని దేశాల్లోనూ బహుభాషలు వాడుకలో ఉండడం విదితమే. అందరూ అన్ని భాషలు నేర్చుకోవడం, సాధ్యం కాదు. అన్ని భాషలను అవగతం చేసుకోవడం కష్టసాధ్యం. అందుకే ప్రపంచ ప్రజలందరికీ అనుసంధాన కర్తగా ఏదోఒక భాష ఉండాలని ఆలోచన ఏర్పడిన కారణంగా, అప్పటికి చాలా మంది ఆంగ్ల భాషను అభ్యసిస్తూ, ఆంగ్లంలో విద్యాబోధన కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ భాషగా ఆంగ్ల భాషను ప్రకటించడం జరిగింది.ఆంగ్ల భాషాధిక్యతను వ్యాప్తిచేయడంలో ఆంగ్లేయుల స్వార్థచింతన, కుటిల ప్రయత్నాలు కారణమున్న వాదన తోసి పుచ్చలేం. మెకాలే విద్యా విధానం భారతదేశంలో ఆంగ్ల భాషా విస్తరణకు తోడ్పడింది.ఆంగ్లభాషా వ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నమాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి.పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక,సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.తమఅస్థిత్వాన్ని, భాషను పరిరక్షించుకోవడానికి జరిగిన ప్రయత్నమే'బంగ్లాదేశ్ భాషోద్యమం' తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణిపౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లా ప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపం దాల్చింది. తత్ఫలితంగానే బంగ్లాదేశ్ పాక్ నుండి విడిపోవడానికి కారణమైనది. 1952 వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) సాగించిన మహోధృతమైన భాషా పోరాటం రక్తపాతానికి దారి తీసింది. పాక్ పాలకుల భాషా వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన భాషోద్యమం ప్రపంచం వ్యాప్తంగా మాతృభాషలను పరిరక్షించవలసిన ఆవశ్యకతను చాటిచెప్పింది. ఆలస్యంగానైనా ఐక్యరాజ్య సమితి మాతృభాషల అస్థిత్వాన్ని గుర్తించింది. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింప చేయాలి. అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్ఠాపన కోసం యునెస్కో ప్రతీ ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయమాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది.తెలుగునాట జీవిస్తున్న మనం తెలుగు భాషా పునాదులు కదిలిపోకుండా చూడాలి.మాతృభాష మనసులోనుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పనికొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ,మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాష మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాషకు తెగులు పుట్టించడం భావ దారిద్ర్యం నుండి మొలకెత్తిన ఆలోచన తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం ఠీవికి దర్పణం. కావ్య,చిత్ర,శిల్ప కళా సౌందర్యంలో తెలుగు భాష వికసిస్తుంది. సాహితీ వనంలో తెలుగు భాషా పరిమళం గుబాళిస్తుంది. తెలుగు మాటలు ముత్యాల సరాలు,తెలుగుఅక్షరాలు,తెలుగు నాలుకలకు పవిత్రమైన బీజాక్షరాలు,మాటలు కావవి కోటి వీణల సుస్వరాల సమామారాలు. తెలుగు భాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి.ఇదే సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగాను, దేశవ్యాప్తంగాను అనేక మంది ప్రజలు మాట్లాడుతున్న భాషలను కాపాడుకోవాలి. మాతృభాషల పరిరక్షణ కోసం అంతర్జాతీయంగా విశేష కృషి జరగాలి. ●




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

జేన్ పోర్టర్



మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

లియో టాల్‌స్టాయ్

# ప్రజావాక్కు



## త్వరగా ఏర్పాటు చేయాలి

**శాసనసభ** ఎన్నికలకుముందు తెలంగాణరాష్ట్రంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించి ఇప్పటికీ నాలుగు నెలలు దాటినా ఇంత వరకు క్షేత్రస్థాయిలో పనులు మొదలు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు అయితే పసుపు పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముంది. అలాగే మంచి మద్దతు ధర రైతులకి లభించడంతోపాటు పసుపు ఎగుమతి అవకాశాలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ ఉత్పత్తులపై పరిజ్ఞానం పెంచడంతోపాటుకొత్తపరిశోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యేక పసుపు బోర్డు ఉండాలని కొన్ని సంవత్సరాల నుంచి కర్షకులు ధర్నాలు చేస్తూ వచ్చారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా త్వరగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## పంచ సూత్రాల ఫార్ములా

**భారత్‌కు** ఈ మధ్యకాలంలో అంతర్జాతీయంగా చాలా పేరు ప్రఖ్యాతి సంపాదించింది. అది క్వాడ్ రూపంలో కావొచ్చు. ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమి ద్వారా కానీ అంతర్జాతీయ సౌర కూటమి ద్వారా కావొచ్చు. ఒక రకంగా వీటి కర్మ క్రియగా భారత్‌నిలుస్తుంది.అంతేకాదు పారిస్‌లో వాతావరణ ఒప్పందానికి కట్టుబడి వాతావరణ పరిరక్షణ కోసం పంచసూత్రాల ఫార్ములా చేపట్టింది. ఆ మాటకు కట్టుబడి ఒక కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను అంది వ్వాలి అని లక్ష్యంగా పెట్టుకుంది.

-భారత అవినాష్, జనగామ

## బతుకమ్మ పేరు పెట్టాలి

**రాష్ట్రంలో** కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుంది.ఇందుకు నిదర్శనం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం. 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనంలోనిబాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు.గతప్రభుత్వం ఈ కాలేజీనితొలి తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చినది. ఈ భవనానికి బతుకమ్మ పేరు పెట్టాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## సిరిధాన్యాలకు మద్దతేది?

**దేశంలో** జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25శాతం భారతీయులు మధుమేహం,బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు.పాతికశాతం భారతీయులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలను తగినంత పెంచడం.గత సంవత్సరం చిరుధాన్యాలు సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ పూజలలో వీటి వినియోగంపై ఆశించిన గుణాత్మక మార్పు రాలేదు. ప్రభుత్వంవైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో అభిలషణీయమార్పులు తీసుకురావడానికి తగినప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## పథకం అమలులో విఫలం

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీ వైఎస్సార్ జలకళ. ఈ పథకం అమల్లో ఈ ప్రభుత్వంఎంతో దారుణంగా విఫలమైంది. రాష్ట్ర రైతాంగం ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతోటి వైఎస్సార్ జలకళలో బోర్లు కోసం రాష్ట్రవ్యాప్తంగా 233149 మంది పైచిలుక రైతులు ప్రాథమికంగా అభ్యర్థన పెట్టుకోగా వాటిని గ్రామ విఆర్‌ఓ స్థాయిలోనే సుమారు నలభైవేల అభ్యర్థులను తిరస్కరించారు.అనగా సుమారు 20శాతానికి ప్రాథమిక స్థాయిలోనే కుదించారు. రాష్ట్రప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో రైతుల పొలాల్లో బోర్ల కోసం ఈ పథకానికి గరిష్టంగా ఖర్చుపెట్టింది సుమారు 66 కోట్ల రూపాయలు మాత్రమే.

–డి. మహేశ్వర్ రెడ్డి, తూర్పు ఎర్రబల్లి

## ప్రాణాలు కాపాడుకోవాలి

**భారత్‌లో** హృదయ సంబంధిత, శ్వాసకోశ వ్యాధుల తరువాత అత్యధికులు కేన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యాధి లక్షణాలు బయటపడగానే నిర్లక్ష్యం చేయక పరీక్షలు చేయించుకోవడంద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చు. వాధ్యుల విషయంలోనిర్లక్ష్యం తగదు. ఒక్కోసారి ఆ నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుంది.

-మా.శ్రీ రాజు, పాల్వంచ

# పథకాలు కాదు,పన్నుల భారం తగ్గించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన రాజకీయ పార్టీలు రాబోవు ఎన్నికల కోసం ఎన్నో ప్రజాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. కాని, విద్యావంతులు, ఆలోచనాపరులైన ప్రజలు మొదట ప్రభుత్వ నేతల పనితీరు, ప్రభుత్వ లోటుపాట్లను దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారు గాని, అవినీతి, అక్రమాలను సహించరు. ఈ సైలెంట్ ఓటర్ల ఓట్లు ప్రభావం కూడా ఎక్కువే. ఉదా తాజాగా తెలంగాణా, కర్ణాటక ఎన్నికలు. అవసరమైన వరకే సంక్షేమ పథకాలు, నిరాడంబర పాలన, కేంద్ర రాజకీయాలతో సంబంధం లేకుండా 20 సంవత్సరాలపైగా పరిపాలన సాగిస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వంటి వారి విజయాలు కూడా తెలిసిందే. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాకర్షక పథకాలతో అడ్డగోలు పన్నుపోట్లు, అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయి. అసలు ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం (ఛార్జీలభారం తగ్గిస్తే అందరికీ ప్రయోజనమే గాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్, పొల్యూషన్, చమురు దిగుమతి వంటి సమస్యలు కూడా తగ్గుతాయి) వంటి పథకాలను ఏ ప్రజలు డిమాండ్ చేశారు? ఎన్నిక పథకాలు ప్రవేశపెట్టినా, ఆ భారం మళ్లీ పన్నుల రూపంలో




ప్రజలపై పడేదేగానీ ఈ నాయకుల సొంత సొమ్ముకాదు. వీటి వలన కొందరు అనుచిత లబ్ధిపొందుతుంటే, పన్నులభారం, జీవన వ్యయం మాత్రం అందరికి పెరుగుతూ ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల స్థితి దిగజారుతుంది. పరిపాలన గాడి తప్పుతూ సమాజం నేరమయమైపోతుంది. కనుక ప్రజలు పట్టించుకోని, మేనిఫెస్టోల్లో ఎన్ని పథకాలను ప్రకటించినా, అవసరమైన సంక్షేమ పథకాలను మాత్రం ఎటువంటి ఆసరా లేని పేదలకి మాత్రమే అందించడం, పన్నుల భారం తగ్గింపు, నిరుద్యోగ నిర్మూలన, సుపరిపాలన వంటి వాటికే మొదటి ప్రాధాన్యతనిస్తే వారుహర్షిస్తారు. ఇక సమాజంలో నేరాలు, వాహన ప్రమాదాలు, ముఖ్యంగా హత్యలు, మహిళలపై అత్యాచారాల పెరుగుదలకు కారణమవుతున్నసారా నియంత్రణకి కేరళ, బీహార్ రాష్ట్రాల్లో వలె మద్యపాన నిషేధం కూడా కచ్చితంగా అమలుచేస్తామని హామీఇస్తే అత్యధిక ప్రజానీకం, ముఖ్యంగా మహిళలు సమర్థిస్తారు. మన నాయకులు తరతరాలకు సరిపోయే కోట్లరూపాయలు కూడబెట్టినా జల్సాగా తిరగనిస్తే పాడవుతారని తమ పిల్లలను, క్రమశిక్షణకోసం విదేశాల్లో సైతం చదివిస్తారు కదా! అలానే ఇకనైనా పిల్లల వంటి అమాయక ప్రజలనికూడా బాధ్యతగల పౌరులుగా, చైతన్యవంతులుగా మార్చడానికి మన నేతలు కృషి చేయాలి. ●

# ఆచరణ దిశగా బాల్య వివాహాల నిర్మూలన!

భువన్ రిభు

బాల్య వివాహం అనేది బాల్యఅత్యాచారం.ఈ నేరాన్ని కేవలం సామాజిక అన్యాయంగా కప్పిపుచ్చడానికి ఎటువంటి సభ్యోక్తి లేదు. బాల్యవివాహాల సమస్యపై దేశం మొత్తం పేలవంగా వ్యవహరిస్తుండగా, ప్రపంచంలోని ప్రతి ముగ్గురు బాల్యవధువుల్లో ఒకరు భారతదేశంలో నివసిస్తున్నారు.బాల్య వివాహాలలో భారతీయ రాష్ట్రాలమధ్య కూడా భారీ అసమానతలున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ప్రకారం బాల్య వివాహాల జాతీయ సగటు 23.3 శాతం కాగా, కొన్ని ఇతర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో బాల్య వివాహాలు అతిఎక్కువ 29.3శాతంగా ఉన్నాయి. సామాజికంగా ఆమోదయోగ్యమైన ఆచారాలు, పరిమిత విద్యావకాశాలు, వరకట్నం, యుక్తవయస్సులో ఉన్న బాలికలు ఇంటి నుండి పారిపోతారనే తల్లిదండ్రుల భయాలు, యుక్త వయసులో ఉన్న బాలికల అభద్రతా భావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు వంటి సవాళ్లు బాల్య వివాహాలను అనుమతించడమే కాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి.అయితే బాల్య వివాహాల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు చాలాఅభినందనీయం.ఈ యేడాది అక్టోబరు 16న ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలు ఏకీకృతమై, విభిన్న విధానాలతో వ్యూహాన్ని రూపొందించాయి. తద్వారా పిల్లలను చదివించాలని విద్యాశాఖ చూస్తుంటే ప్రతి గ్రామ పంచాయతీలో తల్లిదండ్రులు ప్రతిజ్ఞలతో అవగాహన కల్పించే బాధ్యతని పంచాయతీరాజ్ శాఖ నిర్వర్తించింది. ఒక మార్గదర్శక చర్యలో పోలీసు, డిపార్ట్‌మెంట్ కూడా ఈ ప్రచారంలో భాగమై, ప్రతిజ్ఞ చేసి, ప్రపంచానికి దిశా నిర్దేశకంగా ఒక మార్గదర్శిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ కూడా ప్రతిజ్ఞలు లాంటిచర్యలు తీసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకోవడంలో ప్రభుత్వ సంస్థ, పర్యవేక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా తీసుకున్న సమిష్టి చర్యను మరింత ఉధృతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో,పిల్లల భాగస్వామ్యం, అవగాహన పెంపొందించడం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజంలో న్యాయపరమైన ప్రతిఘటన, బాధ్యతాయుతమైన ఏజెన్సీల సామర్థ్యాలను పెంపొందించడం, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి పర్యవేక్షక ఏజెన్సీల పనితీరు, ఈ సూచికలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నమూనాలో మంచి నిర్మాణ పటిష్టతను సూచిస్తాయి.ఈ అంశాలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుష్కలంగా రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం అనేది ఈ దిశలో ముందడుగుగా చెప్పొచ్చు. ఈ సమ్మిళిత విధానం వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్, టిప్పింగ్ పాయింట్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్ అనే పుస్తకంలో



సూచించిన పికెట్ వ్యూహానికి చాలా పోలికలున్నాయి.బాల్య వివాహాలను నిరోధించే ప్రక్రియను అనేక రెట్లు వేగవంతం చేసే పికెట్ వ్యూహం అవసరం. బాల్యవివాహాలను అరికట్టడంలో విద్యను కీలకసాధనంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వ్యూహాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు పథకం,షాదీ తోఫా పథకం ద్వారా 141.60కోట్ల రూపాయల గణనీయమైన కేటాయింపుతో, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఇతర బలహీనవర్గాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. విశేషమేమిటంటే ఈపథకాలకు అర్హత సాధించేందుకు బాలికలు కనీసం 10వ తరగతి పూర్తిచేసి ఉండాలనే నిబంధన కేంద్రీకృతవిధానాన్ని నిర్ధారిస్తుంది. మరో ఎత్తుగడగా, బాల్యవివాహాలకు పాల్పడుతున్న కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరిస్తోంది. అలాంటి వివాహాలు జరిపించిన వారు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలనుండి ప్రయోజనం పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు, తద్వారా బాల్యవివాహాల నేరానికి వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. కఠినమైన చట్టాన్ని అమలు చేయకపోవడం అనేది బాల్య వివాహాల నిలకడకు మూల కారణాలలో ఒకటి.బాల్యవివాహ నిర్మూలనలో తిప్పికొట్టడానికి కఠినమైన చట్టాన్ని అమలు చేయడం, నేరస్తులపై విచారణ చేయడం, కీలకమైన నిరోధక యంత్రాలు. లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం (పోక్సో) 2012, మహిళల బాధితులకు సత్వర న్యాయం అందించడానికి ఉద్దేశించిన మోడల్ స్టేషన్‌లు దిశా పోలీసు స్టేషన్‌లు ఈ దిశలో చాలా ముఖ్యమైన అడుగు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గత రెండునెలల్లో దిశ పోలీసులు34 బాల్య వివాహాలను అడ్డుకున్నారు.ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నఏమిటంటే, బాల్యవివాహం నేరం అని దానిలో ఎవరైనా పాల్గొంటే విచారణ చేయవలసిఉంటుంది.రాష్ట్రవ్యాప్త డ్రైవ్‌లుండాలి అనే స్పష్టమైన సందేశం ఇవ్వడం లేకుంటే అవగాహన ప్రతిఫలం ఆశించినంతగా ఉండదు. రెండవది, ప్రవర్తన మార్పును నిర్ధారించడానికి ఈ కారణంలో అన్నిమతాలకు చెందిన మతపెద్దలను, అన్ని మతాల వారిని చేర్చుకోవడం తక్షణ అవసరం. ఈ రెండు అంశాలు, రాష్ట్రంలో ఇప్పటికే జరుగుతున్న పనితో కలిపి, రాష్ట్రంలో బాల్య వివాహాలను తొలగించడానికి మరింత పదును పెట్టే బడ్జెట్‌కార్యాచరణ ప్రణాళిక అవసరం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పురగోతిని సాధించింది. అయితే యుద్ధం ఇంకా ముగియలేదు. పోరాటం ప్రశంసల కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుంది.ఇది అన్నిస్థాయిలు,వర్గాలలో చురుకైన భాగస్వామ్యం, సమిష్టి నిర్ణయం తీసుకోవడానికి పిలుపునిస్తుంది. ఈ చర్య ప్రతిధ్వనించేలా మనమంతా ముక్తకంఠంతో పిలుపునిద్దాం. కఠినమైన చట్టాలు, వాటి సుస్థిరమైన అమలు కోసం న్యాయపూరిత చర్యతో మనం ఏకం చేద్దాం. బాల్య వివాహాలను సామాజిక రుగ్మతగా కాకుండా నేరంగా గుర్తించాలని ప్రకటించుదాం. విద్య, ఆర్థిక సహాయం ద్వారా యువతులకు సాధికారత కల్పించే సహాయ కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరుదాం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ పోరాటం మాత్రమే కాదు. ఇది యావత్ భారతావని కలిసి పోరాడేందుకు పిలుపు. అచెంచలమైన సంకల్పంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలబడండి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే!



**● సుప్రీం కోర్టు సంచలన తీర్పు ● మేయర్ ఎన్నికలో అక్రమాలపై సుదీర్ఘ విచారణ ● రిటర్నింగ్ అధికారిపై ఆగ్రహం ● బిజెపికి షాక్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నిక చెల్లదని తీర్పులో పేర్కొంది. రిటర్నింగ్ అధికారి ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని తెలుస్తోందని తీవ్రంగా పేర్కొంది. రిటర్నింగ్ అధికారి బిజెపికి అనుకూలంగా వ్యవహరించడంపై సుప్రీంకోర్టు గుర్రుగా ఉండగా తాజాగా తీర్పులో అసలైన విజేతను ప్రకటించి సస్పెన్స్‌కు తెరవేసింది. ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ మేయర్‌గా ఎన్నికైనట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ సందర్భంగా సంచలనాత్మక తీర్పునిస్తూ ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటించింది. సదరు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని పేర్కొంది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహారం సరిగా లేదని తప్పుపట్టింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తగిన సంఖ్యా బలం అయిన 16 లేకపోయినా బిజెపి మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్యంగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మెజార్టీకి అవసరమైన కౌన్సిలర్ల బలం 20 ఉన్నప్పటికీ ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఎన్నికల అధికారి బ్యాలెట్ పేపర్లపై పెన్నుతో రాసి వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపణలుచేశాయి. ఈ నేపథ్యంలో ఆప్ సుప్రీంకోర్టు గడప తొక్కింది. ఆప్ కౌన్సిలర్ దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం తాజా తీర్పును వెల్లడించింది. విచారణ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తులను పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. ఈ బ్యాలెట్ పత్రాలను చూపి మసీహ్‌ను పలు ప్రశ్నలు వేసింది. ఎక్కడ పాడయిపోయాయో చెప్పాలనికోరింది. ఈ సందర్భంగా సిజెఐ మాట్లాడుతూ అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఆ అధికారి గీత గీశారు. అంటూ ఆయా పేపర్లను కోర్టులోని రెండు పక్షాలకు చెందిన న్యాయవాదులకు చూపారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వీడియో ఫుటేజీని వీక్షించారు. మసీమ్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిజెఐ లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేసి మరీ చూశారు. ఈసందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం అవసరం లేదు. అంతా వేస్తే సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం అంటూ చమత్కరించారు. దీంతో గత కొంతకాలంగా తీవ్ర ఉత్కంఠ చెలరేగిన చండీగఢ్ మేయర్ ఉదంతం ముగిసింది. రిటర్నింగ్ అధికారి చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు కౌన్సిలర్ల బ్యాలెట్ పేపర్లపై ఎక్స్ మార్కు పెట్టిన ఓట్లను చెల్లనివిగా పరిగణించడాన్ని తప్పుపట్టింది. ఆ ఓట్లను కూడా కలిపి లెక్కించి విజేతను ప్రకటించాలని ఆదేశాలు జారీ చేసింది.



## మరాఠా రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం!

**ముంబై, ఫిబ్రవరి 20:** మరాఠా రిజర్వేషన్ బిల్లుకు మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమెదం తెలిపింది. మరాఠా సామాజిక వర్గానికి విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీలో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్ కల్పించే బిల్లు-2024 అమలులోకి వస్తే.. దశాబ్దం తర్వాత సమీక్షించబడుతుంది.దీనికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే ప్రభుత్వానికిఅందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక,ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామాజిక వర్గానికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే. ప్రభుత్వానికి అందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామాజిక వర్గానికి సంబంధించిన పూర్తి సమచారాన్ని ఆ నివేదికలో పొందుపరిచింది.

మహారాష్ట్రం మొత్తం జనా భాలో సుమారు 28 శాతం మరాఠాలు ఉన్నా రని సీంఎ ఎక్‌నాథ్ షిండే పేర్కొన్నారు. 'సుమారు 2.5 కోట్ల మంది మరాఠాలపై సర్వే జరిపించాం. మరాఠా రిజర్వేషన్ బిల్లు కోసమే నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశాం. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును చట్టప్రకారం మరాఠా రిజర్వేషన్ కల్పిస్తాం' అని సీఎం ఎకనాథ్ షిండే స్పష్టం చేశారు.



## బెంగాల్ ప్రభుత్వానికి చుక్కెదురు..

### 'సందేశ్‌ఖాలీ'లో సువేందు పర్యటనకు కోర్టు ఓకే

**కోల్‌కతా, ఫిబ్రవరి 20:** 'సందేశ్‌ఖాలీ' వ్యవహారం పశ్చిమ బెంగాల్‌ను రాజకీయంగా కుదిపేస్తోంది. ఆ ప్రాంతంలో పర్యటించేందుకు విపక్ష బిజెపి నేత సువేందు అధికారికి మంగళవారం కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బిజెపి ఆరోపించిన సంగతి విదితమే. దాంతో అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడ పర్యటించేందుకు వెళ్తున్న రాజకీయ నేతలను పోలీసులు మధ్యలోనే ఆపేస్తున్నారు. అక్కడకు వెళ్లేందుకు సువేందు అధికారి కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారు. కానీ మంగళవారం ఉదయం ఆయనతో పాటు, సిపిఎం నాయకురాలు బృందాకారత్‌కు ధమఖాలీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాంతో మరోసారి కోర్టును ఆశ్రయించారు. వెంట పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు లేకుండా ఘటనా ప్రాంతానికి వెళ్లొచ్చంటూ తాజాగా పర్మిషన్ లభించింది. సువేందుతో పాటు బిజెపి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ ప్రస్తుతం ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజులుగా సందేశ్‌ఖాలీలో మహిళలపై లైంగిక వేధింపులఅంశం పశ్చిమబెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖాలీలో టిఎంసి నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు ఇక్కడి మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఫిర్యాదులు చేయగా పోలీసు యంత్రాంగం కూడా టిఎంసి నేతకే అనుకూలంగా వ్యవహరించినట్లు బాధితులు వాపోయారు. ఇడి అధికారులపై దాడి కేసులో నిందితుడైన షేక్ షాజహాన్ ఇప్పటికే పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం సందేశ్‌ఖాలీ కేసును కోల్‌కతా హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారిస్తోంది.

## ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి..

### జయలలిత ఆభరణాలు తీసుకెళ్లండి: బెంగళూరు కోర్టు

**చెన్నై, ఫిబ్రవరి 20:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అక్రమాస్తుల్లో భాగమైన బంగారు, వజ్రాభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని సివిల్ అండ్ సెషన్స్ కోర్టు తేదీలను నిర్ణయించింది. మార్చి 6,7 తేదీల్లో వచ్చి బంగారు, వజ్రాభరణాలను తీసుకెళ్లాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటిని తీసుకెళ్లడానికి 6 ట్రంకు పెట్టెలతో రావాలని సూచించింది. ఆ రెండు రోజుల్లో ఇతర కేసులను వాదించకూడదని కోర్టు నిర్ణయించింది. బంగారు ఆభరణాలను తీసుకెళ్లడానికి తాము ఒక అధికారిని నియమించామని, తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిపి ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. ఆరు పెద్ద ట్రంకు పెట్టెలతో పాటు అవసరమైన సిబ్బంది, ఫోటోగ్రాఫర్స్, విడియోగ్రాఫర్స్‌తోరావాలని చెప్పారు. ఆ రోజుల్లో భద్రతకు స్థానిక పోలీసులను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయలలిత నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. వీటిలో 468 రకాల బంగారు, వజ్రాభరణాలు, 700 కిలోల వెండి వస్తువులు, 740 ఖరీదైన చెప్పులు, 11,344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టివి సెట్లు, 4 సిడి ప్లేయర్లు, ఒక విడియో కెమెరా, 24 టూ ఇన్ వన్ టేప్‌రికార్డర్లు, 1,040 విడియోక్యాసెట్లు, 3 ఐరన్ లాకర్లు, రూ.1,93,202 నగదు ఉన్నాయి. జయలలితకు అక్రమాస్తుల కేసులో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది. స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్‌బిఐ లేదా ఎస్‌బిఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలిపింది. అయితే ఇంతలోనే జయ మరణించారు. ఈ నేపథ్యంలో మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. మరోవైపు ఈ కేసు విచారణ కోసం కర్ణాటక ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేసిందని ఆ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించిన రూ.5 కోట్ల డిడిని కర్ణాటక ప్రభుత్వానికి తమిళనాడు ప్రభుత్వం ఇంతకు ముందే అందించదని అయితే ఆ మొత్తం ఇంకా కర్ణాటక ఖాజానాలో జమ కాలేదని చెప్పారు.



## అంతఃపుర కుట్ర..అధ్యక్షుడి హత్యలో భార్య హస్తం!



**హైతీ, ఫిబ్రవరి 20:** కరేబియన్ దేశం హైతీ మాజీ అధ్యక్షుడు జొవెనెల్ మోయిస్ హత్య కేసులో ఆయన సతీమణిపైనే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఆమెతో పాటు మాజీ ప్రధాని, హైతీ నేషనల్ పోలీస్ మాజీ చీఫ్‌పై అభియోగాలు మోపుతూ విచారణాధికారి నివేదిక విడుదల చేశారు. 2021లో మోయిస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తన వ్యక్తిగత నివాసంలోనే హత్యకు గురికావడం సంచలనం సృష్టించింది. జొవెనెల్ సతీమణి మార్టిన్ మోయిస్, మాజీ ప్రధాని క్లాడె జోసెఫ్ ఈ హత్యకు సహకరించారని పేర్కొన్న అధికారులు, అప్పటి పోలీస్ చీఫ్ లియోన్ చార్లెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. హత్య, హత్యాయత్నం, అంతర్గత భద్రతకు వ్యతిరేకంగా కుట్ర వంటి అభియోగాలు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో ఉన్నతస్థాయి వ్యక్తుల్ని నిందితులుగా చేర్చుతూ విడుదలైన ఈ నివేదికతో దేశం మరింత అస్థిరతలోకి జారిపోనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, న్యాయమూర్తి హోదాలో ఉన్న అధికారి ఈ కేసును విచారిస్తున్నారు. ఈ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోన్న ఐదో వ్యక్తి ఆయన. హత్యకు గురవుతామనే భయం, ఇతర కారణాలు చెప్పి, మిగతా నలుగురు అధికారులు విచారణ మధ్యలోనే వైదొలగడం విశేషం. 2021లో హైతీ అధ్యక్షుడిగా ఉన్న జొవెనెల్ మోయిస్ (53) హత్యకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కాల్చి చంపారు. అధ్యక్షుడి ప్రైవేట్ నివాసంలోనే ఈ ఘటన చోటు చేసుకోగా, ఆయన సతీమణి మార్టిన్ మోయిస్ తీవ్రంగా గాయపడ్డారు. 'సాయుధ కమాండో గ్రూపు' సభ్యులే అందుకు కారణమని అప్పటి ప్రధాని జోసెఫ్ ఆరోపించారు. కరీబియన్ దేశాల్లో ఒకటైన హైతీ దుర్భరమైన పేదరికాన్ని అనుభవిస్తోంది. అక్కడ రాజకీయ అస్థిరత, సాయుధ ముఠాల దాడులు సర్వసాధారణం.



## 'నారీశక్తి' ఇంతేనా?

### కేంద్రానికి 'సుప్రీం' చురకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మహిళా సాధికారికత గురించి మాట్లాడే మీరు ఇక్కడ చూపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిలదీసింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. అర్హులైన షార్ట్ సర్వీస్ కమిషన్డ్ అధికారిణులతో పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి లభించకపోవడంతో ప్రియాంక త్యాగి అనే అధికారిణి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. మాట్లాడితే నారీశక్తి, నారీశక్తి అంటారు. దానిని ఇక్కడ చూపించండి. ఆర్మీ, నేవీలో సాధ్యమైనప్పుడు కోస్ట్‌గార్డ్‌లో ఎందుకు వివక్ష మీరు ఎందుకు పితృస్వామ్య విధానం కలిగి ఉన్నారు? కోస్ట్‌గార్డ్ పట్ల ఎందుకు ఉదాసీన వైఖరి. ఈ విషయంలో మీరు అగాధంలో ఉన్నారు. మహిళలను సముచితంగా పరిగణించే విధానాన్ని మీరు రూపొందించాల్సిందే అని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. త్రివిధ దళాల్లో మహిళలకు శాశ్వత కమిషన్ల ఏర్పాటుపై ఈ న్యాయస్థానం తీర్పులిచ్చినా ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉన్నారా? అని ప్రశ్నించింది. అధికారిణులకు 10 శాతం శాశ్వత కమిషన్ మంజూరు చేయవచ్చని కేంద్ర తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జీత్ బెనర్జీ చెప్పారు. దీంతో 10 శాతమే ఎందుకు మహిళలంటే ఏమైనా తక్కువా? అని ధర్మాసనం ప్రశ్నించింది. నేవీలో మహిళలకు శాశ్వత కమిషన్ ఉన్నప్పుడు కోస్ట్‌గార్డ్ అలా ఎందుకు చేయడం లేదని నిలదీసింది. మహిళలకు శాశ్వత కమిషన్‌పై పితృస్వామ్య విధానాన్ని అవలంభిస్తున్నారని మండిపడింది. అలాగే, స్త్రీ పురుష సమానత్వం ఉన్న విధానాన్ని రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మహిళలు సరిహద్దులను కాపాడు కోగలిగితే తీర ప్రాంతాలనుకూడా రక్షించుకోగలరని పేర్కొంది. ఆర్మీలో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను మంజూరు చేయాలని 2020లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. శారీరక పరిమితులు, సామాజిక నిబంధనలు అనే ప్రభుత్వ వాదనను ఇది తిరస్కరించింది. ఇది సమానత్వ భావనకు విరుద్ధమని, లింగ సమానత్వాన్ని దెబ్బతీసిందని పేర్కొంది.

## ఉక్రెయిన్‌కు పారిపోయిన రష్యా పైలట్ హత్య!



**మాస్కో, ఫిబ్రవరి 20:** రష్యా నుంచి హెలికాప్టర్‌తో సహా ఉక్రెయిన్‌కు పారిపోయిన ఓపైలట్ స్పెయిన్‌లో హత్యకు గురయ్యాడు. అతడి మృతదేహాన్ని ఫిబ్రవరి 13న దక్షిణ స్పెయిన్‌లోని విల్లాజాయిసా వద్ద గుర్తించినట్లు పేర్కొంది. అది రష్యా పైలట్ మ్యాక్సిమ్ కుజ్‌మినోవ్‌దిగా ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. గతేడాది ఆగస్టులో అతడు ఎంఐ-8 హెలికాప్టర్‌తో సహా పారిపోయి కీవ్ పంచన చేరాడు. ఈ విషయం రష్యాకు అవమానకరంగా మారింది. ఆ తర్వాత ఉక్రెయిన్ పాస్‌పోర్టు లభించింది. దీంతో స్పెయిన్ వెళ్లి జీవిస్తున్నాడు. మ్యాక్సిమ్‌పై గత వారం కాల్పులు జరిగాయి. ఇద్దరు దుండగులు ఒక వాహనంలో వచ్చి దాడి చేశాడు. పోలీసులు గాలింపు చేపట్టగా, దగ్ధమైన వాహనం దొరికింది. ఆ కాల్పుల్లో మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మృతుడు నకిలీ గుర్తింపు పత్రాలతో దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. అతడు రష్యా పైలట్ మ్యాక్సిమ్ అని ఉక్రెయిన్ నిఘా సంస్థ జీయుఆర్ అధికారులు వెల్లడించారు. గతంలో కూడా దేశాన్ని మోసం చేసి ఇతర దేశాల్లో స్థిరపడిన రష్యా సైనిక, గూఢచారులపై ప్రాణాంతక దాడులు జరిగాయి.

2018లో రష్యా గూఢచారి సెర్గీ స్క్రిపాల్, అతడి కుమార్తె యూలియాపై నొవిచోక్ అనే విషపదార్థంతో దాడి జరిగింది. అతడు రష్యా నుంచి పారిపోయి యుకెలో ఉండగా, ఈ హత్యాయత్నం చోటు చేసుకొంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విమర్శించిన మాజీ సైనికాధికారి అలెగ్జాండర్ లుత్వింకోపై కూడా పొలోనియం అనే విషపదార్థంతో దాడి చేశారు. అతడు చాలా రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది చివరికి ప్రాణాలు విడిచాడు.

## అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్‌కు బెయిల్



**లక్నో, ఫిబ్రవరి 20:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయయాత్రలో భాగంగా యుపిలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్, కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే బిజెపి ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుంది' అని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యుపికి చెందిన బిజెపి నేత విజయ్ మిశ్రా అదే యేడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీచేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా, కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## నకిలీ పత్రాలు సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయుల అరెస్టు

### జైలుకు పంపించిన పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** అక్రమంగా భారతదేశంలోకి చొరబడి నకిలీ ధృవపత్రాలను సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయులను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సఫాయిబస్తీలో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పట్టుబడిన వారినివిచారించగా బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధృవ పత్రాలను సృష్టించుకొని ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని సిఐ మురళి వెల్లడించారు. పట్టుబడిన వారిలో మహ్మద్ ఆజాద్ అలియాజ్ షేక్‌ఆజాద్, మహ్మద్ రాబిన్ మియా, అలామిన్ హుస్సేన్, మోహిన్‌లు ఉన్నారు. నకిలీ ధృవపత్రాలను, బ్యాంకు పాస్‌బుక్‌లను, ఏటీఎం కార్డులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీకి అసోం సిఐడి సమన్లు!

**గువహటి, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అసోం సిఐడి త్వరలో సమన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఆయన సారథ్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' గత నెల గువహటిలోకి ప్రవేశించిన వేళ పార్టీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. దీనిపై రాహుల్‌ను సిఐడి విచారించనుంది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో రాహుల్‌తో పాటు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, జితేంద్ర సింగ్, జైరాం రమేశ్, శ్రీనివాస్ బివి, కన్హయ్య కుమార్, గౌరవ్ గొగొయ్, భూపేన్ కుమార్ బోరా, దేబబ్రత సైకియా పేర్లు కూడా ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి పలువురు నేతలకు ఇప్పటికే సమన్లు జారీఅయ్యాయి. ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దార్‌తో పాటు మరో పార్టీ నేతకు అస్సోం పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 23న ఉదయం 11.30 గంటలకు గువహటి నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామన్ కుమార్ శర్మను అధికారులు ప్రశ్నించనున్నారు. కాగా జనవరి 23న రాహుల్ యాత్ర తొలుత గువహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో దీనికి ప్రభుత్వం అనుమతి నిరాకరించి, బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. కార్యకర్తలను రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. ఈ కేసును ఇటీవల సిఐడికి బదిలీ చేశారు.

## హరియానా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

### ఫిబ్రవరి 22న చర్చ



**చండీగఢ్,ఫిబ్రవరి 20:** హరియా అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియన్‌చంద్ గుప్తా అంగీకరించారు.హరియాణా ప్రభుత్వంపై అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియాన్ చంద్ గుప్తా అంగీకరించారు. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన చర్చను 22న నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవ ప్రతిపక్ష నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ఖట్టర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తుందని ఆయన చెప్పారు. మూడేళ్ల క్రితం బిజెపి,జనతా పార్టీపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం తెచ్చినా అది వీగిపోయింది. కొద్దిరోజుల క్రితం మనోహర్ ఖట్టర్ గతంలో అవిశ్వాస తీర్మానం గురించి ప్రస్తావించారు. ప్రతి సేషన్‌లో తన ప్రభుత్వం పని గురించి తెలుసుకోవడానికి ప్రతిపక్షాలు అలాంటి తీర్మానం ప్రవేశపెట్టాలని సవాల్ విసిరాడు. 90మంది సభ్యుల సభలో బిజెపి 41మంది ఎమ్మెల్యేలు ఉండగా, జననాయక్ జనతాపార్టీకి 10 మంది ఉన్నారు. ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్‌కి ఒకరు ఉన్నారు.

## అఖిలేష్ పార్టీని వీడిన ప్రసాద్ మౌర్య

**లక్నో,ఫిబ్రవరి20:** లోక్‌సభ ఎన్నికలకు ముందు స్వామి ప్రసాద్ మౌర్యయ సమాజ్‌వాదీ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామ చేశారు. అనంతరం ఉత్తరప్రదేశ్ లెజిస్టేటివ్ కౌన్సిల్‌కు రాజీనామా చేశారు. ఆయన పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కురాసిన లేఖలో 'మీతో కలసి పనిచేసే అవకాశం వచ్చింది. కానీ నేను జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేసి అనంతరం నాతోచర్చలుజరపడానికి పార్టీ ప్రయత్నించలేదు.

పెద్దలు నాపై వివక్ష చూపిస్తున్నారు. అందుకే నేను నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నాను' అంటూ రాసిన లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## 100 సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు

### బాబు, పవన్ కలిసి అద్భుతమైన సూపర్ హామీలను ప్రకటించారన్నారు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

నర్సీపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లా జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఉండేదని నేడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంలో శంఖారావం బహిరంగ సభ జరిగింది. ఈ సభలో లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో అనేక పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించారని, నెలకు రెండు సార్లు ఆయన విశాఖకు వచ్చేవారన్నారు. నేడు రోజుకో మర్డర్, కిడ్నాప్, భూకబ్జాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. జగన్‌కు బాగా ఇష్టమైన బూతులు విని ప్రతిరోజూ పడుకుంటాడరన్నారు. చంద్రబాబును, పవన్‌ను, తనను బూతులు తిట్టాలని కలెక్టర్లకు, నాయకులకు చెబుతున్నారన్నారు. బూతులు తిట్టకపోతే నాయకులకు టికెట్లు కట్, దీంతో తమకు విభేదాలు లేవని, తమకు ఆ సంస్కారం లేదని వారు బయటకు వెళ్లిపోతున్నారన్నారు. ఎన్నికలకు ముందు నవరత్నాలు అన్నారు. ఇప్పుడు బూతులకు రత్నాలు ఇస్తున్నారన్నారు. గత ఐదేళ్లుగా 32 వేల పాఠశాలల్లో ప్రారభించిన పనులు ఎక్కడివి అక్కడే ఉ న్నాయన్నారు. మనం కట్టిన భవనాలకు రంగులేసి తాను కట్టినట్లుగా చెప్పుకుంటున్నారన్నారు. విద్యను పిల్లలకు దూరం చేస్తున్నారని చెప్పారు. 117 జీవోతో పాఠశాలలు విలీనం చేసి విద్య దూరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 12.6 శాతం ఉంటే ఏపీలో 16.3 శాతం డ్రాప్ అవుట్లు ఉన్నాయన్నారు. 2022-23లో లక్షా 93వేల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యలో చదువు ఆపేశారన్నారు. మేం వస్తే 117 జీవో రద్దు చేసి విద్యను ప్రతి గడపకు తీసుకెళ్తామన్నారు. ఆనాడు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీగోడలు డిజిటల్ క్లాస్ రూంలు చంద్రబాబు నిర్మించారని, అన్న ఎన్టీఆర్, చంద్రబాబు కలిసి లక్షా 75వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని చెప్పారు. జరగబోయే ఎన్నికలు జగన్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి అధ్య యుద్ధం అన్నారు. పాదయాత్ర చేయకుండా జీవో 1 తీసుకువచ్చారని, ఇప్పుడు ఎర్రబుక్ పైనా కేసులు పెడుతున్నారన్నారు. నాది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. నీది రాజారెడ్డి రాజ్యాంగమని విమర్శించారు. జగన్ అద్భుతమైన కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ ఆయనకు రెండు బటన్‌లు ఉంటాయి. బల్ల పైన బులుగు బటన్ నొక్కి అకౌంట్‌లో రూ.10 వేస్తాడు. అదే క్షణం ఎర్ర బటన్‌తో వంద పోతాయన్నారు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి బాదుడే బాదుడు. ఇంటిపన్ను పంచి, చెత్తపన్ను పెంచి, క్వార్టర్ 1 బాటిల్ ధరలు పెంచి బాదుడే బాదుడని విమర్శించారు. ఇక జగన్ కటింగ్ మాస్టర్ కూడా అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు కట్, పెళ్లి కానుకలు కట్, విదేశీ విద్య కట్, ఫీజు రీయింబర్స్ మెంట్ కట్.. ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశంలోనే 100 సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారని అబద్దాలు చెబుతున్నారని, దేశానికి సంక్షేమం పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అన్నారు. అనాడు రూ.2కే కేజీ బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రూ.50కే హార్స్ పవర్ మోటార్ అందించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేశారని చెప్పారు. పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, చంద్రన్న బీమా, పసుపు కుంకుమ, అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ వంటి 100 సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలు పడుతున్న కష్టాలు చూసి బాబు, పవన్ కలిసి కూర్చొని అద్భుతమైన సూపర్ 6 హామీలను ప్రకటించారన్నారు. మొదట హామీ ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు, అప్పటివరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థి అకౌంట్లో రూ.15వేలు, ఒక్కరుంటే రూ.15వేలు, ఇద్దరుంటే రూ.30వేలు, ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు వేస్తామన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతోందన్నారు. 18 నుంచి 59 సంవత్సరాలు వయసున్న మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇస్తామన్నారు. సంవత్సరానికి రూ.18వేలు, ఐదు సంవత్సరాలకు రూ.90 వేలు మన ప్రభుత్వం ఇవ్వబోతోందన్నారు. ఆరో హామీ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ చేసే హక్కు కూడా కల్పించబోతున్నామన్నారు. అసలు ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్, మూడు రాజధానులు పేరుతో మన జీవితాలతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. విశాఖ జిల్లాకు పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకువస్తామన్నారు. పక్కనున్న కోడిగుడ్డు మంత్రి దెబ్బకు ఆ పరిశ్రమలు కూడా పారిపోతున్నాయన్నారు. ప్రపంచంలోనే ఆంధ్ర రాష్ట్రం పరువు తీసినందుకు నిన్న కోడిగుడ్డు మంత్రికి కోడిగుడ్డు బహుమతిగా పంపించామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, యువ నాయకులు చింతకాయల రాజేష్ టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సేవకు అంకితమైన వాలంటీర్లుకు మంచి గుర్తింపు

### రాజాం ఎమ్మెల్యే అసెంబ్లీ ఇన్‌చార్జ్ కంబాల జోగులు -శ్రీ రామపురంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు ఘన సన్మానం

పాయకరావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సేవకు అంకితమైన గ్రామ వార్డు వాలంటీర్లకు ఎల్లప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని రాజాం శాసన సభ్యులు, అసెంబ్లీ నియోజక వర్గం సమన్వయ కర్త కంబాల జోగులు అన్నారు. మండలం లోని శ్రీ రామపురంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జ్ మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు అధ్యక్షతన గ్రామంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ వార్డు వాలంటీర్లకు సేవలకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రధానం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త కంబాల మాట్లాడుతూ ప్రభుత్వ అభిమతం సాధన కోసం ప్రజలతో మమేకమైన వాలంటీర్లు అభినందనీయులని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కంబాల జోగులు మండల వైసిపి అధ్యక్షులు, సీనియర్ నాయకులు చిక్కాల రామారావు సహా పార్టీ నాయకులు వైసిపి శ్రేణులతో కలిసి ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రధానంతో పాటు ఉత్తమ వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు తన ప్రసంగంలో నిత్యం ప్రజా సేవలో నిమగ్నమైన వాలంటీర్లకు సేవా పథకం పురస్కారం లభించడం అభినందనీయమన్నారు. జిల్లా ప్రచార పబ్లిక్ లిటీ దగ్గులప్పల సాయిబాబా, ఎంపీపీ సాయిరాజు పార్వతి తాతారావు, జెడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, మండల వైసిపి నాయకులు, ఉప సర్పంచ్ జగత శ్రీనివాసరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, ఏపీ మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపల్లి శ్రీను, ఎంపీటీసీ వులగల రాఘవ, వైసిపి నాయకులు తిరుమలరాజు నరసింహరావు, బొగ్గు బాల్జి, పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, జేసిఎస్ కన్వీనర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

## నగర కార్పొరేషన్ చైర్మన్‌గా పోతిన శ్రీనువాసరావు నియామకం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో 7వ వార్డుకు చెందిన పోతిన శ్రీనువాసరావుని రాష్ట్ర నగర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఇచ్చిన మాట ప్రకారం నగర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన అవంతిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీను ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ సీనియర్ నాయకుడుగా పార్టీ కార్యకలాపాల్లో బాధ్యతగా పని చేయడం తో పాటు పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి నాకు పదవి వచ్చేలా అవంతి శ్రీనివాసరావుకి రుణపడి ఉంటానని, రాబోయే ఎన్నికల్లో భీమిలిలో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని మాట్లాడారు. అనంతరం అవంతి శ్రీనుని ఘనంగా సన్మానించారు.

## రౌడీ షీటర్ మున్నాకు నగర బహిష్కరణ పొడిగింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని శాంతి భద్రతకు విఘాతం కల్గిస్తున్న రౌడీషీటర్ కు నగర బహిష్కరణ పొడిగింపు చేశారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కల్గిస్తున్నందుకు రౌడీ షీటర్ సయ్యద్ రెహన్ అలియాస్ మున్నాపై గత ఏడాది నగర బహిష్కరణ విధించారు. ఇతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మరో ఆరు నెలలు నగరం నుంచి బహిష్కరిస్తున్నట్లు సీపీ రవిశంకర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## 30 లిక్కర్ క్వాటర్ బాటిల్స్ స్వాధీనం

గొలుగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



అక్రమంగా నిలవచేసిన 30 లిక్కర్ వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు గొలుగొండ ఎస్ఐ కృష్ణారావు తెలిపారు. గొలుగొండ గ్రామంలో ఒక షాపు వద్ద నిల్వ ఉంచి అమ్ముతున్నారని సమాచారంతో రైడ్ చేసి పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడిన లిక్కర్ బాటిల్స్‌తో పాటు షాప్ యజమాని మహిళపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## భారతీయ జనతా జిల్లా ట్రేడర్స్ సెల్ కన్వీనర్‌గా కురిచేటి రామచంద్రమూర్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ట్రేడర్స్ సెల్ కన్వీనర్‌గా కురిచేటి రామచంద్ర మూర్తిని నియమిస్తూ బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురిచేటి రామచంద్రమూర్తి మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు రవీంద్రకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి ఎ.కేశవకాంత్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.కె.సుహాసిని ఆనంద్, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ విశాఖ పార్లమెంట్ కన్వీనర్ ఎస్ఎ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతి చెప్పాడంట చేస్తాడంతే.... మాట ఇచ్చాడంటే తప్పడంతే అంటున్న ప్రజలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ముత్తంశెట్టి శ్రీనివాసరావు వార్డు కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి ప్రియాంక రూ.1కోటి 30 లక్షలతో నిర్మించిన పాల్మ్ గార్డెన్ పార్క్‌ను ప్రారంభించి జీవిఎంసి సాధారణ నిధులు 65.14 లక్షలతో సాగర్ నగర్ ఎండాడ- వివేకానంద నగర్‌లలో తారు రోడ్లు, సామాజిక భవనం నిర్మాణంకై శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి మా ఏరియాలో పాల్మ్ గార్డెన్ పార్క్ కల నిర్మాణం చేపట్టాలని అడిగిన వెంటనే తమకంటూ సుందరమైన వసతులతో కూడిన పార్క్‌ను నిర్మాణం చేపట్టిన అవంతి శ్రీని వాసరావుకి సంతోషం ధన్యవాదాలు తెలిపి ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. పాల్మ్ గార్డెన్ పార్క్‌లో నిర్మాణం చేపట్టిన ఓపెన్ జిమ్‌లో కాసేపు వ్యాయామం చేసి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సందడి చేశారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ఆరోపణలు చేసినా భీమిలిలో ఎగిరేది వైసిపి జెండాయే అని రాష్ట్ర నగర కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీను తెలిపారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ ఒక్కరు వ్యాపారం చదువు ఉద్యోగం రాజకీయం ఇలా వారి వారి వృత్తి రీత్యా బిజీగా ఉంటూ ఆరోగ్యంపై దృష్టి సారించడం లేదని,దాని వలన ఊబకాయంతో పాటు పలు అనారోగ్యాలకు కారణమవుతున్నాయని, మంచి ఆరోగ్యానికి పునాది వ్యాయామాలు చేయడం లేదా ఆటలు క్రీడలపై దృష్టి సారించాలని వీటి ద్వారా శారీరక శ్రమ పెరిగి మంచి ఆరోగ్యం కూడిన జీవన విధానం ఏర్పడుతుంది. పట్టణ ప్రాంతాల్లో అయితే వారి వారి వృత్తులు రీత్యా వ్యాయామం ఆటలపై దృష్టి పెట్టకపోవడం చాలా చూస్తున్నామని వీరిలో అధికశాతం పలు అనారోగాలకు గురవుతున్నారని, ఈ ప్రాంత వాసులు తమకంటూ ఓ పాల్మ్ గార్డెన్ పార్క్ కావాలని నన్ను కోరడంతో రూ.1కోటి 30 లక్షలతో పాల్మ్ గార్డెన్ పార్కును నిర్మాణం చేపట్టడం చేసి దానిని ప్రారంభోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇదే 8వ వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. పార్కులు అభివృద్ధితో పాటు సిసి రోడ్లు- డ్రెయినేజీ కాలువలు ఇలా చాలా వ్యయంతో సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగింది. ఈ పార్క్ యువతకు పిల్లలతో పాటు ప్రతీ ఒక్కరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జగన్ మోహన్ రెడ్డిలా నాది ఒకటే నినాదం ప్రజలకు మంచి చేసి తరువాత ఓటు అడుగు అప్పుడే నీకంటూ ఓ విలువ ఉన్నత స్థానం ఉంటుందని, నేను ఇదే భీమిలిలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింది. నాది ఒకటే ఆకాంక్ష నిరంతరం ప్రజలు మధ్య ఉండి మంచి సేవలు అందించాలని, నా పాలనపై మీకు నమ్మకం ఉంది కనుకనే ఇదే భీమిలిలో రెండు మార్లు నన్ను ఎంఎల్ఏగా గెలిపించారు. రాబోయేది వైసిపి ప్రభుత్వం భీమిలిలో ఎగిరెగిరి వైసిపి జెండా ఇది తథ్యం కనుక మూడో సారి కూడా ఇదే భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 8వ జీవిఎంసి ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.

## సేవా సైన్యానికి ఎనలేని సలాం అంటున్న అవంతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నడిపిస్తున్న వాలంటీర్ల వ్యవస్థ సేవలు గుర్తించి వారికి సత్కారం కార్యక్రమం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను ఆధ్వర్యంలో పాలవలసలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంకి విచ్చేసిన అవంతికి నాయకులు ఘనమైన సాదర స్వాగతం పలకరించారు. ప్రతీ వాలంటీర్ వద్దకు వెళ్ళి అవంతి మాట్లాడి వాలంటీర్ వ్యవస్థ విధి విధానాలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవంతి మాట్లాడుతూ కరోనా కలవరపెట్టినా, వరదలు వణికించినా, ఎక్కడా తలొగ్గక ఆదివారమైనా, పండగైనా, సెలవైనా, తొలి కోడి కూయకమందే చక్కటి చిరునవ్వుతో అవ్వా తాతలను, అక్కా చెల్లెళ్ళమ్మలను, అన్నదమ్ములను, ఆప్యాయంగా పలకరించి ఠంచన్‌గా పెన్షన్లు అందించడంతో పాటు జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథిగా నిలబడి లంచాలు, వివక్షకు తావు లేకుండా ప్రభుత్వ సేవలు అందిస్తున్న నిస్వార్థ సేవకులు జగనన్న నియమించిన వాలంటీర్లు అలాంటి వాలంటీర్లుకు వారి సేవలను గర్తిస్తూ అవార్డులు ప్రదానం చేస్తూ జగనన్న తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, పేదలకు మంచి చేసే యజ్ఞంలో వాలంటీర్లు సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింత ప్రోత్సహిస్తూ, ఇప్పటి వరుకూ ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ అవార్డులు సేవా మిత్ర- సేవా వజ్రా- సేవా రత్న అనే మూడు కేటగిరిలో రాష్ట్ర వ్యాప్తంగా 2,55,464 మందికి మొత్తంగా రూ.392.05 కోట్ల నగదు పురస్కారాలు రూపంలో అందించడం జరిగిందని, ప్రభుత్వ పాలనలో వాలంటీర్లు పాత్ర చాలా కీలకం అని, ప్రతి పక్షాలు వాలంటీర్లు గోనె సంచి మోసే ఉద్యోగం మేము వాలంటీర్ వ్యవస్థను తొలగిస్తాం అన్నారు. అదఘ ప్రతిపక్షాలు మేము అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తాం అంటున్నారు అంటే వారికి కూడా వాలంటీర్ వ్యవస్థ ఎంతబాగా ప్రభుత్వంకి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ సేవలు అందిస్తుందో తెలుసు. మీరు ఎవరికి భయపడవలసిన అవసరం లేదు మీకు అప్పగించిన విధులు బాధ్యతగా నిర్వర్తిస్తూ ముందుకు సాగండి. మీకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని మాట్లాడారు. అనంతరం ఆనందపురం మండలంలో 382 మంది వాలంటీర్లు ఉండగా 370 మంది వాలంటీర్లుకు సేవా మిత్ర- 5 మందికి సేవా రత్న అవార్డులను అవంతి చేతులు మీదుగా అందించారు. అనంతరం 1500 మందికి అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన ప్రారంభం నుంచి చివరి వరుకూ ఉండి వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండలం వైసిపి పార్టీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇన్‌చార్జి గంగరాజు

పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీతను ఆమ్ ఆద్మీ పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి సోనాయి గంగరాజు కలెక్టరేట్‌లో కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత కలెక్టర్ సుమిత్ కుమార్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా చైర్మన్ గాను తాను డిప్యూటీ చైర్మన్ పని చేసిన కాలంలో రక్తహీనతతో బాధపడుతున్న బాధితులందరికీ సకాలంలో సేవలు అందించామన్నారు.

## జగన్ 100 పథకాలను రద్దు చేశాడు : శంకరావం సభలో లోకేష్

నక్కపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బల్లపై బ్లూ బటన్ నొక్కి ప్రజలకు పది రూపాయలు పంచి అదే బల్ల కింద రెడ్ బటన్ నొక్కి వంద రూపాయలు ప్రజల నుంచి గుంజేస్తున్నాడని శంఖారావం సభలో నారా లోకేష్ ఆరోపించారు. ఇప్పటికే ప్రజలపై విద్యుత్ భారం నిత్యవసరాల భారం నిరుద్యోగ సమస్యలతో ఉపాధి లేక బాధపడే ప్రజలపై బాదుడే బాదుడు కార్యక్రమం చేస్తున్నాడని గత నాలుగున్నర సంవత్సరాల పైగా వైసీపీ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఎటువంటి మేలు జరగకపోగా నిరుద్యోగ సమస్య ఉపాధి సమస్య పెరిగిపోయిందని ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దదించాల్సిన సమయం ఆసన్నమైందని మీరందరూ కూడా టిడిపి జనసేన కూటమిని గెలిపించి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. లోకేష్ పాదయాత్రకు చంద్రబాబు రా కదిలి రా సభలకు వస్తున్న జనాన్ని చూసి తాడేపల్లి ప్యాలస్ వణికి పోతుందన్నారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో ఉత్తరాంధ్రకు పరిశ్రమలు వచ్చి అభివృద్ధి జరిగితే ఇప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో గంజాయిని అభివృద్ధి చేశారన్నారు. వైకాపా పాలనలో భూ దందాకు వ్యతిరేకంగా పనిచేసిన ఒక ఎమ్మార్వోను దారుణంగా బలి తీసుకున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కు తుందన్నారు. ఇక్కడ పాయకరావుపేట వైసిపి ఎమ్మెల్యే బూతులు మాట్లాడలేక పోవడంతో అతని తప్పించి ఎక్కడో శ్రీకాకుళం నుంచి ఇంకొక ఎమ్మెల్యేని తీసుకువచ్చి ఇక్కడ నిలబెడుతున్నారన్నారు. 10వ క్లాస్ పేపర్ లీక్‌లో జగన్ను హైదరాబాద్ పోలీసులు పట్టుకొని కొట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కట్టిన భవనాలకు ఇప్పుడు ఉన్న వైసీపీ ప్రభుత్వం పెయింట్లు వేసుకున్నారు. టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేస్తామన్నారు ఆనాడు హెచ్‌సిఎల్‌టిసిఎల్ ఫాక్స్ కాన్ కియా సంస్థలను టిడిపి ప్రభుత్వం తీసుకువస్తే ఈనాడు మన ఘనత వహించిన జగన్ ప్రభుత్వం బూమ్ బూమ్ ప్రెసిడెంట్ మేడం ఆంధ్ర గోల్డ్ తీసుకువచ్చి ప్రజల ఆరోగ్యాన్ని సంపదను దోచుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత మాట్లాడుతూ నాలుగు నాలుగున్నర ఏళ్ళు పరకాల మాటను దాక్కున్న జగన్‌కు నారా లోకేష్ పాదయాత్ర చంద్రబాబు రా కదలిరా సభలు చూసి వణుకు పుట్టిందన్నారు. పాయకరావుపేట సీటును 30 వేల మెజారిటీతో టిడిపి జనసేనతో కలిసి లోకేష్‌కు గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాట చిరంజీవి రావు అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ జనసేన విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే అనిత జనసేన పాయకరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి గడ్డం బుజ్జి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జానకి శ్రీను మండల నాయకులు సుంకర బాబ్జి పినపాత్రుని బాబ్జి బత్తుల అప్పారావు, సుమారు 5 వేలకు పైగా టిడిపి కార్యకర్తలు అభిమానులు సభలో పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి రోజు... దార మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు ఊరేగింపు

గొలుగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



భీష్మ ఏకాదశి సందర్భంగా ధార మఠం శ్రీ ఉమా ధార మల్లేశ్వర స్వామి ఉత్సవామూర్తులు ఊరేగింపు ఘనంగా జరిగింది. దార మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి ఉత్సవ మూర్తులు రథంపై బయలుదేరి ధారపాలెం మీదుగా కొత్తపాలెం, గొలుగొండ, ద్వారకానగరం, ద్వారకానగరం జోగుంపేట జంక్షన్, కొత్త జోగంపేట, జానకిరాంపురం, నర్సింగపల్లి, ఉగ్గంపేట, పాత మల్లంపేట గ్రామాల మీదుగా ఊరేగింపు కొనసాంగి. గ్రామ గ్రామాన భక్తులు హారతులు పట్టారు. నీళ్ల తడుపుతో స్వాగతం పలికారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఊరేగింపు తిరిగి గుడికి చేరుకుంది. పూజారి మణి, కొత్తపాలెం గ్రామ ప్రజలు కమిటీ చైర్మన్ పల్లి సత్యనారాయణ కమిటీ మెంబర్స్ ఆదుపరెడ్డి నాయుడు, నిద్ర అప్పలనాయుడుతోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శబ్దం లేని శంఖారావం

### సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసిన తెలుగుదేశం -12వందల కోట్లతో రోడ్లు ఎక్కడ వేశారు? -క్వారీలు లారీలతో రోడ్లను ఛిద్రం చేసిన దేశం నాయకులు -లోకేష్ స్క్రిప్ట్ చదవడం కాదు.. స్వంత పరిజ్ఞానం పెంచుకో -తాతయ్యబబాబు నీరు చెట్టులో నీ లెక్కలు తీస్తా జాగ్రత్త -ఊరు వాడాలని జనసేన రాజు వ్యక్తిగత దూషణలు మానుకో -రూ.3వేల కోట్లతో చోడవరం అభివృద్ధి -చోడవరంనీ పారిశ్రామికంగా తీర్చిదిద్దడమే లక్ష్యం -రాబందులు చేతికి రాజ్యాన్ని ఇవ్వకండి : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


చోడవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



శంకారావం పేరుతో లోకేష్ నిర్వహిస్తున్న సభలు శబ్దం లేకుండా పోతున్నాయని ఏం మాట్లాడాలో తెలియక ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19న వడ్డాదిలో జరిగిన శంకరావం సభకు జనం లేకపోవడంతో ఆటోలు పంపించి జనాలను తోలించారని ఎద్దేవా చేశారు. నిజంగా తెలుగుదేశం హయాంలో చోడవరంలో 1200 కోట్లతో రోడ్లు ఎక్కడ వేశారు చెప్పాలన్నారు. 100 కోట్ల రుణమాఫీ ఎప్పుడు చేశారన్నారు. 500 కోట్లతో సిసి రోడ్లు వేయించమనడం హాస్యాస్పదమన్నారు. అన్ని పచ్చి అబద్ధాలు అని విమర్శించారు. పసలేని ప్రసంగాలు జనాలని ఉత్సాహపరచలేవని చెబుతూ, అవినీతికి కేరాఫ్ చంద్రబాబుని అదొక పెద్ద అనకొండని చెబుతూ ఆయన మూలాలే ఇక్కడ తిమింగలాల తయారై వేదిక మీద కూర్చున్నారని విమర్శించారు. వారు మాట్లాడుతున్న మాటలు నీతిలో బూతులో అర్థం కావడం లేదన్నారు. కారు కూతలు కూస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారన్నారు. వారి పాలనలో ఆగడాలుకి హద్దు లేదన్నారు. బినామీ పేర్లతో కనీజ సంపదను దోచుకున్నవారు దేశం నాయకులన్నారు. వారి క్వారీలు లారీలే రోడ్లను చిందర వందర చేశాయని ఫలితంగా రోడ్లకు ఈ గతి పట్టిందని విమర్శించారు. వారు పాడు చేసిన రోడ్లను మేము నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మూడు వేల కోట్లతో చోడవరం అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, ఎస్ఇజడ్ ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దామని ధర్మశ్రీ వివరించారు. లాభాల బాటలో నడుస్తున్న గోవాడ షుగర్స్‌ను రూ.175 కోట్ల నష్టాలు బాట పట్టించి భ్రష్టు పట్టించింది ఎవరో తెలీదా అంటూ ప్రశ్నించారు. దోచుకున్న సొమ్ములో వాటాలు నప్పక వారిలో వారు గొడవలు పడడం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. టిడిపి హయంలో గోవాడ షుగర్స్‌కు ఒక రూపాయి అయినా గ్రాంట్ తెచ్చారా అంటూ ప్రశ్నించారు. నిజంగా టిడిపి హాయంలో రోడ్ల అభివృద్ధి చేస్తే ఈరోజు రోడ్లకి ఈ దుస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. బిఎన్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్లు మంజూరు చేస్తే తెలుగుదేశం పార్టీ చెందిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా రోడ్డు నిర్మాణం ముందుకే సాగడం లేదని చెప్పారు. అయినప్పటికీ ఒత్తిడి తెచ్చి గ్రాండ్ విడుదల చేయించి పనులు ప్రారంభించామని చెప్పారు. రోడ్ల గురించి మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీకి లేదన్నారు. నిజంగా అప్పుడే రోడ్లు నిర్మిస్తే తాము రోడ్ల నిర్మాణం కోసం పాదయాత్రలు ఎందుకు చేస్తామని ప్రశ్నించారు. కోట్ల రూపాయలతో నాలుగు మండలాల్లో అనేక రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని నేడు మారుమూల ప్రాంతాలకు సైతం రహదారి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచామని ఆ ఘనత తమ పార్టీకి తమ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి దక్కిందని చెప్పారు. కోటి 40 లక్షల రూపాయలతో వడ్డాది రోడ్డు ఎవరిని నిర్మించారని ప్రశ్నించారు. అలాగే వడ్డాది రోలుగుంట రోడ్డు రావికమతం మెయిన్ రోడ్డు, అంకుపాలెం లక్ష్మీపురం రోడ్డు, గోవాడ భోగాపురం రోడ్డు, గజపతినగరం రోడ్డు, టిడిపి వారు వదిలిపెట్టిన లక్కవరం బ్రిడ్జి రోడ్డు ఎవరు నిర్మించారన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే కోట్లాది రూపాయలు బిల్లులు తామ ఇప్పించింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. అలాగే రాజాం తట్టబంద రోడ్డు, బుచ్చయ్యపేట పిఆర్ రోడ్డు, మేడివాడ, కానాడ, ఐతంపూడి, మర్రిపాలెం గొల్లపాలెం, గుడివాడ మట్టవానిపాలెం రోడ్లు ఎవరు చేశారన్నారు. అలాగే అంబెర్ పురం ఆర్‌ఆర్ పేట, దోమనపల్లి కంటిపల్లి రోడ్లు ఎవరు నిర్మించారు. తెలుగుదేశం నాయకుల క్వారీలు లారీలు వలన రోడ్లు దుమ్మురేగేయవని ఆ దుమ్మును తాము అరికట్టి రోడ్లు నిర్మిస్తున్నామని ధర్మశ్రీ చెప్పారు. ప్రజల నుంచి నేరుగా గెలవలేక అడ్డదారిలో మంత్రి పదవి చేపట్టి ఏం ఉద్ధరించావని లోకేషన్ ప్రశ్నించారు. పంచాయతీరాజ్ మంత్రిగా ఏం సాధించావని ప్రశ్నించారు. మరో ప్రక్క దేశం కింద స్థాయి తిమింగలాలు కూడా తాము చేసింది మర్చిపోయి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. చోడవరం నియోజవర్గ దేశం ఇన్‌చార్జి భత్తూలు తాతయ్య బాబు ఎంపీపీ ఉన్నప్పుడు ఏం చేశారో మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. ఊరురా మీ దౌర్జన్యాలు, మీరు చేసిన అక్రమాలు మర్చిపోయారా అంటూ పరిశీలించారు. నీరు చెరువు పేరుతో ఏం చేశారో తెలియదా అంటూ ప్రశించారు. వ్యక్తిగత దోషములు మానకపోతే చేసినవన్నీ బయటికి వస్తాయని హెచ్చరించారు. ఇక ఊరు వాడాలని జనసేన రాజు ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు అన్నారు. పవన్ కళ్యాణ్‌కు కత్తిడోలు బహుమతిగా ఇచ్చి వెన్నుపోటు రాజకీయం వాయింపు రాజకీయం చేస్తారన్నారు. ఈయన ఎప్పుడైనా ప్రజా సమస్యల గురించి పట్టించుకున్నారా నేడు సీట్లు కోసం పోటీ పడుతూ నాయకులు వద్ద ప్రతిష్ట పెంచుకునేందుకు లేనిపోని దూషణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటివరకు చోడవరం ఎవరూ తేనంతగా జలజీవన్ మిషన్ కింద పెద్ద మొత్తంలో నిధులు రప్పించి ఇంటింటికి తాగునీరు అందించామని చెప్పారు. గోవాడ ఫ్యాక్టరీలో ఇనుప ముక్కలు కూడా అమ్ముకోవడానికి సిద్ధపడిన ఈ నాయకులు నీతి వాక్యాలు చెప్పడం దెయ్యాల వేదాలు వల్లినట్టేనని వ్యాఖ్యానించారు. ఆనాడు లక్షల ఎకరాలకు వైఎస్ఆర్ సుజల స్రవంతి ద్వారా సాగునీరు అందించాలని భావించామని, అయితే తెలుగుదేశం వచ్చాక దానిని ఎన్టీఆర్ సుజల స్రవంతిగా పేరు మార్చి మొక్కలు చేశారన్నారు. దానిని మరల జగ్జీవన్ రామ్తిగా మార్పు చేసి 8 లక్షల ఎకరాలకు స్వామి అందించేందుకు ప్రత్యేక ఏజెన్సీ ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇన్ని చేసిన ఏమి చేయలేదు అనడం హాస్యాస్పదమని విమర్శించారు. మరల రాష్ట్రంలో తమ ప్రభుత్వమే వస్తాదని మరింత అభివృద్ధి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, ముఖ్యంగా చోడవరం ఆదర్శప్రాంతంగా తీర్చిదిద్దామని ధర్మసరి వివరించారు. ఈ సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షుడు దొడ్డి వెంకటరమణ, డిసిఎంఎస్ చైర్మన్ పళ్ళ నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, గొర్లి చలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శెట్టిపాలెంలో వాలంటీర్లకు వందనం

గొలుగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



పప్పుశెట్టిపాలెం పంచాయితీలో సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు పాల్గొని గ్రామ వాలంటీర్లను సత్కరించారు. సచివాలయ పరిధిలో సేవా వజ్రం, సేవ రత్నంలతో పాటు మిగతా మంది వాలంటీర్లకు 10000 చొప్పున అందజేస్తూ శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళుతూ మంచి సేవలు అందించిన వారికి సేవ పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయితీ నుండి మేము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘురాం, వీఆర్వో అప్పారావు, సచివాలయ సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

## పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం ప్రణాళికాయుతంగా అందించాలి: జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త



జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, తల్లులకు అందించే పౌష్టికాహార సరఫరా ప్రణాళికాయుతంగా జరగాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సోమవారం ఆయన జిల్లాలోని సి.డి.పి.వోలు, పి.హెచ్.సి.ల డాక్టర్లు, మండల విద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పౌష్టికాహారంతో పాటు పళ్లు పాలు తృణధాన్యాలను ఎక్కువగా వాడేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు, సచివాలయాలు, అంగన్ వాడీ కేంద్రాల పరిధిలో రక్తహీనత గలవారిని గుర్తించి తగిన పౌష్టికాహారం, మందులు వాడేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను గూర్చి అరగన్వాడీ కేంద్రాలు, మండలాలు, పాఠశాలల వారిగా బాలలలో ఇంకా గర్భిణులలో గుర్తించిన అనారోగ్యాలు, రక్తహీనతల గురించి సమీక్షించారు. కొన్ని మండలాలు, ప్రాంతాలలో తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించి తగిన విధంగా పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో కొంతమందికి మాత్రమే రక్తహీనత కలగడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పూర్తి అవగాహన కలిగించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఏ.హేమంత్, జిల్లా విద్యాధికారి మహాలక్ష్మమ్మ, స్త్రీశిశు సంక్షేమాధికారి అనంతలక్ష్మి, జిల్లాలోని సి.డి.పీ.వో.లు, మండల విద్యాధికారులు, పి.హెచ్.సి.ల డాక్టర్లు పాల్గొన్నారు.



## యువజన నాయి బ్రాహ్మణ సేవా సంఘం చారిటబుల్ ట్రస్ట్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి**



8లో

## నేడు సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి రాక



జగదాంబ,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయన నివాసం నుండి ఉదయం10 గంటలకు బయల్దేరి గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 10.20 గంటలకుగన్నవరం ఎయిర్‌పోర్టునుండి బయల్దేరి 10.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో బయల్దేరి విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 11.20 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టునుండి బయల్దేరి 11,25కు విశాఖపట్నం పెందుర్తి చినముషిడివాడలో గల శ్రీశారదాపీఠంకు చేరుకుంటారు. 11.40కి శారదాపీఠం రాజశ్యామల అమ్మవారిని దర్శించు కుంటారు. 12.55కి విశాఖ పట్నం ఎయిర్‌పోర్టుకు చేరకుని 1.50కి 2.20కి సీఎం నివాసానికి చేరకుంటారని అడిషనల్ పిఎ టు సిఎం కె.నాగేశ్వరరెడ్డి తెలిపారు.

## గ్రామ స్వరాజ్యం అనే వాస్తవాన్ని వైసీపీ ప్రభుత్వం పరిపూర్ణం చేసింది

**రూ.4.97కోట్ల నిధులతో చేపట్టిన పనులు ప్రారంభోత్సవాలు -పలువురి వాలంటీర్లకు సత్కారం, పలు అభివృద్ధి పనులు పరిశీలన : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**



8లో

## 100 సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు






6లో

## నేవీ కవాతు అదుర్స్

**పూర్తి దుస్తులతో పాల్గొన్న నేవీ అధికారులు**



8లో

## భీష్మ ఏకాదశి పూజలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్




8లో

## జిల్లాలో 604 జంటలకు రూ.3,57,20,000ల కళ్యాణమస్తు

**జిల్లా కలెక్టరు రవి పట్టాన్‌శెట్టి**



10లో

## జివిఎంసీ అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

**నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



8లో

## జల్లెడ పట్టి సంక్షేమం అందించడం జగనన్న పాలనా లక్ష్యం : ముత్తంశెట్టి





8లో

## నగర కార్పొరేషన్ చైర్మన్‌గా పోతిన శ్రీనివాసరావు నియామకం



6లో

## పలు అభివృద్ధిపనులు.. ప్రారంభోత్సవాలు

**యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, అనకాపల్లి, ఎంపీ సత్యవతమ్మ**



8లో

## పారిశుద్ధ్యం సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయండి

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ**



8లో

## సేవ సైన్యానికి ఎనలేని సలాం : అవంతి



6లో

## ప్రారంభానికి సిద్ధమైన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్..

**ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రత్యేక చొరవతో**



10లో

అవంతి చెప్పాడంటే.. చేస్తాడంతే..

## మాట ఇచ్చాడంటే తప్పడంతే అంటున్న ప్రజలు



6లో

## అర్ధరాత్రి పోలీసుల డెకాయ్ ఆపరేషన్

**విశాఖలో రూ.3 కోట్ల దొంగనోట్లు పట్టివేత -కాకాని నగర్‌లో సోదాలు -ఇద్దరు నిందితులు అరెస్ట్.. మరొకరి కోసం గాలింపు -మీడియా సమావేశంలో డీసీపీ-2 మేక సత్తిబాబు**



10లో

## గ్రామ స్వరాజ్యం అనే వాస్తవాన్ని వైసీపీ ప్రభుత్వం పరిపూర్ణం చేసింది

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

గ్రామ స్వరాజ్యం అనే వాస్తవానికి వైసీపీ ప్రభుత్వం పరిపూర్ణం చేసిందని ప్రజలకు అన్ని విధాలా నాణ్యమైన సేవలు అందించడంలో ప్రాధాన్యత భవనాలు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు.పలువురి వాలంటీర్లకు సత్కారం పలు అభివృద్ధి పనులు పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లో 4.97కోట్ల రూపాయల నిధులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ప్రాధాన్యత భవనాలను సీసీ రోడ్లను ఇంటింటి కుళాయిలు అంగన్వాడీ కేంద్రను ఆయన ప్రారంభించారు. పొడుగుపాలెం గ్రామంలో తొలుత శ్రీ అభయఆంజనేయస్వామి వారిని దర్శించుకుని అనంతరం గ్రామంలో 35లోల రూపాయల జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా ఇంటింటి కుళాయిలు అదనపునీటి అవసరాల నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను 43.60లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని 20.80లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రారంభించారు. చింతపాలెం గ్రామంలో 50లక్షల రూపాయల నిధులతో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా అదనపు నీటి అవసరాల నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్ ను ఏ కోడూరు గ్రామంలో 25లోల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని 23.84లోల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని 20.80లక్షల రుపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (ఆయుష్మన్ ఆరోగ్య మందిర్)ను 1.17కోట్ల రూపాయల నిధులతో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా అదనపు నీటిఅవసరాలు నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. 42లక్షల రూపాయల నిధులతో వారాడ నుండి ఉగ్గినవలస వరకు ఆర్ వై అగ్రహారం మీదుగా తారు రోడ్డు మరమ్మత్తులు పునర్నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వారాడ సంతపాలెం తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తదుపరి 11లోల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ కాలువలు చేతి పంపును 23.94లోల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని 20.80లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పిటల్ రామచంద్రపురం గ్రామంలో 10లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర నూతన భవనాన్ని చిన్నారులచేత ఘనంగా ప్రారంభించారు. 37లోల రూపాయల నిధులతో ఆధునీకరించిన కె కోటపాడు మండల ప్రజా పరిషత్ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు అనంతరం మండలంలోని పలువురు వాలంటీర్లకు డిప్యూటీ ఈసీఓ సర్టిఫికేట్,బ్యాడ్జ్, మెడల్ అందజేసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ అనూరాధ,ఎంపీపీ రెడ్డి,జగన్మోహన్,మండల గ్రామ స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జల్లెడ పట్టి సంక్షేమం అందించడం జగనన్న పాలనా లక్ష్యం అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 98వ వార్డులో బిఆర్‌టియస్ నివాశితులకు పట్టాలు పంపిణీ, వాలంటీర్లుకు సత్కారం కార్యక్రమాలు ఘనంగా జరిగింది. రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు పోయిన మాకు టీడిఆర్,ఇళ్ళు నిర్మాణం చూసుకునేందుకు పట్టాలు ఇప్పించడంలో సంపూర్ణ న్యాయం చేస్తానని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ముత్తంశెట్టి ఇచ్చిన హామీ ప్రకారం మాకు న్యాయం చేసారని సంతోషంతో ముత్తంశెట్టికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పర్యటనలో భాగంగా ఈ నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం పాలనై మీ అభిప్రాయం తెలపమని అడుగగా ప్రజలు గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలుతో దళారీ వ్యవస్థతో నరకం చూసామని వైసీపీ ప్రభుత్వం .జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మావద్దకే ప్రతీ పథకం ప్రతతీ సేవలు అందుతున్నాయని మా వార్డులో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసారని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్న మా భీమిలికి మీరే రావాలని కోరుకుంటున్నామని అన్నారు. అవంతి పాలనకు జై కొట్టడం జరిగింది.అనంతరం ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకి శ్రీకారం చుట్టడానికి ముఖ్య ఉద్దేశం పాదయాత్రలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను ఒక భగవద్గీత బైబిల్ ఖురాన్‌లా భావించి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఎలాంటి ద్వారా వ్యవస్థ లేకుండా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా గడపగడపకు నేరుగా వాలంటీర్ల ద్వారా అందించడం జరిగిది అలా 99శాతం అందించినా సంతృప్తి చెందని జగనన్న అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ఆ ఒక్క శాతం ఉన్నారేమో వారికి కూడా అందులో ఏ ఒక్కరు పథకం అందని వారు ఉండకూడదు అనే ఆలోచనతో జగనన్నే మా నమ్మకం జగనన్నే మా భవిష్యత్తు అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష అలాగే రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి ఇలా వినూత్న కార్యక్రమాలుకి శ్రీకారం చుట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేసిన సంతృప్తి చెందిన ఆయన ఏకంగా స్థానిక శాసనసభ్యుడు గడపగడపకు పంపి వారికి పథకాలు అందాయా లేదా ఇంకా అందని వారు ఎవరైనా ఉన్నారా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకోవాలని మమ్మల్లి మీ వద్దకు పంపడం జరిగింది. అని ఆయన ఆలోచన నుంచి పుట్టిన ఈ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వలన వాడ వాడలా గ్రామ గ్రామాన పర్యటించి ప్రతీ గడప కు వెళ్ళి మిమ్మల్నీ కలుసుకొని మీ సమస్యలు తెలుసుకుని తద్వారా పరిష్కారం చేయడం జరిగింది. ఈ నాలుగున్నర ఏళ్ళలో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధి క్రింద వేయి కోట్లుకు పైగా వృచ్చిండం జరిగింది. అని గత ప్రభుత్వాలుకి వైసీపీ ప్రభుత్వ పాలనలో గల తేడాలను జై కోట్టి జగనన్ననే మరలా ముఖ్యమంత్రి చూడాలని రావాలని ప్రజలు కోరుకోవడం మా పాలనపై మాకు మరింత నమ్మకంతో పాటు బాధ్యత ను రెట్టింపు చేసిందని ఇదే నియోజకవర్గంలో నన్ను రెండు మార్లు గెలిపించారని మూడో సారి కూడా మీ చల్లని దీవెనలతో రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలపించాలని కోరారు. అనంతరం రోడ్డు విస్తరణలో ఇళ్ళు స్థలాలు కోల్పోయిన 102 మంది నివాశితులకు పట్టాలు అవంతి చేతుల మీదుగా అందించి ప్రాసేస్ టెక్నికల్ సమస్య వలన పెండింగ్ ఉన్న మిగిలిన 35మంది నివాశితులకు త్వరలో అందజేయడం జరిగుతుంది అని చెప్పడం జరిగింది. 98వ వార్డు పరిధిలో గల స్వచ్ఛంద సేవా వారధులు అయిన 80మంది వాలంటీర్లు కు సేవా మిత్ర అవార్డులు అవంతి చేతలు మీదుగా అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 98వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసీ అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘ చైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు.మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశం మందిరంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్థాయి సంఘం చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం లో 136అజెండాలతోపాటు 51టేబుల్ అజెండాలుతో కలిపి మొత్తం 187అంశాలు పొందుపరిచారని వీటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించి ఆమోదించారని తెలిపారు రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపు గుత్తలు ఆశీలు వసూలకు సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగానికి సంబందించి పలు ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపుకు రూ. 12.30లక్షలు ప్రజా ఆరోగ్య విభాగానికి సంబందించి పలు వార్డులలో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసేందుకు జెసిబిలతో వ్యర్థాలు తొలగింపు కొరకు రూ. 2.23కోట్లు అలాగే ఇంజనీరింగ విభాగానికి సంబంధించి సుమారు రూ. 47.41కోట్లతో పలు అబివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు. ఈసమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, కార్య దర్శి నల్లనయ్య, ప్రధాన వైద్యాదికరి డాక్టర్ నరేష్ కుమార్ డిసి (ఆర్) ఎస్ శ్రీనివాస్ జోనల్ కమిషనర్లు,కె.కనక మహాలక్ష్మి,విజయ లక్ష్మి, ఎగ్జా మినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్య నిర్వా హక ఇంజ నీర్లు తది తరులు పాల్గొన్నారు.


వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట,
కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/ బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848306312


## యువజన నాయి బ్రాహ్మణ సేవా సంఘం చారిటబుల్ ట్రస్ట్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

యువజన నాయి బ్రాహ్మణ సేవ సంఘం మల్కాపురం జోన్ చారిటబుల్ ట్రస్ట్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.మంగళవారం యువజన నాయి బ్రాహ్మణ సేవా సంఘం మల్కాపురం జోన్ చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేవస్థానం ట్రస్ట బోర్డుల్లో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ధనికులే బాగుపడతారు గానీ పేద మధ్యతరగతి వర్గ ప్రజలు ఇబ్బందులు పాలు అవుతారని ఆయన విమర్శించారు. మీకోరికులు సమస్యలను అన్ని పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత మీ అందరిపై ఉందని తెలిపారు. అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనంద్‌కుమార్‌ని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఏ నియోజకవర్గంలోని చేయనటువంటి అభివృద్ధి పనులను పశ్చిమ నియోజకవర్గంలో మీరు చేయడం మాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈకార్య క్రమంలో వివిధ వార్డు కార్పొరేటర్లు, అధ్యక్షులు ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు సచివాలయ కన్వీనర్లు నాయి బ్రహ్మణ సేవా సంఘం సభ్యులు వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటన సందర్భంగా పారిశుద్ధ్యం సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు మంగళవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరానికి విచ్చేయుచున్న సందర్భంగా ఎన్టీఆర్ జంక్షన్ నుంచి చిన్న ముసిడివాడ శారదా పీఠం వరకు పారిశుద్ధ్య పనులను సుందరీకరణ పనులను అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ తో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పారిశుద్ధ్యం సుందరీకరణ పనులతో పాటు రోడ్ల మరమ్మత్తులు పనులు ఆకర్షణీయమైన మొక్కలతో సెంటర్ మీడియన్ లను ఆకర్షణీయంగాతీర్చిదిద్దాలని వీధి దీపాల నిర్వమణ ఫుట్ ఫాత్ లు పెయింటింగ్ పనులు వెంటనే చేపట్టి పనులను పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. ఈపర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర నరేష్‌కుమార్ పట్టణ ప్రణాళిక అధికారి సురేష్‌కుమార్,ఎస్ ఇ రామమోహన్‌రావు, జోనల్ కమిషనర్ హేమావతి, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం దామోదరరావు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధిపనులు ప్రారంభోత్సవాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



కాజీపాలెం సచివాలయం భవనం 25లక్షలు ధోబికాన 5లోలు పెద్దపాడు గ్రామం నందు సచివాలయం భవనం 25లక్షలు అనకాపల్లి పుడిమడక రోడ్డు నుంచి పెదపాపాడు మీదుగా వేదురపర్తి బ్రిడ్జి వరకు తారురోడ్డు 5.70లక్షలు వైఎస్ఆర్ రైతు బరోసా కేంద్రం భవనం 23.94లక్షలు తిమ్మరాజుపేట సచివాలయం భవనం 43.60లక్షలు ఎర్రవరం స్మశాన వాటిక నందు వాటర్ పైప్ లైన్ బోర్వెల్ 4లక్షలు ఎస్సీ కాలనీ నందు సిసి రోడ్లు డ్రైన్లు 9లక్షలు ఎం జగన్నాధపురం గ్రామం నందు శివాలయ భవనం 25లక్షలు వైయస్సార్ రైతు భరోసా భవనం 23.96లక్షలు వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనం 20.80లక్షలు వ్యాయాలతో నిర్మించిన పలు భవనాలను రోడ్ల ప్రారంభోత్సవం చేశారు. తిమ్మరాజుపేట నాయకులు పెద్దలు ఎమ్మెల్యేకి సాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సచివాలయం భవనం కాంట్రాక్టర్‌కి, ప్రభుత్వం అధికారులకు సాలువాల్లో సత్కరించి జ్ఞాపికలను చేయడమైనది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో అచ్యుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి పూజలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

శ్రీహరిపురం కాలనీలో శ్రీహర హర క్షేత్రం 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం భీష్మ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం ప్రజలందరూ ఆరోగ్యంగా ఆర్థికంగా ఎదగాలని ప్రార్థించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం బుధవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ సీతంపేట ఫీడర్ , 11కేవీపి ఆండ్ టి కాలనీ ఫీడర్లు విద్యుత్ మరమ్మత్తులు , చెట్టు కొమ్మలు ట్రిమింగ్ చేయి నిమిత్తం ఈక్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. సీతంపేట మెయిన్ రోడ్డు విజయహాస్పిటల్ ఏరియా సీతంపేట ఏరియా జీవీకే ప్లాజా రిలయన్స్ పెట్రోల్ బంక్ ఏరియా సత్యం జంక్షన్ ఏరియా నక్కవానిపాలెం ఏరియా,ఎంఆర్‌వో ఆఫీస్ ఏరియా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు వుంటాయని ఈఈ జోన్ 1 విఎస్‌పి సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## విజయవంతమైన యువనేత నారా లోకేష్ ఉత్తరాంధ్ర శంఖారావం యాత్ర

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త




అరాచకపాలనపై సమరశంఖం పూరిస్తూ 10రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్విరామంగా శంఖారావం సాగింది. రోజుకు 3నియోజకవర్గాల్లో సాగిన శంఖారావం సభలు, 10 రోజుల్లో 1225కి.మీ. ప్రయాణించి సభల్లో యువనేత పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అడుగడుగునా యువనేతకు నీరాజనాలు ప్రజానీకం పట్టారు. శంఖారావం సభా ప్రాంగణాల్లో భారీ ఎత్తున యువనేతను కలిసి సమస్యలు వైసిపి బాధిత ప్రజలు చెప్పుకున్నారు. టిడిపి-జనసేన కార్యకర్తల్లో జోష్ లోకేష్ శంఖారావం యాత్రతో నింపారు. మరో రెండునెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. మరో రెండునెలల్లో జరగనున్న ఎన్నికలను ఎదుర్కోవడంపై కేడర్‌కు దిశానిర్దేశం యువనేత చేశారు.

## సినీ నేపథ్యగాయకుడు పాలగుమ్మికి ఘంటసాల ఆత్మీయపురస్కారం

జగదాంబ,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



సినీ నేపథ్యగాయకుడుగా, సంగీత దర్శకు డిగా సేవలందిస్తున్న పాలగుమ్మి రాజగోపాల్‌కు ఘంటసాల స్మారక ఆత్మీయ పురస్కారం రపదానంచేసారు. మలర గాయకుడు ఘంట సాలవర్థంతి సందర్భంగా ఘంటసాల స్పోట్స్ అండ్‌కల్చరల అసోసియేషన్ మంగళవారం సాయంత్రం, డాబాగార్డెన్స్, అల్లూరి విజ్ఞానకేంద్రంలో పాలగుమ్మిరాజగోపాల్‌ను ముఖ్యఅతిథి సినీ నిర్మాత కంచర్లఅచ్యుతరావు ఘనంగా సన్మానించి మాట్లాడారు. సాలూరి రాజేశ్వరరావు వద్ద సహాయకునిగా ఉంటు పలుచిత్రాలకు, ఛ్స్కు వ్రరకర్తగాసేవలందించడమేకాకుండా ఎన్నో సినిమా పాటలు పాడార న్నారు. ఈ సందరళీంగా ఘంటసాల సినీ సంగీత విభావరి జరిగింది. పెమ్మిరాజు రామ్, గంటిఉషా ఆలపించిన జగములనేలే గోపాలుడే,మహమ్మద్‌ఖాన్, సుజాత పాడిన జిల్లాయిలే జిల్లాయి లే,బొమ్మిడిసత్యనారాయణ,సాత్విక పాడిన దొరనిమమ్మపండులాగ, సురేషఖనా ,భాగ్యలక్ష్మిపాడిన మధురాతి మదురం క్రాష్, మాధురిపాడినకనులీవేళ చిలిపిగా నవ్వేఉ వంటి సినీ గీతాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు డా.కె.సుహాసినిఆనంద్ పాడినకలనైనా నివలపే గీతం ప్రత్యక ఆకర్షణగా నిలిచింది. సంస్థ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంఒ పైడా కృష్ణప్రసాద్,ళావేదిక ట్రస్టు అధ్యక్షులునందూరి రామకృష్ణ,వివిధ కళాసంఘాలప్రతినిధులు గంటిమురళీ, కొణతాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణ మండపంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి నాయి బ్రాహ్మణులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి నాయి బ్రాహ్మణులతో ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హాయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయి బ్రాహ్మణులు కొసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని కావున వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాగెలుపుకు సహకరించాలనిఈసందర్భంగా కోరారు.. అనంతరం నాయి బ్రహ్మణలకు వస్తాలు పంపిణీ చేశారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, డైరెక్టర్ నూకరాజు నారాయణమ్మ పెట్టారావు, కె గణపతి, జోనల్ అధ్యక్షులు సెక్రటరీలు బ్రాహ్మణులు సంఘాలు పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాయగడ రైల్వే స్టేషన్ తనిఖీచేసిన డీఆర్ఎం



విశాఖసిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

డివిజనల్ రైల్వే మేనేజర్ సారభ్ ప్రాసాద్ , ఏడీఆర్ఎం(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఇతర సీనియర్ అధికారులతో కలిసి మంగళవారం రాయగడ రైల్వేలో సమగ్ర తనిఖీ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న స్టేషన్ పునరాభివృద్ధి పనులు వివిధ ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు. తనిఖీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సర్క్యులేటింగ్ ప్రాంతాలు. పార్కింగ్ స్థలాలు, స్టేషన్ బిల్డింగ్ మెరుగుదలలను సమగ్రమంగా పరిశీలించారు. తన తనిఖీ సమయంలో డీఆర్ఎం తో వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. భద్రతా ప్రోటోకాల్‌లకు అనుగుణంగా ఉండేలా ప్రయాణీకుల సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం ఈ తనిఖీలు నిర్వహించారని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యకలాపాలు సౌకర్యాల పురోగతిని తనిఖీ చేయడానికి డీఆర్ఎం రాయగడ నుండి విజయనగరం వరకు విండో ట్రైలింగ్ తనిఖీని నిర్వహించారు. సెక్షన్ తనిఖీ సందర్భంగా ఫ్లాట్ ఫారం పొడిగింపు ,ట్రాక్షన్ సబ్‌స్టేషన్ ఫీడర్ తరితర అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేయడానికి డీఆర్ఎం పార్వతీపురం రైల్వే స్టేషన్ తనిఖీ చేశారు.

## ఘనంగా శ్రీరామకృష్ణపరమహంస జయంతి, వృద్ధాశ్రమ 11వ వార్షికోత్సవ వేడుకలు



జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు, వివేకానంద సంస్థ వృద్ధాశ్రమ 11వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ము ఖ్యఅతిధిగా వైఎస్సార్‌సిపి నాయకులు ద్రోణం రాజు శ్రీవత్సవ పాల్గొని రామకృష్ణ పరమహంస చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవ్ మాట్లాడుతూ,కాళీమాతభక్తులు, ఆధునికసమాజంలో సనాతన దర్మాన్ని నిలబెట్టి, స్త్రీలను శక్తిస్వరూపులుగా పూజించిన మహావ్యక్తి శ్రీరామకృష్ణపరమహంస అని కొనియాడారు. అనంతరం శ్రీవాత్సవ అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘసేవకు డు కదిరి అప్పారావును శ్రీవత్సవ, వివేకానంద సంస్థ సభ్యులు ఘనంగాసత్కరించారు. ఈ కార్య క్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ మహిళాప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## నేవీ కవాతు అదుర్స్

### పూర్తి దుస్తులతో పాల్గొన్న నేవీ అధికారులు

విశాఖసిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

భారతీయ నావికాళం ఆధ్వర్యంలో మిలాన్-24 నిర్వహించడం కోసంవ్యాయామం నిర్వహించారు. బుధవారం ఆర్‌కె బీచ్‌రోడ్డులో మిలాన్-24 ఎయిర్ పవర్ డెమోనిస్ట్రేషన్ అండ్ ఇంటర్నేషనల్ సిటీ ప్యారేడ్ రిహాల్సస్ నిర్వహించారు. ముందుగా నేవీ అధికారులు బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన వేదికవద్దకు చేరుకున్నా అనంతరం ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఇన్ చీఫ్ ప్లాగ్ ఆఫీసర్ తోపాటు అధికారులు వేదికపై చేరుకొన్న తరువాత మూడు రంగులతో నీటీ బాంబుని పేల్చిచడంతో రిహాల్సస్ ప్రారంభమైయ్యాయి. విదేశీ నౌకాదళాలకు చెందిన సిబ్బంది కూడా పూర్తి దుస్తులతో రిహార్సల్ ను చేశారు. ఇంటర్నేషనల్ నేవీ అధికారులతోపాటు సుమారు 2 వేల మంది సిబ్బంది పాల్గొన్నారు.ఎయిర్ డెమో సమయంలో భారతదేశం,ఇతర పాల్గొనే దేశాల నుండి కవాతు బ్యాండ్‌లు ప్రేక్షకులను ఉర్రూ తలూగించడంతో గాలి దేశభక్తి సంగీతంతో ప్రతిధ్వనించింది.ఈస్ట్రన్ నేవల్ కమాండ్ కమాండింగ్ ఇన్‌చీఫ్ ప్లాగ్ ఆఫీసర్ ఈ కార్యక్రమాన్ని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,సీ క్యాడెట్ల ప్రదర్శనను కూడా ప్రదర్శించారు.సిటీ పెరేడ్ తోపాటు ఎయిర్ డెమో చివరిగా గురువారం నిర్వహించనున్నారు.







# శంఖారావం లోకేష్ పర్యటన దృశ్యాలు











## నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో విశ్రాంత ఉద్యోగి తాళబత్తుల అప్పలాచారి



విశాఖపట్నం,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీచేసే అవకాశం తనకు కల్పించాలని కోరుతూ కేజీహెచ్ విశ్రాంత అధికారి విశ్వ బ్రహ్మణ సంఘం ప్రతినిధి తాళాబత్తుల అప్ప లాచారి దరఖాస్తు చేశారు. ఈసందర్భంగా విజయవాడ గాంధీభవన్ లో విశ్వబ్రహ్మణ సంఘీయులతో కలిసి తన దరఖాస్తు ను ఉత్తరాంధ్ర ఇంచార్జి ఏఐసీసీ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి రుత్తల శ్రీరామ్‌కు అందజేశారు. అనంతరం అప్పలాచారి మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో అత్యధిక జనాబా గల విశ్వబ్రహ్మణ కులానికి చెందిన తనకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తే శతశాతం విజయం సాధించి తీరుతామ్మన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతూ ప్రజా జీవితంలో నిరంతరం సేవలందిస్తున్న తనకు దక్షిణంలో సీటు కేటాయిస్తే అన్ని వర్గాల మద్దతుతో గెలవడం తధ్యమని స్పష్టం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో కులంతోపాటు ప్రజాసంబంధాలు గల తన అభ్యర్థిత్వంపై ఏఐసీసీ ,పీసీసీ ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చిన సీటు కేటాయించాలని కోరాఉరు. ఈకార్యక్రమంలో తాళాబత్తుల అప్పలచారితో రాష్ట్ర విశ్వకర్మ ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల శ్రీనివాసరావు, డాక్టర్ అవినాష్, విశాఖ జిల్లా విశ్వకర్మ ఉద్యోగ సంఘం కోసూరి విజయభాస్కర్ మునపర్తి చంటిబాబు, ఎన్ఎఫ్ హెచ్ఆర్ కౌన్సిల్ డిప్యూటీ సెక్రటరీ కె ఎం సూర్యసాయి పాల్గొన్నారు.

## ఎరుకుమాంబ ఆలయంలో ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

దొండపర్తి లోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పర్వది వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం తెల్లవారు జుమునుంచి శ్రీ అమ్మవారికి విశేష అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వ హించారు.అమ్మవారిని పూలతో నేత్రపర్వంగా అలం కరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శిం చుకుని విశేష పూజల్లో పాల్గొన్నారు. దొండపర్తి ప్రాంతం భక్తులతో కోలాహలంగా కనిపించింది. కార్పొరేటర్లు లీలావతి గొలగాని వీరారావు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ నీలాపు సర్వేశ్వరరెడ్డి ధర్మకర్తలు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి దాతలు, అర్చకులు శ్రీనివాసరావు, శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆవరనలో ఏర్పాటు చేసిన భక్తి గీతాలాపన, భజన కార్యక్రమాలు అలరించాయి మంగ ళవారం ఉదయం 6నుంచి బుధవారం ఉయదం 6గంటల వరకుఆ ఏకాహం కార్యక్రమం నిర్వహించారు.

## 24న శ్రీ ఆంజనేయస్వామి వారికి మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విశాఖ స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణమార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో ఈనెల 24న శ్రీ స్వామివారికి మన్యుసూక్తహోమం నిర్వహించబడును అని 24 శనివారం పౌర్ణమి నాడు ఉదయం 9గంటల నుంచి మన్యుసూక్త హోమం జరుగును ప్రతి నెల పౌర్ణమినాడు ఈ హోమం నిర్వహిం చబడును ఈ హోమం రుసుము 516/-లు రూపాయలుగాను,ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుఘోష,ఋణబాధ నివారణ గృహదోష శాంతి,కార్యసిద్ధి కలుగునని ఆలయ కార్యాని ర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏఐసీటీఈతో భాగస్వామ్యం చేసుకున్న సర్వీస్‌నౌ



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రముఖ డిజిటల్ వర్క్‌ఫ్లో కంపెనీ సర్వీస్‌నౌ తమ సర్వీస్‌నౌ ఫ్లాట్ ఫారమ్ పై మొదటి సంవత్సరంలో 10వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ని అఖిల భారత సాంకేతిక విద్యామండలి తో మంగళవా రం అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ఈ ఎంఓయూ మూడు సంవత్సరాలులో 25వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేసుకున్న వ్యూహాత్మక భాగస్వా మ్యంలో మొదటి అడుగు అని ప్రతినిధి చెప్పారు. భవష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యా లను అందిస్తూనే ప్రపంచ,కేంద్రీకృత అభ్యాసాన్ని విద్యార్థులకు ఈ భాగస్వామ్యం అందిస్తుందన్నారు. లెర్నింగ్ ప్లాట్ ఫారమ్‌లో సర్వీస్‌నౌ అడ్మినిస్ట్రేటర్ డెవలపర్ కోర్సులను అందుబాటులోకి ద్వారా నిరంతర విద్యా మార్గాన్ని సృష్టిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న ఏఐ సాం కేతికతలకు పరిచయం చేయబడతారు సంభావ్య ఉద్యోగులందరకి అవసరమైన విలువైన పరి జ్ఞానం అందిస్తారని ఇది వేగవంతమైన డిజిటల్ కెరీర్ మార్గాలకు దారితీసే డొమైన్ నిర్దష్ట నైపుణ్యాల ద్వారా సంపూర్ణంగా విద్యార్థులకు అభివృద్ధిని అందించే ఏఐసీటీఈ యొక్క దృష్టికి అనుగుణంగా ఉందన్నారు.

## సిగ్నేచర్ బిగ్‌సేల్ క్యాంపెయిన్ ప్రారంభించిన ఎయిర్‌ఏషియా

జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్‌ఏషియా ప్రయాణికులకోసం ఎప్పటికప్పుడు సరికొత్త రూట్లలో విమానాలు నడుపతోందని ఎయిర్ ఏషియా ఏవియేషన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బోగలింగం తెలిపారు. తాజాగా తన బిగ్ సిగ్నేచర్ సేల్ క్యాంపెయిన్‌ని రూ.0తో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్యాంపెయిన్ ప్రధానంగా భారతదేశంలోని ప్రధాన నగరాల నుంచి కౌలాలంపూర్, బ్యాంకాక్‌లకు ఉంటున్నట్టు చెప్పారు. విశాఖపట్నం, జైపూర్,త్రివేండ్రం, అహ్మదాబాద్ వంటి ప్రదాన నగరాల నుంచి మలేషియా కౌలాంపూర్ వంటి అంతర్జాతీయ నగరాలకు ఎయిర్ ఏషియా ద్వారా ప్రయాణించవచ్చన్నారు. సీటు కోసం ఎలాంటి ఖర్చు లేకుండా ల్నో, గౌహతి ఇతర నగరాల నుంచి నేరుగా వవమానంలో ప్రయాణించవచ్చన్నారు ఈ క్యాంపెయిన్‌లో బుక్ చేసుకున్న సీట్లను సెప్టెంబర్ 1,2024 నుండి జూన్ 18 2025 వరకు ప్రయాణం చేయడానికి ఉపయోగించవచ్చునని, సీట్లను బుక్‌చేసుకోవడానికి ప్రయాణాలను ప్లాన్‌చేసుకోవడానికి ఎయిర్ ఏషియా యాప్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్‌కామ్‌ని సందర్శించాలని కోరారు.

## వైసిపి రాష్ట్ర లీగల్‌సెల్ అధికార ప్రతినిధిగా పాకా సత్యనారాయణ



జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీ రాష్ట్ర లీగల్‌సెల్ అధికార ప్రతినిధిగా స్థానిక న్యాయవాది పాకా సత్య నారాయణను రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి రాష్ట్ర లీగల్‌సెల్ అధ్యక్షుడు మనోహారెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.ఈపదవి ఇచ్చినందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి,లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహారరెడ్డి, ప్రభుత్వ ఛీఫ్‌అడ్వయిజర్,వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి,ఎంపి విజయ సాయిరెడ్డి,నాకు సహకరించిన మూడు జిల్లాల కో ఆర్డినేటర్ జిఎం రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బాజీనా యుడులకు పాకా సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.నన్నునమ్మి ఈ పదవి ఇచ్చినందుకు ఈ పదవికి వన్నెతెస్తానని, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపాం .రాష్ట్రానికి జగన్మోహనరెడ్డి పరిపాలన ఎంతైనా అవసరం ఉందని, సంక్షేమకార్యక్రమాలు, రాజధాని కావాలన్నా రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహనరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఉద్దండం కిడ్నీ భాధితుల విషయంలో చొరతీసుకుని కిడ్నీరీసెర్చ్ సెంటర్ నెలకొల్పి ప్రజల ఆరో గ్యంకోసం ఏడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు,విద్యార్థులకు మంచి విద్యనందిస్తున్న వైఎస్ జగన్మో హనరెడ్డికి రుణపడి ఉంటారని రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి పాకా సత్యనారాయణ పేర్కొన్నారు.

## అందరినీ ఆలోచింపచేసే సుందరం మాస్టర్ 23న విడుదల : హీరో హర్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త




వైవా హర్ష దివ్య శ్రీపాద జంటగా నటించిన సుందరం మాస్టర్ సినిమా ఈనెల 23న ప్రపంచ వ్యప్తంగా విడుదల కానుంది సినిమా ప్రమోషన్ లో భాగంగా చిత్ర హీరో హర్ష మంగళవారం నగరంలో గల ఒక హోటల్ లో మీడియా తో మాట్లాడుతూ సుందరం మాస్టర్ అంరినీ కడుపుబ్బా నవ్విస్తాడు అని పేర్కొ న్నారు. చిత్ర టీజర్ కి ట్రెయిలర్ కి విశేష స్పందన వచ్చింది అన్నారు. తనాఉ పదేళ్ళ క్రితం వై వా షార్ట్ ఫిల్మ్‌తో పరిచయం అయ్యాను అని గుర్తు చేశారు కలలు కంటే ఎవరైనా వెండి తెరపై మెరుస్తారు అన్నారు. హీరో రవితేజ ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎదిగిన హీరో అని కొనియాడారు. ఆయన నిర్మాతగా తీసిన సినిమా ద్వారా హీరోగా పనిచేయడం ఆనందంగా ఉందన్నారు.తన స్నేహితుడు, హీరో సాయి ధరమ్‌తేజ చేతుల మీదుగా చిత్ర టీజర్ మోగా స్థార్ చిరంజీవి చేతుల మీదుగా ట్రెయిలర్ విడుదల కావడం సంతోషంగా ఉంది, గోల్డ్‌న్ మీడియా అధినేత లది గాజువాక అని తెలిపారు ఇందులో గిరిజనుల ఇంగ్లీష్ బాగా మాట్లాడుతారు ఈ చిత్రం అందరినీ ఆలోచింప చేస్తుంది. దర్శకుడు మొత్తం 1100మందినీ ఆడిషన్స్ చేసి 47మంది నటులను ఎంపిక చేశారు ఈ సినిమా తరువాత తాను ఐదు సినిమాలలో హీరో పాత్రలు చేస్తానని కథలు అన్ని సిద్ధంగా ఉన్నాయన్నారు. డైరెక్టర్ కళ్యాణ్ సంతోష్ చిత్రాన్ని చక్కగా తెర కెక్కించారు. హీరో రవితేజ కొత్త వాళ్లని ప్రోత్సహించడం గర్వకారణంగా వుందని అన్నారు. ఈసినిమా కథ విన్నప్పుడు హీట్ గ్యారంటీ అని నమ్మకం కలిగింది అన్నారు. గోల్డ్‌న్ మీడియా బ్యానర పై రూపొందుతొన్న ఈ చిత్రంలో హీరోయిన్ గా దివ్య శ్రీపాద జంటగా కనిపించనున్నారు. ఆర్ టి టీమ్ వర్క్ గోల్డ్‌న్ మీడియా బ్యానర్స్‌పై రూపొందుతున్న ఎంటర ట్రైనర్ సుందరం మాస్టార్ అన్నారు. శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తోన్న ఈ మూవీకి దీపక్ ఎరెగడ సినిమాగ్రఫీ అందించారు.

## కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

డాక్టర వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ని రసాయిన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిజికల్ కెమికల్ ,బయోలాజికల్ సైన్స్ అనే అంశముపై రెండు రోజుల అంతర్జాతీయ సద స్సు ప్రారంభమైంది ఈకార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర ఐ విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, ఏయూ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ జి నాగేశ్వరరావు, ప్రొఫెసర్ విజెరావు జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభమైంది. ఈకార్య క్రమంలో ప్రొఫెసర్ జి నాగేశ్వరరావు, మిస్సో పోరస్ పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్య క్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ఉపయోగమును వివరించారు. ప్రొఫెసర్ విశ్వబంధిత కార్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర పి సురేష్ రసాయన శాస్త్ర విభాగం ఇంచార్జి ఏ వి రమేష్, రసాయన శాస్త్ర అధ్యాపకులు,అక్కడమిక్ కోఆర్డినేటర్ డాక్టర డి శ్రావణ్‌కుమార్,ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర రవిబాబు,ఎన్ ఆర్సి కోఆర్డినేటర్ డా.ఏ ఎల్ రూపవాణి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపి విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నీలి ఉదయ్




విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నీలి ఉదయ్ నియమితుల య్యారు. పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నీలి ఉదయ్ నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ నియకానికి కారణమైన జాతీయ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర అనుబంద విభాగా ఇన్చార్జి విజయసాయిరెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి ప్రాంతీయ ఉప సమన్వయకర్త గుడివాడ అమర్నాధ్ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, 41వ వార్డు అధ్యక్షులు ఎన్ మైకల్ రాజు జిల్లాలోని ఎమ్మెలేయలు నియోజకవర్గం సమన్వయకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియమాకం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో విద్యార్థులందరినీ ఐక్యపరిచి పార్టీ విజయానికి అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పాత్రికేయులపై దాడులు అమానుషం..

### దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి -ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నిరసన



ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభలో ఈ నెల 18వ తేదిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన సంఘటనను ఖండిస్తూ ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం చినగదిలి రూరల్ తహశీల్దార్ శివన్నారాయణకు వినతిపత్రం అందజేశారు. ప్రభు త్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ విధి నిర్వహణలో ఉన్న పాత్రి కయులపై తరచూ జరుగుతున్న దాడులను అరికట్టాలని, పాత్రికే యులపై దాడులు అమానుషమని, కృష్ణ పై దాడి చేసిన సంఘటనను ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించి పత్రిక స్వేచ్ఛను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా పెదగదిలి జంక్షన్ వద్ద నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టుల నిరసనకు స్థానిక తెలుగుదేశం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ నిరసనలో అసోసియేషన్ అధ్యక్షులుకె.కృష్ణపాత్రో, ఉపాధ్యక్షులు కోటా రాంబాబు, ట్రెజరీ పాత్తేరు శ్యామ్‌సుందర్, కమిటీ సభ్యులతో పాటు టీడీపీ నాయకులు బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, తురకపూడి బాలస్వామి పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం ...

జ్ఞానాపురం ,ఫిబ్రవరి 15 , ప్రభాతవార్త

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. రెండు రోజులపాటు ఎఫ్ఎక్స్‌బి ఇండియా సురక్ష (ఎన్‌జిఓ) సంస్థ నిర్వహించిన వైద్య శిబిరంలో వందలాది మంది పాల్గోని వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకున్నారు. ఈ శిబిరాన్ని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయ మాజీ చైర్మన్ కొల్లి సింహాలచం ప్రారంబించారు. ఈ శిబిరాన్ని విజిసిబి సిఎస్ఆర్ మేనేజర్ శ్రీలక్ష్మి, వేదాంత గూడ్స్ కార్గో బెర్త్ ప్రైవేట్ లిమిటెడ్ (విజిసిబి), ఎఫ్ఎక్స్‌బి ఇండియా సురక్ష సంస్థలు సంయుక్తంగా నిర్వహించినట్టు సురక్ష ప్రాజెక్టు మేనేజర్ వై. అశోక్‌కుమార్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు, జనరల్ ఫిజీషియన్,ఆర్థోపెడిక్, పల్మనాలజిస్ట్, డెర్మటాలజిస్ట్‌లతో లపాటు ఇతర వైద్య నిపుణులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. రోగులకు ఉచితంగా మందులను అందించినట్టు అశోక్‌కుమార్ తెలిపారు. అలాగే అనేక మందికి బిపి.ఘగర్, టిబి వంటి రక్త పరీక్షలతో పాటు ఇసిజి నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVER OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.637 of 2017 in OA No.976 of 2016

State Bank of India, Maharanipeta Branch, Visakhapatnam
Versus
Sri. Doddi Appa Rao

To:
(CDR -1) Sri Doddi Appa Rao. S/o Late Samudram, D.No.30-5-38, 2nd Floor, Dabagardens, Visakhapatnam District.

In view of the Recovery Certificate Dt. 16-11-2017 issued in O.A No. 976 of 2016 passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam an amount of **Rs.14,10,561/-** (Rupees Fourteen Lakhs Ten Thousand Five Hundred Sixty One only) along with future interest **@ 10.95%** per annum with monthly rests on the above said amount from 03.11.2016 till the date of payment/realization with costs of is due against you.

You are hereby called upon to deposit the above sum within 15 days of the receipt of the notice failing which the recovery shall made as per rules.

In addition to the sum aforesaid you will be liable to pay, .......

**a)** Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

**b)** All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of this Tribunal at Vissakhapatnam on the 29th November 2022)

(G.Vasudeva Rao)
RECOVERY OFFICER

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)
భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)

ఓ.ఎ. నెం.2017 యొక్క 873 లోని ఆర్.పి.నెం.2018 యొక్క 204

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్ మరియు ఇతరులు

టు
**(సిడిఆర్-1)** మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ రాచూరి కనకరావు, డి.నెం.1-69-17, 2వ ఫ్లోర్, సెక్టార్-3, ఎమ్‌ఐజీ-1, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం.
**(సిడిఆర్-2)** శ్రీ రాచూరి కనకరావు, తండ్రి : వెంకటరావు, మేనేజింగ్ పార్ట్‌నర్ : మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, డి.నెం.4-45-18, ఎస్.ఎఫ్.301, వాల్తేరు, విశాఖపట్నం.
**(సిడిఆర్-3)** శ్రీమతి పాలూరి చైతన్య, తండ్రి : పాలూరి శ్రీనివాసరావు, భర్త : రాచూరి కనకరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, డి.నెం. 4-45-18, ఎస్.ఎఫ్.301, వాల్తేరు, విశాఖపట్నం.
**(సిడిఆర్-4)** శ్రీ పాలూరి జయరాజు, తండ్రి : శ్రీనివాసరావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ చైతన్య ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, డి.నెం. 4-45-18, ఎస్.ఎఫ్.301, వాల్తేరు, విశాఖపట్నం.
**(సిడిఆర్-5)** శ్రీ బుర్రా శ్రీ హరి కృష్ణ కుమార్, తండ్రి : లేటు రాజు, ఇ.నెం.6-5-354/1, డి.నెం.2, ఫేజ్-5, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, వనస్థలిపురం, హయనత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.873/2018లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.3,28,91,780.80** పై (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ఎనభై రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + భవిష్య వడ్డీ @ **13.05%** + ప్యానెల్ వడ్డీ **2%** చొప్పున **తేది:16-10-2017 నుండి** నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 04-03-2024 ఉదయం 10.30 గం॥లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.

ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 24వ రోజు జనవరి 2024న జారీచేయబడినది).

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగారాజు)
రికవరీ ఆఫీసర్

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం జగన్ పాలన
### తోటాడ గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు



మునగపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీడీవో మన్మధ రావు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని తోటాడ జెడ్పి హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిధులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వర్గాలకు ఖరీదైన వైద్యాన్ని చేరువ చేసేందుకు గాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. వివిధ విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, మండల పిహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ టు కార్యక్రమం

యలమంచిలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పిఎన్ఆర్ పేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ టు కార్యక్రమాన్ని ఎంపీపీ బోదుపు గోవింద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోదుపు గోవింద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగన్ అన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు, సేనాపతి రాము, గొన్న బత్తుల శివ, శేఖర్, అడపా అప్పల నాయుడు మొగ్గ గోవింద్ వైఎస్సార్సీపి నాయకులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, నాయకులు కార్యకర్తలు అభిమానులు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

యలమంచిలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో పెన్ జేరువు సమీపంలో సోమవారం రాత్రి యలమంచిలికి చెందిన ఇరిగిల ప్రసాద్ (27) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. టౌన్ ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం ఇరిగిల ప్రసాద్ ఎస్.రాయవరం నుండి ఎలమంచిలి వస్తున్న సమయంలో పెన్ జెరువుసమీపంలో కల్వర్టును ఢీకొనడంతో తీవ్ర గాయాలైన ప్రసాదను యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షల నిమిత్తం పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ప్రసాద్ అన్నయ్య రామ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేత్రపర్వంగా భావనారుషి కళ్యాణం

నక్కపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని సీహెచ్ఎల్‌పురం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం భద్రావతి సమేత భావ నారుషి స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ గ్రామ పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కల్యాణోత్సవానికి ఏర్పాట్లు చేపట్టారు. భద్రావతి సమేత భావనారుషి ఉత్సవమూర్తులకు రాజమహేంద్రవరానికి చెందిన ఆమంచి ఆంజనేయులు గురుస్వామి పూజా కార్యక్రమాలు చేశారు. కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. భావనారుషి గొప్పతనం గురించి వివరిం చారు. ఆ నాడు దేవతలకు సైతం వస్త్రాలను తయారుచేసిన ఘనత మార్కండేయ వంశీయులకే దక్కింద న్నారు. పురాణాల్లో కూడా పద్మశాలీలకు ప్రత్యేక స్థానం వుందన్నారు. అనేకమంది దంపతులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం సుమారు 3వేలమంది భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేద్దాం: రాష్ట్ర వైకాపా నేత వీసం



నక్కపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
మండలంలోని మెరక ప్రాంతంలో ఉన్న గుడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని, ఈ ప్రాంత వ్యవస్థలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రయత్ని ద్దామని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆసుపత్రి వైద్యురాలు ఆసుపత్రికి సంబంధించిన పలు విషయాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చర్చించారు. ఈ సమావేశంలో ఎండిఓ శ్రీనివాసరావు, సర్పంచులు అల్లు పార్వతి, రమణ, కర్రీ రాజబాబు, చెందిన కొండలరావు, తల్లా భార్గవ్, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావుతోపాటు పలువురున్నారు.

## జిల్లాలో 604 జంటలకు రూ.3,57,20,000ల కళ్యాణమస్తు
### జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
జిల్లాలో వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, షాదీ తోఫా క్రింద 604 జంటలకు రూ.3కోట్ల 57 లక్షల 20 వేలు జమ చేసినట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. కలెక్టరు మాట్లాడుతూ కొత్తగా వివాహం చేసుకున్న వారిలో అర్హులైన వారందరూ కళ్యాణమస్తు, షాదీ తోఫా కొరకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో బిసి-ఎకు చెందిన 74 జంటలకు రూ.37 లక్షల 50 వేలు, బిసి-బికి చెందిన 51 జంటలకు రూ.28 లకల 75 వేలు, బిసి-డికు చెందిన 406 జంటలకు రూ.2కోట్ల, 14లక్షల 75 వేలు, బి.సి.ఈకి చెందిన మూడు జంటలకు రూ.3 లక్షలు, ఓసికి చెందిన ఒక జంటకు రూ.1లక్షా 50 వేలు, ఎస్.సి.కి చెందిన 63 జంటలకు రూ.64 లక్షల 90 వేలు, ఎస్.టి.కి చెందిన 6 జంటలకు రూ.6లక్షల 80 వేలు వారి ఖాతాలలో జమచేసినట్లు తెలిపారు. అనకాపల్లి జెడ్.పి.టి.సి. బి.వరాహ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల పేద ప్రజలకు పెద్ద కొడుకుగా వారి ఆర్థిక సమస్యలను తీర్చడమే ధ్యేయంగా సుపరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. అమ్మ ఒడి, పింఛన్లు, ఆసరా మొదలైన కార్యక్రమాలను ప్రవేశపెట్టి అన్ని కుటుంబాలను ఆదుకుంటున్నారని చెప్పారు. పేదలైన ఎస్.సి., ఎస్.టి., బి.సి. కుటుంబాలలోని ఆడపిల్లల పెళ్ళికి ధన సహాయం చేస్తూ ఆదుకుంటున్నారని ఆమె తెలిపారు. అంతకు ముందు తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమాన్ని అందరూ తిలకించారు. తరువాత జిల్లా కలెక్టరు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పి.డి. శచీదేవి, ఎపిడి డైజి, బి.సి. సంక్షేమ శాఖ ఏ.డి.అజయ్‌బాబు, పెద్దసంఖ్యలో మహిళలు, యువజనులు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు



నక్కపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
మండలంలోని అనేక గ్రామాల్లో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భీష్మ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఉపమాక మెరకవీధిలో శ్రీనివాస భజన భక్త సమాజం ఆధ్వర్యంలో 24 గంటల ఏకాహం ప్రారంభించారు. ఈ సందర్భంగా భజన సమాజాల భక్తులు ఆలపించిన భక్తిగీతాలు అలరించాయి. చినదొడ్డిగల్లు, ఉద్దండపురం, వేంపాడు రామాలయాల్లో కూడా భీష్మ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి.

### ఉపమాక క్షేత్రంలో..



ఉపమాక వేంకటేశ్వరస్వామి క్షేత్రంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. కొండపై వున్న స్వామివారి నిజరూపానికి పంచామృతాభిషేకం చేశారు. కింద ఆలయంలో వున్న క్షేత్ర పాలకుడు వేణు గోపాలస్వామి, ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని పుష్ప మాలలు, పట్టు పీతాంబరాలతో అలంకరించారు. అనంతరం ధూప, దీప, నైవేద్య, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. అనేక మంది భక్తులు స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణాచార్యులు కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, రంగాచార్యులు పూజా కార్యక్రమాలు చేశారు.

## పాఠశాల పరిసరాలు, పరిశుభ్రతగా ఉంచాలి

నక్కపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం గొడిచెర్ల పిహెచ్‌సి వైద్యురాలు సుకన్య సమక్షంలో గొడిచెర్ల గ్రామంలో వున్న ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కీర్తి రాజు, ప్రధానోపాధ్యాయులు ఎం. రామప్రకాశరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సుకన్య మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి పిల్లలకు రక్త హీనత లేకుండా చూడాలని అందుకు అవసరమైన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి పిల్లలు అందరికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలో ఎలాంటి ఇబ్బంది వున్న ఆసుపత్రికి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు తప్పకుండా ఉపయోగించుకోవాలని పరిసరాలు పరిశుభ్రత పాటించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గొడిచెర్ల, దోసలపాడు, దొండాడ ఏఎన్ఎమ్ లు చెందిన ప్రసాద్, ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలీసుల డెకాయ్ ఆపరేషన్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త
విశాఖ నగరంలో అర్ధరాత్రి దొంగనోట్ల ముఠా వ్యవహారం గుట్టురట్టు అయ్యింది. పోలీసుల సోదాల్లో సుమారు మూడు కోట్లు విలువైన నకిలీ కరెన్సీ పట్టుబడింది. సోమవారం అర్ధరాత్రి పోలీసుల డెకాయ్ ఆపరేషన్ ద్వారా నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టు చేశారు. మంగళవారం మీడియా సమావేశంలో డీసీపీ-2 మేకా సత్తిబాబు కేసు వివరాలు వెల్లడించారు. భాస్కరరాజుకు అన్నవరంకి చెందిన గన్ని రాజు అనే వ్యక్తితో కొద్ది రోజుల క్రితం పరిచయం ఏర్పడింది. ఫేక్ కరెన్సీ నిజమైన కరమ్సీ అని నమ్మించడం కోసం మొదట అన్నవరం పాన్ షాపులో సిగరెట్లు కొని మార్చి నమ్మించాడు. పూర్తి నమ్మకం కలిగిన తర్వాత మూడు కోట్ల విలువ చేసే నోట్లను 30 లక్షలకు డీల్ కుదుర్చుకున్నారు. ఫేక్ కరెన్సీ మార్చే సమయంలో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు కాకాని నగర్ వద్ద నిఘా వేయడంతో పట్టుబడ్డారు. బ్లాక్ కలర్‌లో ఉన్న ఈ ఫేక్ కరెన్సీ నోట్లు లిక్విడ్‌లో ముంచి తీస్తే ఒరిజినల్ నోట్లుగా మారుతాయన్నారు. ఫేక్ కరెన్సీ నోట్ల కేసులో ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నామన్నారు. మూడో ముద్దాయి గనిరాజు కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయన్నారు. వీరిద్దరి నుండి మూడు కోట్ల రూపాయల ఫేక్ కరెన్సీ, మూడు సెల్‌ఫోన్లు, ఓకార్, వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీరి వెనక ఎవరున్నారు..? ఎవరు చేయిస్తున్నారు.? అనేది గనిరాజుని అదుపులోకి తీసుకున్నాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీసీపీ చెప్పారు. వీరిపై 489 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని చెప్పారు.

## ప్రారంభానికి సిద్ధమైన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్..
### ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రత్యేక చొరవతో..

యలమంచిలి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
యలమంచిలి పట్టణ ప్రజలకు విముక్తి.. గత 15 సం.ల నుండి రైల్వే గేట్‌తో ఇబ్బందులు పడుతున్న యలమంచిలి పట్టణ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే వార్తను ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అందించారు ఎమ్మెల్యే వి.రమణమూర్తిరాజు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఈ ఫ్లైఓవర్ సరిగ్గా 15సం.లు తర్వాత నేడు 22న ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపించి నిధులను కాంట్రాక్టర్‌కు అందించడంలో సఫలం అవడంతో ఈ ఫ్లైఓవర్ పనులను పూర్తి చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా యలమంచిలి ప్రజలు రైల్వే గేట్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణము నుండి విశాఖపట్నం వెళ్లాలన్న విశాఖపట్నం నుండి పట్టణంలోకి రావాలన్న రైల్వే గేట్ వద్ద గంటలకొద్దీ నిరీక్షించవలసిన సమస్య ఏర్పడుతుండేది ఎన్నో మార్లు నాయకులకు అధికారులు దృష్టికి ఫ్లైఓవర్ సమస్యను తీసుకెళ్లి ఎవరూ పరిష్కరించలేదు కానీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఫ్లైఓవర్ ప్రారంభమయ్యేటట్లు చర్యలు చేపట్టారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం వల్ల యలమంచిలి పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చింతకాయల విజయ్‌ను కలిసిన గొనగాల





నక్కపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
మండలంలోని పెద్దదొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గొనగల రామకృష్ణ లోకేష్ శంఖారావం సభ సందర్భంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని విజయ్ సూచించారు. ఆయనతో పాటు రాజేష్‌ని కూడా కలిశారు. ఇది ఇలా ఉండగా కోటవురట్ల జరిగిన శంఖారావం సభకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో యువకులు, మత్స్యకారులు, మహిళలు తరలివెళ్లారు. మాజీ సర్పంచ్ పొడగట్ల పాపారావుతో సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలలో మరిన్ని విజయాలు సాధించాలి : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి
### రాష్ట్ర స్థాయి విజేతలైన ఆడుదాం ఆంధ్ర జట్లను అభినందించిన జేసి.

అనకాపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జిల్లాకు మరిన్ని బహుమతులను సాధించాలని ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో విజయం సాధించిన ఖోఖో, కబడీ జట్లును జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి అభినందించారు. మంగళవారం ఆమె ఛాంబర్‌లో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎల్.వి. రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన తుమ్మపాల-2 ఖోఖోజట్టు, రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం పొందిన కె.సాలపువానిపాలెం కబడి జట్టు జాయింట్ కలెక్టరును కలిశారు. ఈ సందర్భంగా జె.సి. మాట్లాడుతూ మరింత శిక్షణ తీసుకుని జాతీయ జట్టుకు ఎంపికవ్వాలని ప్రోత్సహించారు. డి.ఎల్.డి.వో. రమణ మాట్లాడుతూ డిశంబరు 26 తేదీ నుండి ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర పోటీలలో రాష్ట్ర స్థాయి ఫైనల్‌లో మన జిల్లా జట్టు బాపట్ల జిల్లా జట్టుతో ఓటమి చెంది ద్వితీయ స్థానాన్ని పొంది రూ.3 లక్షల నగదు, పతకం, ధృవపత్రంతో పాటు ట్రోఫీని కైవసం చేసుకుందన్నారు. అలాగే జల్లా కబడీ జట్టు సెమీఫైనల్‌లో చిత్తూరు జిల్లాపై గెలిచి రూ.లక్ష నగదు బహుమతి, పతకం, ధృవపత్రాలతో పాటు ట్రోఫీని సాధించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోచ్ పి.వి.నాగేశ్వరరావు, కబాడీ కోచ్, ఫిజికల్ డైరెక్టర్లు డి.ఎస్.శ్యాంప్రసాద్, సత్యవతి, ఖోఖో జట్టు కెప్టెన్ నవీన్, కబాడీ జట్టు కెప్టెన్ కె.త్రివేణి ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



గాజువాక, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త
గాజువాక 64వ వార్డు గంగవరంలో బీజేపి ఉజ్వల పథకం ద్వారా యాభై మంది మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లను ముఖ్య అతిదిగా పాల్గొన్న కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంగళవారం సీనియర్ నాయకులు గరికినపైడిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన ఉజ్వల పథకం ద్వారా వంట గ్యాస్ లేని పేదలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఎవరికైనా లేకపోతే తమ కార్యాలయంలో సంప్రదిస్తే ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ఏడు వేల రూపాయలు విలువ చేసే వంట గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం పట్ల పలువురు మహిళలు ప్రధాని మోదీకి కేఎన్ఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు గరికిన మాధవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ శంఖరావం సభలకు ప్రజాస్పందన అపూర్వం
### -విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా

గాజువాక, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్నికల శంఖారావ సభలకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని ఇది తెదేపాకు విజయానికి సంకేతం అని విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం గాజువాక పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్ట మధ్యాహ్నం కూడా లోకేష్ బాబు శంఖరావం సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం తెదేపా వెన్నెంటే ప్రజలున్నారనేందుకు నిదర్శనం అని అన్నారు. సభలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంనకు సహకరించిన మీడియా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత పూర్‌లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌కు దాడి చేసిన వైసీపీ దుర్మార్గుల చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మహిళా నాయకురాలు అనంతలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గపు ఇన్‌చార్జ్ వంగలపూడి అనిత నాయకత్వంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో అత్యధికంగా ప్రజలను భాగస్వాములు చేసిన సందర్భంగా ప్రత్యేక ధృవపత్రాలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతుల మీదుగా నియోజకవర్గపు స్థాయిలో ఉన్న నాయకులు అందుకున్న దృశ్యం -నక్కపల్లి,ప్రభాతవార్త

### నారాలోకేష్ ఎన్నికల శంఖరావం సభకు
## విశాఖ జిల్లా ఆర్బీఎస్ అధ్యక్షులు అందుకూరి కిరణ్ కుమార్ శర్మ బృందం సంఘీభావం

గాజువాక, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం లంకావారి మైదానంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల శంకారావం సభకు ఉమ్మడి విశాఖ జిల్లా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ సమన్వయకర్త అందుకూరి కిరణ్ కుమార్ శర్మ నేతృత్వంలో స్థానిక బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, అర్చక పురోహితులు పెద్దఎత్తున పాల్గొని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ శర్మ మాట్లాడుతూ దేశములో మొట్టమొదటిసారిగా బ్రాహ్మణులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుర్తుచేశారు. కానీ ఈ ప్రభుత్వం కార్పొరేషన్‌కు నిధులను కేటాయించకపోగా బ్రాహ్మణ కార్పొరేషన్ ను బీసీ కార్పొరేషన్‌లో కలిపిందని, టీడీపీ అధికారంలోకి రాగానే బ్రాహ్మణ సామాజిక అభివృద్ధి కొరకు సహకరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై లోకేష్ స్పందిస్తూ ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించి, అధిక నిధులను కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అందుకూరి కిరణ్ కుమార్ శర్మ తెలిపారు.

## వై.ఎస్.ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫాతో 83 జంటలకు రూ.78.75 లక్షలు
### జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త
మంచి సంకల్పంతో అడుగులు వేసిన పథకం లబ్దిదారులకు ఉపయోగకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడపిల్లలకు వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వై.ఎస్.ఆర్. షాదీ తోఫాలను తల్లుల బ్యాంకు ఖాతాలో వీడియో కాన్ఫరెన్స్‌లో డిబిటి ద్వారా మంగళవారం ముఖ్యమంత్రి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అక్టోబర్- డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రంలోని అర్హులైన 10,132 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు అయన చెప్పారు. బాల్య వివాహాల నివారణ, పిల్లల చదువులను ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా నుండి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత మాట్లాడుతూ జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న 83 జంటలకు రూ.78.75 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. అందులో నియోజక వర్గాల వారీగా చూసుకుంటే అరకు వ్యాలీ నియోజక వర్గంలో 32 జంటలకు రూ.32.50 లక్షలు, పాడేరు నియోజకవర్గంలో 20 జంటలకు రూ.18.85 లక్షలు, రంపచోడవరం నియోజకవర్గంలో 31 జంటలకు రూ.27.40 లక్షలు జమ చేయడం జరిగింద న్నారు. మహిళలకు 18సం.లు, పురుషలకు 21సం.లు వయసు నిండిన తరువాతనే వివాహం చేయాలనీ కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రతి వివాహితులు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత కావాలని కలెక్టర్ కోరారు. ఇలాంటి నియమాలు వలన బాల్య వివాహాలు నివారించేందుకు అవకాశం ఉండటమే కాకుండా, చదువుపై ఉన్న ప్రాధాన్యత తగ్గకుండా ఉండేందుకు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ పథకాలు ప్రవేశ పెట్టినట్లు కలెక్టర్ వివరించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు వారికి అండగా నిలుస్తూ ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడ పిల్లలకు వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వై.ఎస్.ఆర్. షాదీ తోఫా ద్వారా వారి తల్లుల బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహాన్ని జమ చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. తల్లిదండ్రులకు భారం కాకుండా ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నూతన వధూవరులకు భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. డిఆర్డిఎ పి.డి వి.మురళి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి.జనార్ధన రావు, కళ్యాణమస్తు కో-ఆర్డినేటర్ ఎన్.జగన్మోహన్, పాల్గొన్నారు.

## అల్లూరి కలెక్టర్ విజయ సునీతకి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నర్సింగరావు దంపతుల శుభాకాంక్షలు

పాడేరు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.విజయ సునీతని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు మంగళవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ విజయ సునీతకి పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజవోమ్మంగి మండల విద్యాశాఖాధికారి-1 పోస్ట్‌ను భర్తీ చేయాలి



పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవోమ్మంగి మండలంలో మండల విద్యాశాఖాధికారి-1 వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో రాజవోమ్మంగి మండల విద్యాశాఖాధికారి-1 పోస్ట్ ఖాళీగా ఉందనీ ప్రస్తుతం ఆ మండలంలో ఎం.ఇ.ఓ-1 డిడిఓగా బాధ్యతలు నిర్వహించాలి కాని ఎం.ఇ.ఓ-1 ఖాళీగా ఉండటంతో మండలంలోని సుమారు 84 మంది ఉపాధ్యాయులకుజీతభత్యాలు విడుదలకు చాలా ఇబ్బందులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ఎంఈఓ-1 పోస్టు భర్తీ చేయాలనీ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు జిల్లా సహా అధ్యక్షులు సి.హెచ్. నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి. దేముడు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఇఎంఐ, ఇతర ఫీజులు చెల్లించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి రాజవోమ్మంగి మండల విద్యాశాఖాధికారిని నియమించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. వి.మహేశ్వరరావు జిల్లా సహా అధ్యక్షులు సి.హెచ్.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి.దేముడు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## ఎన్నికల్లో టిడిపి విజయానికి శ్రేణులు సిద్ధం కావాలి

పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లు వెంకట్ రమేష్ నాయుడు సలుగు పంచాయితీ లోలంగి పాడు గ్రామం ఐనాడ పంచాయితీ అలుగురు గ్రామం, చీమలపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ 2024 యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. పాడేరు నియోజకవర్గంలో అన్ని మండలాలు అన్ని పంచాయతీలు గ్రామ గ్రామాల్లో టిడీపీ బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మళ్లీ నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడునీ మనమందరం చూడాలనే ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి 50 కుటుంబాలు టిడిపిలో చేరిన వారికి పార్టీ ఖండువా కప్పి రమేష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉల్లి రామారావు, మాజీ సర్పంచులు మూడవ వెంకటేశ్వర్లు, బాకూరు బాలరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సాగేని బోంజుపడల్, గెమ్మెలి నవరజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివాసరావు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలి
### వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎస్.టీ.సెల్ సంయుక్త కార్యదర్శి కూడా సురేష్‌కుమార్



పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024వ సంవత్సరంలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలలో మరలా విజయ దుందుభి మ్రోగించటం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజక వర్గాలలో క్రియాశీలక కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు జడ్.పీ.టీ.సీలు ఎం.పీ.పీలు ఎం.పీ.టీ.సీలు సర్పంచులు అందరూ ఏకోన్ముఖంగా పనిచేయవలసిన అవసరం ఉందని సురేష్ పిలుపు నిచ్చారు. పార్టీని ఓడించాలనే దుర్బుద్ధితో ప్రతిపక్షాలు పన్నే కుట్రల్ని చిత్తు చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త భుజాన మోయాలని ఆయన అన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో వివరించాలనీ రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్ సూచించారు.

## మారికవలస తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
ఈనెల 21న బుధవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మారికవలస సబ్‌స్టేషన్ నందు గల 11కేవి ఇండస్ట్రియల్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం మారికవలస జం. మారికవలస గ్రామం, బోరవానిపాలెం, మారికవల్స జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ, బోరవానిపాలెం డ్రైవర్స్ కాలనీ, జెకె లేఅవుట్, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.


## శ్రీగంగాదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పీలా, దాడి రత్నాకర్

కశింకోట,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని తాళ్ళపాలెం సంత దరి శ్రీగంగాదేవి అమ్మవారి పండగ మహోత్సవ మంగళవారం ఘనంగా జరిగింది .జి.భీమవరం ,సింగవరం,తాళ్ళపాలెం గ్రామస్తు లు గంగాదేవి అమ్మవారి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ,తెలుగుదేశం నాయకుడు దాడి రత్నాకర్,జనసేన నాయకుడు బుదిరెడ్డి చిన్నా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవ కమిటీ సభ్యులు వీరిని సాధరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాయల మురళి,ఉగ్గిన రమణమూర్తి, పెంటకోట రాము,వేగి గోపికృష్ణ,సిదిరెడ్డి శ్రీను,ద్వారపురెడ్డిసత్తిబాబు,హనుమంతు సత్తిబాబు,నానిబాబు,విజయ్‌బాబు,మజ్జి నిరంజన్‌కుమార్,బుదిరెడ్డి అప్పదు,నైనంశెట్టి రమణారావు,నిమ్మదల సన్యాసినాయుడు,పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలోగల సింహగిరికాలనీలో వెలిసియున్న శ్రీఅభయ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పునఃనిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తలశిల విజయ్‌మోహన్, టీడీపీ వార్డు ఇంచార్జ్ బుదుమూరి గోవింద్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేకుజాము నుండే ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు సీరం ఈశ్వరరావు, అధ్యక్షులు అనుగుపల్లి ఎర్రయ్య, సభ్యులు అనుగుపల్లి ఈశ్వరరావు, విగ్నేశ్వర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఇఓ భర్తీ పట్ల పట్టించుకోని అధికారులు..

### 84 మంది ఉపాధ్యాయులు జీతాల్లో జాప్యం : యుటిఎఫ్ నేతలు పైడిమల్లి, రమణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల విద్యాధికారి.1 కె.తాతబ్బాయిదొర వై.రామవరం మండలానికి బదిలీపై వెళ్ళారు. ఉపాధ్యాయులు జీతాలు, ఆర్థిక వ్యవహారాలను చూసేందుకు రంపచోడవరం యంఇఓని నియమించినా ఆయన చేరలేదు. ఈపరిస్థితుల్లో రాజవొమ్మంగి మండలంలో గల 84 మంది ఉపాద్యాయులు జీతాలు బిల్లులను ట్రెజరీకి పంపడానికి యంఇఓ.1 నియమించడంలో జిల్లావిద్యాదికారిపట్టించుకోలేదని మండల యుటిఎఫ్ అధ్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రదాన కార్యదర్శి పొట్టబోయిన రమణ ఆరోపించారు. ఈనెల 20 తేదీ లోపు ట్రెజరీకి జీతాలు బిల్లులుతో బాటు ఇన్‌కమ్ ట్యాక్స్ వివరాలను కూడా ఇవ్వాలన్నారు. ఈవిషయంపై అల్లూరి జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావును ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా తాను ఇటీవల బదిలీపై రావడం జరిగిందన్నారు. వేరొక యంఇఓని నియమించి జీతాలు సమస్యను వెంటనేపరిష్కరిస్తామని అన్నారు.

## మాతా, శిశు ఆరోగ్యరక్షణకు ప్రత్యేక చర్యలు : సిడిపిఓ ఎల్.దేవమణి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మాతా,శిశు ఆరోగ్యరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి సిడిపిఓ యల్.దేవమణి అన్నారు.రాజవొమ్మంగి ఐసిడియస్‌ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో 84 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు,17 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన బడ్జెట్‌తో వ్యక్తిగత ఆరోగ్యపరిరక్షణకు ఉపయోగపడే చిన్నారులు చేతులు శుభ్రతకు సబ్బులు,పాత్రలు శుభ్రతకు సబ్బులు,పెనాయిల్,నేప్‌కీన్స్,చిన్న పిల్లలు చేయి గోళ్ల చివర ప్రాంతంలో నిర్మూలనకు కత్తెరలు,కత్తెరలు, దువ్వెనలు, చిన్నారులు కూర్చొనే ప్రదేశంలో వేసుకోవడానికి జింఖానాలు, వర్కర్లుకు నాలుగు రిజిష్టర్లును కొనుగోలు చేసిన సామాగ్రి కార్యాలయానికి చేరిందన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు జింఖానాలకు బదులుగా చాపలను ఇస్తామన్నారు. ఒక సంవత్సరానికి నాలుగు విడతలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు బడ్జెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ యల్.దేవమణి, యుడిసి సత్యకుమారి,సూపర్‌వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, చక్రవేణి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు..

## జగనన్న ఆరోగ్యసురక్ష... ప్రతీ ఒక్కరి ఆరోగ్యానికి రక్ష : సర్పంచ్ చీడి శివ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువలో జరిగే ఈకార్యక్రమంలో ప్రతీ ఒక్కరి ఆరోగ్యానికి రక్షగా ఉందని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయతీ సర్పంచ్ చీడి శివ అన్నారు. మంగళవారం దూసరపాము యంపిపి పాఠశాల ఆవరణలోజరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని సర్పంచ్ చీడి శివ ప్రారంభించారు. వైద్యశిబిరానికి వచ్చిన 152 మంది రోగులకు రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ, అడ్డతీగల సిహెచ్‌సి డా. జీవన్ వైద్యపరీక్షలను చేసి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇదేగ్రామానికి చెందినసంధ్య అనే గర్భవతిని హైరిస్క్‌గా గుర్తించి రిఫర్ చేసామని డా.సుష్మ తెలిపారు. 17 మందికి కంటి పరీక్షలను కంటి వైద్యనిపుణులు నానాజీ పరీక్షలను చేసారు .దోమలు వలన వచ్చే వ్యాధులు నివారణకు ప్రతీ ఒక్కరూ దోమతెరలను వినియోగించాలని మలేరియా సబ్‌యూనిట్‌ఆఫీసరు బీడిపల్లి ప్రసాద్ అన్నారు. ఐసిడియస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషక హారస్టాల్‌ను యంపిడిఒ యల్.యాదగిరేశ్వరరావు,ప్రజాప్రతినిధులు చూసారు.పోషకాహార కార్యక్రమాల పై అంగన్వాడీ వర్కర్లు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో యంపిడిఒ ఎల్. యాదగిరేశ్వర రావు,సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ,మండల వైసిపి ఉపాధ్యక్షులు మంతెన నూకరాజు, సొసైటీ మెంబరు కసిరెడ్డి రాజబాబు,కలవలపల్లిరాంబాబు, సిహెచ్‌ఓ పద్మావతి,పల్లాల సోమరాజురెడ్డి,లక్ష్మణ్,దేవి,ఫార్మాసిస్ట్ అప్పలరాజు,ఎ.ఎన్.ఎమ్‌లు సత్యవతి,కృష్ణకుమారి ,హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస సుబ్రమణ్యం,ఆశవర్కర్లు కోనా అమ్మిరా జు,యం .కుమారి,ఆర్.వెల్లియమ్మ,కె.వెల్లయమ్మ,ఎస్.రత్నం, జి.నూకరత్నం, వి.సీత, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకరకరాజు,అంగన్వాడీ వర్కర్లు బలుసు నూకరత్నం, హనుమంతు గద్దమ్మ, మార్తి లక్ష్మీప్రసన్న,అరుణకుమారి, గూడెం లక్ష్మి పాల్గొన్నారు.



## గురుకులంలో ఐదోతరగతి ప్రవేశానికి దరకాస్తులు చేసుకోండి : ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

గురుకులంలో ఐదోతరగతి ప్రవేశానికి ఎస్సీ,ఎస్టీ బిసి, ఒసిలకు చెందిన విద్యార్థులను ఏప్రిల్ 20తేదీ లోపు ఆన్‌లైన్ దరకాస్తు చేసుకోవాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం తెలియజేస్తున్నారు. దరకాస్తు చేసుకునే ఒసి, బిసిలకు చెందినవారు జూన్ ఒకటో తేదీ 2013నం. 2015 జూలై 31 తేదీన జన్మించి ఉండాలన్నారు. ప్రభుత్వం లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నాలుగో తరగతి ఉత్తీర్ణత పొందాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంవత్సర ఆదాయం రూ.1 లక్ష ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో సూచించిన అన్నీ వివరాలతో పూర్తి చేయాలన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంకండి!

### ప్రశాంత ఎన్నికలకు సహకరించడండి -మారుమూల గిరిజనులతో సిఐ, ఎస్ఐ

కొయ్యూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త



చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండటంతోపాటు, రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గిరిజనులంతా తమవంతు సహకారం అందించాలని కొయ్యూరు సిఐ వెంకటరమణ, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ కోరారు. మండలంలోని యు. బీడిపాలెం పంచాయితీ పరిధిలోని మారు మూల గ్రామాలైన రేవులకోట, ఎండకోట, గొదికోట, అలాగే మర్రిపాకల పంచాయితీ పరిధిలోని పుట్టకోట, పిఎల్‌కొత్తూరు గ్రామాలను సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను గిరిజనులను అడిగితెలుసుకున్నారు. ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దగ్గరకాకూడదని హితవు పలికారు. రేవులకోట, పిఎల్‌కొత్తూరు పోలింగ్‌స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐ మాట్లాడుతూ-ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ సహరించాల్సిన అవసరం ఉందన్నారు.గిరిజనగ్రామాల్లోని సమస్యలను సంబంధితశాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తద్వారా వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

## అనారోగ్య విద్యార్థిని పరామర్శించిన ఎటిడబ్ల్యుఓ

కొయ్యూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త



గతకొన్నిరోజులుగా వైరల్‌జర్వం కారణంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకై పాడేరు జనరల్‌ఆసుపత్రిలో జాయినైన మండలంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి కె.ప్రశాంత్‌ను మంగళవారం కొయ్యూరు ఎటుడబ్ల్యుఓ కె.క్రాంతి కుమార్ పరామర్శించారు.విద్యార్థికి అందుతున్న వైద్యచికిత్సను ఆరాతీసారు. అలాగే విద్యార్థి ప్రశాంత్ కుటుంబీకులకు పలుసూచనలు, సలహాలు అందించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎస్.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ సీడింగ్ తప్పనిసరి!

### కేంద్రాలను తనిఖీచేసిన కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి



కొయ్యూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త

మండలంలోని 160 అంగన్వాడికేంద్రాలో ఈ నెలాఖరులోగా పిల్లలు,తల్లులు పూర్తివివరాలు ఆధార్‌సంభంధిత యాప్‌ల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి కోరారు. మంగళవారం మండలంలోని తురబాడగెడ్డ, రొబ్బసింగి,ములగమెట్ట,గోపవరం,మర్రిపాలెం తదితర అంగన్వాడి కేంద్రాలను ఆమె పర్యవేక్షించి తనిఖీలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న పిల్లలు, బాలింతల వివరాలు ఆధార్‌సీడింగ్ నమోదు యాప్ ద్వారా చేసే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తిచేయాలని సిడిపిఓ ఆదేశించారు. అనంతరం కేంద్రాల్లో ఉన్న స్టాక్, పిల్లల హాజరు తదితరవాటిని తనిఖీచేసారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కొండమ్మ పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులుగా గోవర్ధన్‌గిరి

### సన్మానం చేసిన ఎస్టీసెల్ అధ్యక్షురాలు మత్యరాస వెంకటలక్ష్మి

కొయ్యూరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త



వైసిపిరాష్ట్రఎస్టీసెల్ విభాగ రాష్ట్రకార్యదర్శిగా మండలానికి చెందిన మద్దిగోవర్ధన్‌గిరి నియమితులయ్యారు. ఈమేరకు నూతనంగా ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శిగా నియమితులైన ఎం.గోవర్ధనగిరిని వైసిపిఎస్టీసెల్ రాష్ట్రఅధ్యక్షురాలు మత్యరాస వెంకటలక్ష్మి దుశ్వాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా గోవర్ధర్‌గిరి మాట్లాడుతూ-తాను గతంలో పార్టీబలోపేతానికి చేసిన కృషిని గుర్తించి, తనకు తగిన పదవిని ఇచ్చి గౌరవించినందుకు పార్టీఅధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీబలోపేతానికి మరింత కృషిచేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీగెలుపుకు అహర్నిశలు పాటుపడతానని అన్నారు. కార్యక్రమంలో జోన్‌ఇన్‌ఛార్జులు కిముడు శ్రీనివాస్,విశ్వప్రసాద్ నాయుడు, వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రేమెలగంగాధర్ పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోలో గిరిజన ప్రాంతాల్లో

### స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుకు రాష్ట్ర అధ్యక్షులు -కింజరపు అచ్చెంనాయుడు హామీ -ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టోలో గిరిజన ప్రాంతాల్లో స్కిల్ డవలాప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చేర్చాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడును విజ్ఞాప్తి చేసినట్టు టిడిపి విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. మంగళవారం విజయవాడలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడును మర్యాధపూర్వకంగా కలిసినట్టు సుబ్బారావు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడుతో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో గిరిజన ప్రాంతాల్లో స్కిల్‌డవలాప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి గిరిజన యువతీ యువకులకుఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరగా దానికి రాష్ట్ర అధ్యక్షులు స్పందిస్తూ అత్యాధునికమైన ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఏర్పాటు చేసామని టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు సంక్షేమ పథకాలు ఏమైతే ఉన్నాయో మేనిఫెస్టో రూపంలో హామీ ఇవ్వనున్నామని పేర్కొన్నారని విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,పలువురు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆశయ సారథులు వాలంటీర్లు

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



జగనన్న ఆశయ సారధులు వాలంటీర్లు అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి బాగ్యలక్ష్మిఅన్నారు. మంగళవారం పాడేరు శ్రీ మోద కొండమ్మఅమ్మవారి ఆలయం ప్రాంగణంలో మండలంలోని ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అవార్డులతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందించాలన్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్య సాధనకు వాలంటీర్లే సారధులని ఎమ్మెల్యే అన్నారు.గ్రామ వాలంటీర్ల వలన సంక్షేమ పాలన విజయవంతంగా అమలు చేయగలిగామని భాగ్యలక్ష్మి అన్నారు.రహదారులు, కమ్యూనికేషన్ వ్యవస్థ లేని గ్రామాలకు కూడా వాలంటీర్లు వెళ్లి అక్కడ ప్రభుత్వానికి కావలసిన డేటాను సేకరించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి చేరవేయడంతో కీలక భూమిక పోషి ంచిన వారందరికీ ఈసత్కారం చిన్న పాటి గౌరవం అని ఎమ్మెల్యే అన్నారు.వాలంటీర్లు అందిస్తున్న సేవలకు ప్రోత్సాహంగానే సేవా వజ్ర,సేవారత్న,సేవా మిత్ర అవార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్‌మోహన రెడ్డికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.అవార్డులు పొందిన వారందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసారు.గతంలో సేవలందించిన ప్రతీ ఒక్కరికీ అవార్డులు రాని పరిస్థితులు నుంచి నేడు అందరికీ వచ్చే పరిస్థితి తీసుకువచ్చామన్నారు. దానికి వాలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కూడా కృషి చేసారని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా లక్ష్యాలను అదిగ మించి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేసారు.భవిష్యత్‌లో ఇంతకు మించిన సేవలు అందించాలని ఆమె కోరారు.ఆరోగ్య శ్రీ కార్డులుగానీ,ఆధార్ కార్డులు పంపిణీలో పాడేరు ముందంజలో ఉండటం సంతోషదాయకమన్నారు.వాలంటీర్ వ్యవస్థ లేనప్పుడు ప్రస్తుతం ఉన్నప్పుడు అంచనాలు వేసి ప్రభుత్వం సేలను గుర్తించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిడిఓ సాయి నవీన్,పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్నదొర,పంచాయితీ విభాగం అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు,సర్పంచులు వంతాల రాంబాబు,సోమెలి లక్ష్మణరావు,గొల్లూరి నీలకంఠం,వతాల సురేష్‌బాబు,ఎఎంసి డైరెక్టర్ గబ్బాడ రాజారావు,ఎంపిటిసిలు కుంతూరు నరసింహమూర్తి,లకే రామకృష్ణ పాత్రుడు,పిఎసిఎస్ఇ ఛైర్మన్ లకే రమాసత్యవతి,పాడేరు మండల కన్వీనర్ పలాసి కోటేశ్వరరావు,వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి సీదరి మంగ్లన్నదొర,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మినుములు కన్నా పాత్రుడు, లింగమూర్తి,పలాసి రామారావు,కఠారి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

### కులగణన వేగంగా పూర్తి చేయాలి : ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామ సచివాలయాన్ని మంగళవారం యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు ఆకస్మిక తనిఖీచేసారు. రికార్డులను తనిఖీ చేసారు. కులగణన సర్వేని వేగంగా పూర్తి చేయాలని సిబ్బందికి దిశానిర్ధేశం చేసారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌కార్డులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. విధులకు సకాలంలో హాజరు కావాలన్నారు. ప్రజలు నుండి వచ్చే అర్జీలపై సచివాలయ స్థాయి పరిష్కారం అయితే వెంటనే అర్జీదారునికి తెలుపాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సుబ్రమణ్యంకు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## రూ.35లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆడారి



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు మంగళ వారం ఉదయం కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో 60వ లక్షల రూపయాలతో నిర్మించనున్న భవనం శంకుస్థాపన కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వార్డు పరిధి హనుమాన్ సంజీవ్ కాలనీలో 25.83లోల తో కొండవాలు ప్రాంతంలో మెట్ల మర్గానికి సీసీ డ్రైనేజీలు సిసి కాలువలు రహదారులు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన బాలగణపతి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కొద్ది రోజుల్లోనే టిడ్కో ఇల్లలను లబ్దిదారులకు అందించడం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు. మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మిగిలి ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని ఆయన ఈసందర్భంగా ప్రజలకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో అంగరాంప్రసాద్ హరీష్ అంగవర్మ, అనిల్,మల్ల ధనలక్ష్మి హనుమంతురావు గుంత చంద్రరావు సూర్యరావు ఉద్ద భాస్కర్ రావు వైఎస్ ఆర్సీపీ నాయకులు ఆర్పీలు గృహసారధులు,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్ ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించిన కెకె రాజు




విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 24, 26, 43 వార్డులకు సంబందించిన పోలింగ్ బూత్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, పెద్దిశెట్టి ఉషశ్రీ, 26వ వార్డు ఇన్చార్జి పీలా వెంకటలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షురాలు జివి రమణి, జెసిఎస్ నియోజకవర్గం కన్వీనర్ బగాతి విజయ్ జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి 4నెలలుగా అందని రేషన్ బియ్యం

కూనవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



కూనవరం మండలంలోని రేగులపాడు గ్రామంలోని పాఠశాలను సీపీఎం ప్రజా ప్రతినిధులు సందర్శించారు.అనంతరం వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలకు నాలుగు నెలల నుండి మద్యాహ్న భోజనం ప్రభుత్వం బియ్యం ఇవ్వ డం లేదని అన్నారు. ప్రతీ నెల థంబ్ పెట్టించి బియ్యం మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. పాఠ శాల ల్లోని పిల్లలు తమ ఇంటి నుంచి భోజనం తెచ్చుకొని తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పేదల ప్రభుత్వం అని చెప్పే అధికార పార్టీ నాయకులకు గిరిజన ప్రాంత పిల్లలు ఆకలితో ఉంటే కనప డటం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలలో మధ్యాహ్న భోజనం పథకం ఉందనే సంగతి మరచి పోయారా అని ఏద్దేవా చేశారు. ఇప్పటికే అప్పులు తీసుకుని వంట చేసి పెడుతున్నారని అన్నారు.తక్షణమే స్కూల్లకు మిడ్డీమీల్స్‌కు రావాల్సిన బియ్యం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ,తల్లిదండ్రులతో కలిసి సీపీఎం పార్టీగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండలార్యదర్శి పాయం సీతారామయ్య, సర్పంచులు బొగ్గా వెంకమ్మ,నాగమణి,బొగ్గా సుబ్బయ్య,ప్రభాకర్ పాల్గొన్నారు.

## దేశంలో శాంసంగ్ గెలాక్సీ ఎకోసిస్టమ్ విస్తరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ ఈ రోజు గెలాక్సీ బుక్ 4సిరీస్ కోసం ప్రీ-బుకింగ్‌ను ప్రారంభించింది. ఇది గెలాక్సీ బుక్ 4ప్రో 360, గెలాక్సీ బుక్ 4ప్రో గెలాక్సీ బుక్ 4 360 తో అత్యంత తెలివైన పిసి శ్రేణిగా నిలుస్తుంది. గెలాక్సీ బుక్ 4 సిరీస్ నూతన ఇంటెలిజెంట్ ప్రాసెసర్ మరింత స్పష్టమైన ఇంటార్బ్టివ్ డిస్‌ప్లే బలమైన సెక్యూరిటీసిస్టమ్‌తో వస్తుంది అత్యుత్తమ ఉత్పాదకత చలనశీలత ,కనెక్టివిటీని అందించే ఏఐ పీసీల యొక్క నూతన శకాన్ని ప్రారంభించింది.ఈమెరుగుదలలు పూరికరాన్ని మెరుగు పరచడమే కాకుండా మొత్తం శాంసంగ్ గెలాక్సీ పర్యావరణ వ్యవస్థను మెరుగు పరుస్తాయి పిసి విభాగాన్ని అభివృద్ధి చేస్తాయి.ఈరోజు రేపటి కోసం ఏఐ ఆవిష్కరణపై శాంసంగ్ యొక్క దృష్టిని వేగవంతం చేస్తాయి.తదుపరి స్థాయి కనెక్టవిటీ మొబిలిటీ ఉత్పాదకతను తీసుకువస్తూ గెలాక్సీ బుక్ 4సిరీస్ వినియో గదారులు తమ పిసి లు స్మార్ట్‌ఫోన్ లు టాబ్లెట్ ఇతర పరికరాలతో ఎలా అనుసంధానించబడతారో పునర్నిర్వచిస్తూనే నిజంగా కనెక్ట్ చేయబడిన తెలివైన అనుభవాలను అందజేస్తుంది.ఇది మీ స్మార్ట్‌ఫోన్ లేదా టాబ్లెట్‌లోని అనుభవం వలె ఆప్టిమైజ్ చేయబడిన సుపరిచితమైన టచ్ ఆధారిత వినియోగదారు ఇంటర్‌ఫేస్‌తో పూర్తి ఇంటరాక్టివ్‌గా ఉంటుంది.

## కిక్ బాక్సింగ్‌లో గీతం విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఇటీవల దేశ రాజధాని న్యూ ఢిల్లీలో వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ (వాకో) ఆధ్వర్యంలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అష్టా, టి సుభాష్ కిషోర్ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలను సాధించారని క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు విజయకుమార్ తెలిపారు. గీతం ఇంజినీరింగ్ ను అభ్యసిస్తున్న ఈ ఇద్దరు విద్యార్థులు జాతీయ పోటీలలో ప్రతిభ కనబరచడం ద్వారా అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీలకు సహితం అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు. కాగా విద్యార్థుల ప్రతిభను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం గీతం ఇంజనీరింగ్‌ను సహితం ఈ ఇద్దరు విద్యార్థులు జాతీయ పోటీలలో ప్రతిభ కనబరచడం ద్వారా అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీలకు సహితం అర్హత సాధించారని ఆయన పేర్కొన్నారు కాగా విద్యార్థుల ప్రతిభను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయనందసిద్దవట్టం గీతం రిజిస్ట్రార్ డి గుణశేఖరణ్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం గీతం రిజిస్ట్రార్ డి గుణశేఖరన్ అభినందించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అన్ని జిల్లాల్లో విస్తరింపచేయండి



జగదాంబ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అన్ని జిల్లాల్లో విస్తరింపచేసేలా ప్రణాళికతో అడుగులు వేయాలని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం పూర్ణామార్కెట్ ఫ్రూట్ మారెక్కట్‌కు ఆనుకుని ఉన్న జివిఎంసి గణేష్‌పాఠశాల ఆవరణలో స్కౌట్స్ అండ్ గైడ్స్‌జిల్లా నూతన కార్యాలయం ప్రారంభోత్సవంజరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జివిఎంసి అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కులపరిరక్షణ కమిషన్ సభ్యుడు డా.గొండుసీతారాంలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎడిసి వై.శ్రీనివాసరావు రిబ్బన్‌కట్‌చేసి కార్యాలయాన్ని, జ్యోతి ప్రజ్వలనతో పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎడిసి వై.శ్రీనివాసరావు ,డిఇఒ ఎల్.చంద్రకళలు మాట్లాడుతూ విద్యార్థులు ఆకుంఠిత దీక్ష, క్రమశిక్షణకు మారుపేరైన సౌట్స్ అండ్ గైడ్స్‌లో తర్ఫీదు పొందడం వల్ల ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ శిక్షణ అందించేలా చర్యలు చేపడతామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండుసీతారాం మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఈ స్కౌట్స అండ్ గైడ్స్‌తరీ ్పదు కలిగిఉంటే తప్పారెను ్యవల్‌సకు అవకాశం లేనట్టుగా జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేస్తే అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ శిక్షణ పొందే అవకాశం ఉందన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్కౌట్స అండ్ గైడ్స్ జిల్లా వైస్‌ప్రెసిడెంట్ ఎన్.ప్రకాశరావు, జిల్లాకార్యదర్శి దాసరి వేణుగోపాల్,జిల్లాకమిషనర్ అడల్స్ రిసోర్స్ పర్సన్ ఎస్వీరమణ, జిల్లాకమిషనర్ రోవర్స సిహెచ్.దేశాయ్,జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఎం.హరీష్‌కుమార్‌ప్రతినిధులు త్రినాధరావు ,పి.కిషన్‌కుమార్,లక్ష్మణస్వమి జి.వై.నాయుడు,దయానిధి,ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి బమ్మిడి ఎల్లాజీ

ఆరిలోవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



విశాఖ జిల్లా బీజెపి పార్టీలో ఓబీసీ పార్లమెంట్ సెక్రటరీగా, తూర్పు నియోజకవర్గం సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బమ్మిడి ఎల్లాజీ నోవటెల్ హోటల్‌లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో విశాఖ జిల్లా అధ్యక్షులు సి.హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన కండువ ధరించి పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ విజయకేతనం ఎగురవేయడం కాయమని ఎల్లాజీ తెలిపారు.

వార్త, విశాఖపట్నం, బుధవారం 21 ఫిబ్రవరి 2024

## దేశంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ఉపాధి అవకాశాలు

### బీజేపీ గిరిజన మోర్చా మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుసా పార్వతమ్మ



పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

దేశంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అన్నివర్గాల ప్రజలకు దేశంలో ఉపాధి లభిస్తుందని బీజేపీ గిరిజన మేధావులు రాష్ట్ర కన్వీనర్ కురుసా పార్వతమ్మ అన్నారు. మంగళవారం పాడేరు మండలం గొండెలీ పంచాయితీ లంపలి గ్రామంలో పల్లేకు పోదాం కార్యక్రమంలో ఆమె ఉపాధి కూలీలుతో ఆమె మాట్లాడుతూ ఉపాధిహామి పనిచేస్తున్న వారితో పార్వతమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యతో మంచి భవిష్యత్తు

### అందరికీ అందుబాటులో కళాశాల ఫీజులు -నేటి నుంచి పాలిసెట్ దరఖాస్తుల స్వీకరణ : ఐటిడిఏ పిఒ అభిషేక్



పాడేరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అతి తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో మంచి భవిష్యత్తు పొందే అవకాశం ఒక్క పాలిటెక్నిక్ విద్యతోనే సాధ్యమని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలో పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించిన గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించిన పిఒ అభిషేక్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్, డిగ్రీ తదితర కోర్సులలో ఏమిచేయాలో భవిష్యత్తుకు గ్యారంటీ ఏమిటో తెలీని సందిగ్ధంలో ఉన్న విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సులను ఎంపిక చేసుకోవచ్చని సూచించారు. పాలిటెక్నిక్ కోర్సులు తక్కువ ఖర్చుతో పూర్తీ చేయవచ్చుని, ఫీజు రియంబర్స్మెంట్, వసతి గృహ సదుపాయం కూడా ఉంటాయని వివరించారు. అంతే కాకుండా మూడేళ్ళ కోర్సులో ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు కూడా ఉంటాయన్నారు. తద్వారా కళాశాల ప్లేస్మెంట్ దొరుకుతుందని తక్కువ ఖర్చు, తక్కువ కాలంలో ఉపాధి దొరకటం పాలిటెక్నిక్ విద్య ద్వారానే సాధ్యమని స్పష్టం చేసారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన పిఒ నేటి నుంచి ఏప్రిల్ ఐదవ తేదీ వరకు చేపడుతున్న పోలిసెట్ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27న జరుగుతుందన్నారు. పాలిసెట్ ఉత్తీర్ణులైన వారికి అర్హతల మేరకు పాలిటెక్నిక్ కళాశాలలో తగిన కోర్సుకు ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ విద్యను ఎంచుకోవటం తెలివైన పనిగా పిఒ అభివర్ణించారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారికి వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. గత ఏడాది వివిధ ప్లేస్ మెంట్ సంస్థల సహకారంతో పాలిటెక్నిక్ పూర్తి చేసిన వివిధ విద్యా సంవత్సరాలకు చెందిన ఐదు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని గుర్తు చేశారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సలీం భాషా, పాడేరు పాలిటెక్నిక్ కళాశాల బోధకులు ఎస్. శాంతర్ రావు, ఎం.మల్లేశ్వర రావు, పి.గిరీష్, పి.మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## 23న జాబ్ మేళా

మాధవధార, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

విశాఖలోని కంచరపాలెంలో ఉన్న ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 23న శుక్రవారం టివిఎస్ ట్రైనింగ్ సర్వీసెస్ వారితో ఉద్యోగం మేళా నిర్వహించనున్నామని ఆ సంస్థ జిల్లా అధికారి సాయి కృష్ణ చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9.30గం.కు టివిఎస్ ట్రైనింగ్, సర్వీసెస్ కంపెనీలో 100 పోస్టుల భర్తీ నిమిత్తం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామన్నారు. ఎంపికైన అభ్యర్థులు విశాఖతో పాటు అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడలలో ఉద్యోగం చేయవలసి ఉంటుంది. ఏదైనా డిగ్రీ చదివి వున్న నిరుద్యోగ యువతి యువకులంతా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.25వేలు అని తెలిపారు. 27 ఏళ్ల లోపు వయస్సున్న యువత హాజరు కావచ్చని, మరిన్ని వివరాలకు 9292553352 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని కృష్ణ చైతన్య తెలిపారు.

## సీతం కళాశాలలో మెయిల్ ప్రాంగణ నియామకాలు




మాధవధార, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ గత రెండు రోజులుగా ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఇందులో కోర్ ఇంజనీరింగ్ విభాగాలు సివిల్, మెకానికల్ విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి స్క్రీనింగ్ టెస్ట్, టెక్నికల్, ఇంటర్వ్యూలు నిర్వహించి మొత్తం 30 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను మెయిల్ సంస్థ కనస్ట్రక్షన్, హైడ్రో కార్బన్, ఎలక్ట్రిక్ వెహికల్స్ విభాగాలలో నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాలు మెయిల్ సంస మానవ వనరుల శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కె.వి రఘురామిరెడ్డి, సీనియర్ మేనేజర్ ఎ.సుధాకర్ రెడ్డి, అసోసియేట్ మేనేజర్ నీలాంజన్‌పాల్, సీనియర్ ఇంజనీర్ కె.దొరబాబు ఆధ్వర్యంలో జరిగాయి. సత్య విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి స్వయంగా విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసారు. ఆమె మెయిల్ సంస్థ నుండి వచ్చిన ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాల్లో అర్హులైన ప్రతి విద్యార్థి, విద్యార్థినికి ఉద్యోగావకాశాలు రావడం, ఎక్కువ మంది విద్యార్థినులు ఎంపిక అవడం శుభపరిణామంగా పేర్కొన్నారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్‌రావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం లో అందరికి ఉద్యోగ అవకాశాలు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు. సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ కోర్ ఇంజనీరింగ్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని నొక్కివక్కాణించారు. ఈ ప్రాంగణ నియామకాలు వైస్ ప్రిన్సిపాల్స్ టి.దామోదర్ నాయుడు, సి.హెచ్. వెంకట లక్ష్మి, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్స్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రమణీయం శ్రీ లీల మాధవ స్వామి కళ్యాణం.. తరలివచ్చిన భక్తజనం



మాధవధార, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మాధవదారలో వెలసిన సింహాచలం దేవస్థానం ఉప ఆలయాలైన లీలా మాధవస్వామి కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది. మంగళవారం భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామివారిని భక్తులు జల దారుల స్నానమాచరించి అనంతరం దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత మాధవ స్వామి వారి కళ్యాణం సింహాచల దేవస్థానం అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా మేళ తాళాల మధ్య వేదమంత్రాల నడుమ జరిగింది. మాధవస్వామి అర్చకులు సనపల వరాహ నరసింహ, సనపల శ్రీనివాసం, సనపల గోవిందరాజు, సనపల రవీంద్ర పర్యవేక్షణలో స్వామివారి కళ్యాణం జరిగింది. అనంతరం మాధవధార పురవీధుల గుండా స్వాములను ఊరేగించారు. వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణం అత్యంత కమనీయంగా దేవస్థానం అర్చకులు, సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ విజేత ప్రథమ బహుమతి

### విజయనగరం, ద్వితీయ బహుమతి శ్రీకాకుళం కబడ్డీ పోటీలను తిలకిస్తున్న కొణిదెల నాగేంద్రబాబు -విజేతలకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు, ప్రగడ నాగేశ్వరావు

మునగపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని నాగులాపల్లి గ్రామంలో మాజీ ఎంపీ స్వర్గీయ పెతకంశెట్టి అప్పల నరసింహం జయంతిని పురస్కరించుకొని నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్-2024 పేరుతో మూడు రోజులు పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో మొదటి స్థానంలో విజయనగరం, రెండవ స్థానంలో శ్రీకాకుళం జట్టు, మూడు, నాలుగు స్థానాల్లో పశ్చిమగోదావరి, విశాఖపట్నం జట్లు నిలిచాయి. జిల్లాస్థాయి పురుషుల కబాడీ పోటీల్లో గంగవరం జట్టు మొదటి స్థానం, రెండో స్థానంలో అల్లూరి జట్టు విజేతలుగా నిలిచారు. కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన విజేతలకు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు రాష్ట్రస్థాయి మహిళా, జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్, యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్, ధూళి రంగనాయకులు, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ల రాజేష్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, పెతకంశెట్టి రాజునాయుడు, యల్లపు వెంకట భాస్కరరావు, శరగడం యోగి నాగేశ్వరరావు, పోలమరశెట్టి మురళి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రెబల్‌గా గెలుస్తా అరకులో తెదేపా జెండా ఎగరవేస్తా : సివేరి అబ్రహం



హుకుంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గంలో టిడిపి పార్టీ రెబల్ అభ్యర్థిగా గెలిచి అరకు తెదేపా జెండా ఎగర వేస్తానని మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు సివేరి అబ్రహం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గం 6 మండలాల్లో తన వెంట అనేక మంది నాయకులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం తనపై అనేక ఆరోపణలు కొందరు వ్యక్తులు ఓటమి భయంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని కోటి రూపాయలు తీసుకొన్నారని ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. నాతో ఎలక్షన్లో ఎదుర్కోలేక ఎన్నికల్లో ఓటమి పాలు అవుతామని వారి స్వలాభం కోసం ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. డబ్బుల కోసం పని చేస్తే గత కొంత కాలంలో రెండు మూడు కోట్లు ఖర్చు చేసి గ్రామాల్లో తెదేపా అభివృద్ధికి కృషి చేయాల్సిన పని లేదని తెలిపారు. నాకు కోటి రూపాయాలు తీసుకుంటున్నారని ప్రచారం చేసే వ్యక్తికి నేడు కోటి ఇస్తా ఎన్నికల నుంచి తొలగిపోతాడాని ఆయన ప్రశ్నించారు. తెదేపా పార్టీపై అభిమా నంతో నేడు పార్టీ తీసుకొన్న నిర్ణయంతో అరకులో పార్టీ ఓటమి పాలు అవకుండా విజయం సాధించాలనే నేడు రెబల్ అబ్యార్థిగా పోటీకి దిగుతున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కామేశ్వర రావు, సుబ్బారావు, వెంకట్, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై వైకాపా ప్రభుత్వం దాడులు అమానుషం

### పాత్రికేయులపై చేస్తున్న దాడులను బిజెపి ఖండిస్తుంది -రాష్ట్ర హెూం శాఖ మంత్రి ఈ ఘటనపై బాధ్యత వహించాలి : అరకు పార్లమెంట్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకురు శేఖర్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాష్ట్ర వైకాపా ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు చేయడం అమానుషమని ఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణించే మీడియాపై దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని భారతీయ జనతా పార్టీ అరకు పార్లమెంట్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకురు శేఖర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైకాపా నిర్వహించిన సిద్ధం సభలో ఓ పత్రిక ఫోటోగ్రాఫర్‌పై దాడి చేయడం అమానుషమని దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయనన్నారు. మీడియాపై దాడి అంశాన్ని రాష్ట్ర హెూం శాఖ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాలుగు సంవత్సరాల పాలనలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయని రాజ్యాంగంలో ఉన్న స్వేచ్ఛ హక్కులను పత్రిక స్వేచ్ఛను తుంగలో తొక్కే ప్రయత్నాలకు వైకాపా ప్రభుత్వం పూను కోవడం చట్ట విరుద్ధమని రాజ్యాంగబద్ధంగా పాలన సాగాలని ఇటువంటి బెదిరింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడటం సిగ్గుచేటని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉండి అక్రమాలను ఆపుతూ ప్రజలకు మేలు చేకూరే విధంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని వారినే అడ్డుకునే హేయమైన చర్యలు ప్రభుత్వానికి తగదన్నారు. జర్నలిస్టులపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం హెూం శాఖ స్థానిక శాసనసభ్యులు బాధ్యత వహించి బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## శ్రీసత్యనారాయణస్వామివారి వ్రతాలు



నర్సీపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మాఘ శుద్ధ ఏకాదశి సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం శ్రీసత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతములు నిర్వహించారు. ఈ వ్రత పూజా కార్యక్రమంలో భక్తులు విశేషవంగా పాల్గొని స్వామి వారిని దర్శించి వ్రతములలో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు పెరివిల్లి భద్రాచల రామం ఆధ్వర్యంలో జరిగింది.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



నర్సీపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అమలాపురం గ్రామానికి చెందిన భట్టా కృష్ణ లావణ్యకు రూ.4లక్షలు, చెట్టుపల్లికి చెందిన గవిరెడ్డి వెంకటలక్ష్మీకి రూ.లక్ష ఆది కుమారికి రూ.27వేలు, దుగ్గాడ గ్రామానికి చెందిన నల్లబెల్లి సత్యవతి రూ.20వేలు మొత్తం రూ.5.47 లక్షల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇదేనా గిరిజన పిల్లలకు సేవ చేస్తున్న లక్షణం

### విద్యార్థుల ఆరోగ్య బాధ్యత హెచ్.ఎం.లదే -ప్రజలకు నమ్మకం కలిగే విధంగా సేవలు -రూ.5.50లక్షల వ్యయంతో చర్మవ్యాధుల సబ్బులు పంపిణీ -డెత్ ఆడిట్ చేస్తా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరిక



పాడేరు, ఫిబ్రవరి20, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తీవ్రమైన హెచ్చరికలు చేశారు. ఇదేనా గిరిజన పిల్లలకు సేవ చేస్తున్న లక్షణమని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, డిప్యూటీ వార్డెన్ల పని తీసు మార్చుకోవాలని విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని అన్నారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు, గురుకులం ప్రిన్సిపాల్స్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లతో మంగళవారం ఆశ్రమ పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న ఆరోగ్య సేవల, ఇటీవల జరుగుతున్న విద్యార్థుల మరణాలపై మండలాల వారీగా సమీక్షించారు. విద్యార్థులకు జ్వరాలు సోకినా, అనారోగ్య సమస్య వచ్చినా వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల మరణాలపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేసారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మరణిస్తే సంబంధిత ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేసి ప్రభుత్వానికి సరెండరు చేస్తామని పిఓ హెచ్చరించారు. విద్యార్థులు మరిణిస్తే వెంటనే డిడికి సమాచారం అందించాలని స్పష్టం చేసారు. విద్యార్థుల మరణాలపై డెత్ ఆడిట్ చేస్తామన్నారు. ప్రతీ చిన్న విషయానికి పోరాటాలు చేస్తారని విద్యార్థులు మరణాలపై ఎందుకు పోరాటాలు చేయడం లేదని నిలదీశారు. ప్రజలలో గిరిజన విద్యావ్యవస్థపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని అన్నారు. సమాజంలో మనపై నమ్మకం దిగజారి పోతుందన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పటల్ (జిల్లా ఆసుపత్రి, పాడేరు)లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వార్డు ఏర్పాటు చేయాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యార్థినీ విద్యార్థుల ఎక్కడ, ఎప్పుడు, ఎలా, మరిణించారు? వ్యాదులు వచ్చినపుడు అందించిన వైద్య సేవలపై ఆరా తీశారు. విద్యార్థులకు చర్మ వ్యాదుల నివారణకు రూ.5.50 లక్షల వ్యయంతో సబ్బులు పంపిణీ చేసామని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు సందర్శించినపుడు సమస్యలను తన దృష్టికి తీసుకుని రావడం లేదని అన్నారు. కావలసిన వారిని డిప్యూటీ వార్డెన్గా నియమించండని హెచ్.ఎం.లు సిఫారుసులు చేస్తున్నారని అటువంటివి పునరావృతం జరిగితే చర్యలు తీసుకుంటామని పిఓ స్పష్టం చేశారు. ప్రధానోపాధ్యాయుడి ఆదేశాలు, ఉపాధ్యాయులు తప్పకుండా పాటించాలని నిర్లక్ష్యం ప్రదర్శిస్తే తన దృష్టికి తీసుకుని వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ వార్డెన్ల మీద ఉన్న ఉత్సాహం పిల్లల ఆరోగ్యపై లేదన్నారు. అటు వంటి సిఫారసులు చేస్తే సస్పెండ్ చేస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో ప్రధానో పాధ్యాలు సమన్వయం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వైద్యం అందించడానికి విద్యార్థులను తీసుకుని వస్తే వెంటనే ఉప సంచాలకులు, ఎటిడబ్ల్యూ ఓలకు సమాచారం అందించాలని అన్నారు. రెండు రోజులు జ్వరంతో విద్యార్థి బాధపడితే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలని ఆదేశించారు. సికిల్సెల్ ఎనిమియా, మానసిక వ్యాదులు వంటి వ్యాధులతో బాధపడే విద్యార్థుల ఆరోగ్యంపై పేరు పేరునా ఆరా తీశారు. అవసరమైతే హార్ట్ ఆపరేషన్ చేయిస్తామన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించినా బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు సెలవు పెడితే పిఓ అనుమతి తీసుకుని ప్రత్యామ్నాయంగా ఇన్‌చార్జి హెచ్.ఎం.ను నియమించాలని డిడిని ఆదేశించారు. ఉపాధ్యాయులు మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని తీరు మార్చుకోవాలని స్పష్టం చేసారు. ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పట్ల తలిదండ్రులు అసభ్యంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదన్నారు. విద్యార్థుల హాజరు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సరైన సమాదానాలు చెప్పలేదని కొయ్యూరు గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. దేవమూర్తి, హుకుంపేట బాలుర ఆశ్రమ పాఠశాల బాలురు-2 ప్రధానోపాధ్యాయుడు శోభా నాగభూషణంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉపసంచాలకులులను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలకు సంబంధిత ప్రధానోపాధ్యాయులను నోడల్ అధికారులగా నియమిస్తూ సమావేశంలో ఉత్తర్వులు జారీ చేశారు. ఐటిడిఏలో ఏర్పాటు చేసిన హెల్ కాల్ సెంటర్ సేవలను వినియోగించు కోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. హెల్త్ కాల్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉండి అవసరమైన వెంటనే అంబులెన్సు సమకూర్చి ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తారని అన్నారు. 1800 4250 0004 నెంబరు కాల్ చేయాలన్నారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యలు సూచించినపుడు ప్రత్యేకంగా సిక్ రూం ఏర్పాటు చేయాలని ఇళ్లకు పంపించ కూడదన్నారు. తల్లిదండ్రులకు నాటు వైద్యం వాడకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సలీంభాషా, ఎటిడబ్ల్యూఓలు ఎల్.రజని, మల్లిఖార్జున రావు, వెంకట రమణ, క్రాంతి, 11 మండలాల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్, డిప్యూటీ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత :కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున




మాధవధార, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున తెలియజేశారు సోమవారం కలక్టరేట్ వద్ద రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత అవగాహన సమావేశం, వాకథాన్ నిర్వహించడం జరిగింది. కలెక్టర్ డా.ఏ.మల్లి ఖార్జున మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రమాదాలు తగ్గిన్నవని, బ్లాక్ స్పాట్స్ నివారణకు కృషి చేస్తున్నామని, రోడ్ల మరమ్మత్తులు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే చోట స్పీడ్ బ్రేకర్లు అమర్చడం, రోడ్లు వెడల్పు చేయడం, వివిధ పనులను చేస్తున్నామని, అలాగే ఎన్.జి.ఓలు, పోలీసు శాఖ ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తున్నారని, కాబట్టి ప్రజలందరూ కూడా రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రమాదాలలో ప్రణాలను కోల్పోయిన వారందరికీ నివాళులు అర్పిస్తున్నానని ఆయన తెలిపారు. డి.టి.సి రాజరత్నం మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డ్రైవర్లకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, డ్రైవర్లకు వైద్య పరీక్షలు, వాకథాన్ వంటి కార్యక్ర మాలు నిర్వహించామని, ఈ రహదారి భద్రత నిబంధనలను ప్రజలందరూ నిరంతరం పాటించాలని తెలిపారు. అనంతరం రహదారి భద్రతపై ముద్రించిన కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. 9 రహదారి ప్రమాదాలలో మరణించిన వారికి నివాళులు అర్పించడానికి కొవ్వొత్తుల ర్యాలీని, కలెక్టర్ కార్యాలయం నుండి కె.జి.హెచ్ వరకు నిర్వహించారు.

## ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం



నక్కపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

తల్లిని గౌరవించేందుకు మదర్స్ డే ఉన్నట్లుగా మాతృభాషను గౌరవించేందుకు కూడా ఒక రోజు ఉంది. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా మాతృభాష దినోత్సవం జరుపబడుతోంది. దీని వెనుక ఎంతోమంది భాషాభిమానుల త్యాగం ఉంది. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష అందుకే ప్రతీ ఒక్కరు అమ్మను కాపాడుకున్నట్లే మాతృభాషను కూడా కాపాడుకోవాలి తెలుగుదనం నిండిన అమ్మపాటతో చిన్నారి ఏడుపు ఆగుతుంది. తీయని, మధురమైన తెలుగు సంగీతం వ్యాధులను సైతం నివారిస్తుంది. చందమామ రావే పాటపాడితే ఆకలి ఉరకలేసి అన్నం లోపలకు వెళుతుంది. వాడుకలో లేని భాష వెనుకబడిపోతుంది. వాసి తరిగి, వాడి కోల్పోయి, గాడితప్పి క్రమేణా మరుగున పడిపోతుంది. మాతృభాషకు అటువంటి దుస్థితి రాకుండా మనమంతా ప్రతినపూనాలి. తలచుకోవాలేకాని ఎవరైనా ఎన్ని అద్భుతాలైనా సృష్టించగలరు. ఆధునిక సమాచార విప్లవంలోకి ప్రవేశించాం. తెలుగులో ఎటువంటి సమాచారం కావాలన్నా చిటికెలో అందుబాటులోకి తెచ్చే అంతర్జాల విజ్ఞాన సర్వస్వం తెలుగు వికీపీడియా గత కొంతకాలంగా సంచలనం కలిగిస్తుంది. ఉత్సాహం, చొరవ ఉండి కొద్దిమందే అయినా చేయీ చేయీ కలిపితే సాధించగల తెలుగు వికీపీడియా మచ్చుతునక. ఒకదీపం మరెన్నో దీపాలను వెలిగించినట్లు ఒక వ్యక్తి స్థాయిలో రాజుకున్న అభినివేశం లక్షలాది పౌరుల్లో ఉద్యమస్ఫూర్తి రగిలించినప్పుడు సందేహమే లేదు మన మాతృభాష అగ్రగామిగా నిలుస్తుందని చెప్పడానికి. తమిళం చదివినవారికే తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తున్నాయి. అందుకే తెలుగు బోధించే ఉపాధ్యాయులైనా అక్కడ తమిళం నేర్చుకోవాల్సిందే. అదే ఇక్కడ తెలుగు నేర్చినవాళ్ళకు మెరుగైన అవకాశాలు కల్పించే కార్యాచరణ ఎండమావిని తలపిస్తున్నాయి. పద్యప్రబంధాలు, చంపూకావ్యాలు, పామరులకూ అర్థమయ్యే ద్విపదలు, నీతిశతకాలు తెలుగు భాషకు ఆభరణాలు. వాటిని చదివి అందులో ఉండేమాధుర్యాన్ని తెలుసుకోవాలి.

ఒరులేయవి యొనించిన, నరవర యప్రియముతన మనంబునకగు,
తానొరులకవి సేయకునికిని, పరాయణము పరమధర్మ పథములకెల్లన్

ఇతరులు ఏ పనిచేస్తే నువ్వు బాధపడతావో ఆపని ఇతరులకు చేయకుండా ఉండడమే పరమధర్మం. పరమధర్మం ఏది? అని ధృతరాష్ట్రుడు అడిగిన ప్రశ్నకు విదురుడు ఈ పద్యం చెబుతాడు. ఈ పద్యం ఒకటిచాలు. తెలుగు భాషా వ్యక్తిత్వ వికాసం ఎటువంటిదో చెప్పడానికి ఇలాంటి పద్యాలు, శతకాలు, జాతీయాలు, సామెతలు, వాటిలో ఉన్న అంతరార్థాన్ని తెలుసుకుంటే మాతృభాష ఔన్నత్యం అవగతమవుతుంది. ఇప్పుడు ఆంగ్లంలో చదవాల్సి రావడం తప్పనిసరి అయిపోయింది. అంతమాత్రాన మన భవిష్యత్‌ను ఆంగ్లమయం చేసుకోవలసిన అవసరంలేదు. ఏం చదివినా, ఎంతచదివినా మూలాల్ని మరిచిపోకూడదు. నిజమైన విద్య జ్ఞానాన్ని ఇస్తుంది. కానీ ఆంగ్లంలో మాట్లాడడం ఒక్కటే జ్ఞాన స్థాయికి, ఉన్నతికి చిహ్నంగా భావిస్తున్న నేటికాలంలో మనం ఏం కోల్పోతున్నామో తెలుసుకోవాలి. పిల్లలకు శతక పద్యాలను నేర్పించాలి. వాటివలన వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది. మనిషినైజం ఎలా ఉంటుందో తెలియజేస్తూ వాటికి మెరుగులు దిద్దుకోవడం నేర్పిస్తాయి. నలుగురులో ఎలా ఉండాలో నేర్పిస్తాయి. సమాజంలో మంచిచెడులను బేరీజు వేసుకుంటూ తప్పులను సరిదిద్దుతాయి. పరాయిభాషలో మాట్లాడితేనే హెూదా, గౌరవం అనే భ్రాంతి తల్లిదండ్రులులో పోయేలా కృషిచేయాలి. వ్యక్తిగతంగా ప్రతీ తెలుగు వారితో తెలుగులో మాట్లాడితేనే గౌరవసూచకమనే భావన కలగాలి.. కలగజేయాలి.

## జీకేవీధిలో రసవత్తరంగా సాగిన సర్వసభ్య సమావేశం

### జిసిసిలో అక్రమాలు ఐసిడిఎస్‌లో లోపాలపై అధికారులను నిలదీసిన సర్పంచులు, ఎంపీటీసీలు -ప్రజలకు భంగం కలిగితే సహించేది లేదు : ప్రజాప్రతినిధులు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండలంలో జీకేవీది కేంద్రంగా ప్రజా పరిషత్ కార్యాలయం వేదికగా ఎంపీపీ బోయిన కుమారి జడ్పిటిసి కిముడు శివరత్నం అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసవత్తరంగా సాగింది. అధికారులు ప్రజా ప్రతినిధుల మధ్య గందరగోల వాతావరణం నెలకొంది. గిరిజన సహకార సంస్థలో భారీ ఎత్తున అవినీతి జరుగుతుందని సకాలంలో ప్రజలకు అందుబాటులో బియ్యం పప్పు పంచదార ఇతర సరుకులు పంపిణీలో జాప్యం ఎందుకు చేస్తున్నారని జిసిసి సూపరిండెంట్ శ్రీనివాసరావును ప్రశ్నించారు. అలాగే శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న నిర్లక్ష్యాలపై మారుమూల ప్రాంతాలలో నెలకు కనీసం రెండుసార్లు పర్యటించి మారుమూల గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలను పరిశీలించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం సమంజసం కాదని మారుమూల గ్రామాలలో పంపిణీ చేయాల్సిన పాలు గుడ్లు ఇతర సరుకులు పూర్తిస్థాయిలో గ్రామాలకు చేరకుండా గుత్తేదారులు మార్గ మధ్యంలోనే మారుమూల గ్రామాల అంగన్వాడీలకు అప్పగించడంతో గ్రామలకు సరుకులు తరలించేం దుకు సొంత నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి అంగన్వాడీ కార్యకర్తలకు నెలకొందని సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని పూర్తిస్థాయిలో సరుకులు అంగన్వాడి సెంటర్లకు తరలించే బాధ్యతను అధికారులు తీసుకోవాలని నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు ప్రాంతంలో జరుగుతున్న సమస్యలపై ఫిర్యాదు చేస్తామని తక్షణమే మండల స్థాయి అధికారులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు హెచ్చరించారు. గతంలో మారుమూల ప్రాంతాలలో సోలార్ విద్యుత్ పేరిట లక్షల రూపాయల నిధులతో కరెంటు అందించేవారని ప్రస్తుతం విద్యుత్ శాఖ, ప్రభుత్వం చొరవతో మారుమూల గ్రామాలలో విద్యుత్ సదుపాయం అందిస్తున్నారని గతంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్లకు సంబంధించి బ్యాటరీలు ఇతర సామగ్రి గ్రామాలలో కనుమరుగయ్యాయని ఈ అంశంపై సంబంధిత ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు నిర్లక్ష్యంపై కో-ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ ప్రభాకర్ రావు ను ప్రశ్నించారు. తక్షణమే గతంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుచేసిన గ్రామాలలో సందర్శించి బ్యాటరీల మాయం వెనుక ఎవరి హస్తం ఉందో వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా పంచాయితీలలో గ్రామ సచివాలయాలలో నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఇలానే కొనసాగితే మండల అభివృద్ధి సాధ్యపడదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోడికత్తి కేసు విచారణ మరోసారి వాయిదా

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

కోడికత్తి కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. మంగళవారం ఉదయం ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి సెలవులో ఉండడంతో ఎన్ఐఏ ఇన్‌చార్జ్ కోర్టులో ఈ కేసుకు సంబంధించి వాదనలు జరిగాయి. ఈ కేసులో బెయిల్ తర్వాత తొలిసారిగా కోడికత్తి శ్రీను కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు విచారణను ఏప్రిల్ 19కి ఏఏ ఇన్‌చార్జ్ కోర్టు వాయిదా వేసింది. అనంతరం లాయర్ సలీమ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో జగన్ తన వాంగ్మూలం ఇవ్వాలన్నారు. ఈ కేసులో లోతైన విచారణ జరగాలంటూ సీఎం జగన్ హైకోర్టులో వేసిన పిటిషన్‌పై పోరాడతామని చెప్పారు. ఎన్నికలకు ముందే ఈ కేసు క్లోజ్ అయ్యేలా ప్రయత్నం చేస్తామన్నారు. వాంగ్మూలం ఇస్తే ఈ కేసు 90శాతం పూర్తవుతుందన్నారు.

## రాష్ట్రంలో కాపు తెల్లగ బలిజ కులాలను బీసీల్లో చేర్చాలి

### రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్

పాయకరావుపేట ఫిబ్రవరి 20,ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాపు, తెల్లగ, బలిజ కులాలను బీసీల్లో చేర్చాలని రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలగ కులస్తులను బీసీల్లో చేర్చాలని కోరుతూ ఉత్తరాంధ్ర తెలగ సంఘం అధ్యక్షులు పల్లెంట్ల వెంకట రామారావు (పివిఆర్) చేపట్టిన ఉత్తరాంధ్ర తెలగజాతి ఆత్మ గౌరవ పాదయాత్ర మంగళవారం పాయకరావుపేట చేరుకున్న సందర్భంగా రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పివిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఉత్తరాంధ్ర తెలగ సంఘం అధ్యక్షులు పల్లెంట్ల వెంకట రామారావును (పివిఆర్) పుష్ప కిరీటం సహా గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వెహికల్ ఫైనాన్స్ ప్రెసిడెంట్ బొల్లం గణేష్, కాపు సంక్షేమ సంఘం నాయకులు నాగం రామన్న దొర, పడాల సోమన్న దొర, పల్లెల అంజిబాబు సహా నియోజకవర్గ కాపు నాయకులు, మహిళలు పలువురు పాల్గొన్నారు.

## నైతిక విలువలు పెంపొందించేది సాంఘిక శాస్త్రసం ఎంఈఓ చిన్నవాడు, అర్జునుడు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే సాంఘికశాస్త్రం సమున్నతమైనదని ఎంఈఓ చిన్నవాడు, అర్జునుడు అన్నారు. సంతబొమ్మాళిలో మంగళవారం సాంఘికశాస్త్ర బోధనా డైరీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒక జిల్లా పేరిట మొదటిసారిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్, శ్రీకాకుళం శాఖ రూపొందడం శుభపరిణామం అన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కరిమి రాజేశ్వరరావులు మాట్లాడుతూ సాంఘికశాస్త్ర సిలబస్ భారం తగ్గించాలని, లేనట్లయితే ప్రతి పాఠశాలకు కనీసం ఇద్దరేసి ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియెట్‌లో ఆర్ట్స్ గ్రూప్‌లు కొనసాగించాలని వారు కోరారు. ప్రతి పాఠశాలలో సాంఘికశాస్త్ర ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.వచ్చే డిఎస్‌సిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.కామరాజు,ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.భానుమూర్తి,సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ నాయకులు బాడాన రాజు, కె.రాజేశ్వరరావు, టి.చందనరావు, జి.శ్రీనివాసరావు, సామ సంజీవరావు, ఎస్.రామారావు,జనార్ధనరావు, విష్ణు, అరుణకుమారి, మీన, సుజాత, శివజ్యోతి, ఎం.శ్రీనివాసరావు, నూకరాజు పాల్గొన్నారు.

## ఘనంగా గోదావరి పోలమ్మఆలయ వార్షికోత్సవం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా పిలవబడే శ్రీగోదావరి పోలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు వేకువజాము నుంచే అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. భక్తులు పసుపు నీళ్ల ముర్రాటలతో అమ్మవారిని శాంతి పూజలు నిర్వహించి మొక్కలు,ముడుపులు చెల్లించుకున్నారు.అమ్మవారికి పంచామృత అభిషేకాలు,నారికేళ అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం కోసం సంతబొమ్మాళి పంచాయతీ పరిసర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా సంతబొమ్మాళి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, యువత సేవలు అందించారు. ఈ ఉత్సవాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సతి సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారిని మహిళా భక్తులు మహాహారతి సమర్పించారు. అనంతరం భజన కార్యక్రమం జరిగింది.

## విద్యార్థినులతో అసభ్య ప్రవర్తనపై తక్షణ నివేదిక అందించండి

### రాష్ట్రష బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ఆముదాలవలస, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పట్టణంలోని సెయింట్‌ఆన్ పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించారని వివిధ పత్రికల్లో వచ్చిన కథనంపై సుమోటాగా తీసుకుని తక్షణ నివేదిక అందించాలని జిల్లా విద్యాశాఖ, పోలీస్‌శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ ఈ నివేదికలో వెల్లడించిన అంశాలు ఆధారంగా ఉపాధ్యాయుడిపైన,యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు స్కూల్ గుర్తింపు రద్దు చేసేందుకు ప్రభుత్వానికి సిఫార్సులు చేయ నున్నట్లు సీతారాం తెలిపారు.నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని సూచించినట్లు చెప్పారు.

## చెట్లతాండ్రలో ఘనంగా భీష్మఏకాదశి పండుగ



### అరటి గెలలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని చెట్లతాండ్ర గ్రామంలో అరటి గెలలు పండగ బుధవారం కన్నుల పండుగగా జరిగింది. శ్రీపరవస్తు అయ్యవారు ఆలయం లక్ష్మీనరసింహస్వామి వద్ద అరటిగెలలు పండగ రెండు రోజుల పాటు జరుగుతుంది. ఏటా భక్తులు అయ్యవారికి అరటి గెలలు కట్టి వారి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది.



స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఆలయం చుట్టూ కర్రలతో పందిరి వేసి భక్తులు తెచ్చే అరటి గెలలు ఆ పందిరికి వేలాడదీయిస్తారు. ఈ ఉత్సవాలకు మండలం నలుమూలల నుంచి కాకుండా టెక్కలి,కోటబొమ్మాళి,నందిగాం, పలాస, నరసన్నపేట, పాతపట్నం,శ్రీకాకుళం తదితర మండలాలకు చెందిన లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి వారి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఒడిషా రాష్ట్రం నుంచి కూడా భక్తులు ఈ ఉత్సవాలకు తరలి రావడం విశేషం, ఈ పండగలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సతి సమేతంగా వచ్చి పరవస్తు అయ్యవారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు మహాఅన్నసమారాధన ఏర్పాటు చేశారు. అలాగే చొక్కరాపుపేటలో శ్రీదాస వేణుగోపాలస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు ఉమామహేశ్వర దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా సత్సంగ కార్యక్రమం జరిగింది. చెట్లతాండ్ర ఉత్సవాల సందర్భంగా రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఎన్జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్జీఓ హోం నుంచి జ్యోతిరావు పూలే పార్కు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పురుషోత్తంనాయుడు, హనుమంతు సాయిరాం, దల్లా శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ 11వ పీఆర్సీ సమయంలో పెరిగిన ధరలను బట్టి 2019 జూలైలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు అందరికీ ఐ.ఆర్. మంజూరు చేశారని, 12వ పీఆర్సీ అమలయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని ఈ ఏడాది జూలై 1 నుంచి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 2 డీఏలను మంజూరు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగులకు ఇంతవరకు చెల్లించవల్సిన జీపీఎఫ్ సరెండర్ లీవులు, ఏపీజీఎల్ఐ, మెడికల్ బిల్లులతో పాటు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్లను వెంటనే చెల్లించాలన్నారు. డీఏల బకాయిలను ఉద్యోగులకు, పదవీ విరమణ చేసిన వారికి వెంటనే చెల్లించాలన్నారు. 2004కు ముందు రిక్రూటైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని, అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులలో నగదు రహిత చికిత్స అమలు చేయాలన్నారు. ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలని, అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ర్యాలీలో సంఘ ప్రతినిధులు బడగల పూర్ణచంద్రరావు, నవీన్, మధు, శశిభూషణరావు, రవీంద్ర, రత్నకుమార్ పాల్గొన్నారు.

## కుంటిభద్ర సామిల్లులో వ్యక్తి ఆత్మహత్య

కొత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని కుంటిభద్ర గ్రామంలో గల శ్రీజగదీశ్వర టింబర్ మిల్లు (సామిల్లు)లో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నట్లు కొత్తూరు స్టేషన్ వర్గాలు తెలిపాయి. స్థానిక పోలీసులు కథనం ప్రకారం సోంపేట మండలం పాలవలస గ్రామానికి చెందిన తామాడ ఢిల్లీరావు కుమారుడు భోగినాథం (51) ఈ నెల 1వ తేదీన జీవనోపాధి నిమిత్తం సామిల్లులో మేస్త్రిగా చేరాడు. అయితే మృతుడు భార్య హేమావతి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన భర్తకు ఆయాసం, మానసిక ఒత్తిడికి గురై ఇబ్బంది పడుతూ చనిపోవాలనే ఆలోచనతో తాను ఉంటున్న గదిలో కర్ర దూలానికి తువ్వాలు కట్టి మెడకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు తెలిపింది. ఇదిలా ఉండగా మృతుడు భార్య హేమావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జ్ హిరమండలం ఎస్సై నారాయణస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచాయతీదారుల సమక్షంలో శవపంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఉత్తమ వలంటీర్లుకు పురస్కారాలు ప్రధానం



కంచిలి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కంచిలి ఎఎంసి మార్కెట్ కమిటీ యార్డులో ఉత్తమ వలంటీర్లుకు పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం 'వలంటీర్లుకు వందనం' మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచిలి మండలానికి సంబంధించి మొత్తం 353 వాలంటీర్లకు గాను ఇద్దరికి సేవావజ్ర, 5 మందికి సేవ రత్న, 323 మందికి సేవమిత్ర పురస్కారాలు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ చేతుల మీదుగా సేవ వజ్ర, సేవరత్న, సేవా మిత్రలకు దుశ్శాలువ, ఒక బ్యాడ్జ్, ఒక మెడల్‌తో సత్కరించబడింది. సేవ వజ్రకు రూ.45 వేలు, సేవరత్నకు రూ.30వేలు, సేవ మిత్రలకు రూ.15వేలు ప్రోత్సాహకం వారి బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా జమ చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో, ఆర్‌బికె ఛైర్మన్ గుమ్మిడి రాందాసు, పిఎసిఎస్ ఛైర్మన్ కంచిలి మండల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, ఇచ్ఛాపురం జెసిఎస్ కన్వీనర్, వార్డు కౌన్సిలర్ సాడి జగన్నాధరెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ప్రత్తి అన్వేష్‌లు పాల్గొన్నారు.

## తాలాడ సచివాలయం ఆకస్మిక తనిఖీ

సంతకవిటి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని తాలాడ సచివాలయంను మండల అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డ్స్‌ని పరిశీలించారు. అలాగే సచివాలయంలో పని చేస్తున్న ప్రతి సహాయకులు సచివాలయం నుండే వారి సేవలను అందించాలనన సూచించారు. అలాగే ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ మరియు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ గూర్చి అడిగి తెలుసుకున్నారు. మరియు వాటిపై ప్రజలకు అవగాహన పర్చాలని సూచించారు. రైతులందరికీ ఈకేవైసీ పక్కాగా చేయాలని అగ్రికల్చర్ అసిస్టెంట్‌కి సూచించారు. అందరూసిఆర్ యాప్ విజిట్స్ పూర్తి చేయాలని సూచించారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌కి ఈబీసీ నేస్తం, అలాగే వైఎస్సార్ చేయూత గూర్చి ఈకెవైసిని పూర్తి చేయాలని సూచించారు. అందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందులో కార్యదర్శి, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీకి సబంధించి న్యూ అప్‌డేట్ ఇవ్వడం జరిగింది. జిఎస్‌డబ్ల్యుఎస్ వాలంటీర్ యాప్‌లో ఎక్కడ తప్పిపోయిన కార్డుల కుటుంబ సభ్యుల డేటా పోర్టల్‌లో అప్‌డేట్ చేయబడింది. ఇప్పుడు వాలంటీర్ కార్డులో అందుబాటులో ఉన్న కుటుంబ వివరాలు ప్రకారం జిఎస్‌డబ్ల్యుఎస్ వాలంటీర్ యాప్‌లో కుటుంబ సభ్యుల డేటాను పొందుతారని సూచించడం జరిగింది.

## ఎస్సీ ఎస్టీ టిఎఫ్ డైరీలను ఆవిష్కరించిన డీఈఓ



వీరఘట్టం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ టిఎఫ్ ఏపీ డైరీలను, క్యాలెండర్లును పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్యాలెండర్‌లో ఉపాధ్యాయులకు సంబంధించిన జీవోలతో పాటు ఎంతో మంచి సమాచారం పొందుపర్చి ఉందని ఆమె అన్నారు. వీటిని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల డీఈఓగా పదోన్నతి పొంది పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీపై వచ్చిన పగడాలమ్మను ఎస్సీ ఎస్టీ టిఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు లేకుండా, ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతన డీఈఓని దుశ్శాలువతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మీడియా కన్వీనర్ అన్ను వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పైల రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, వీరఘట్టం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంపోలు సూర్యనారాయణ, అన్ను ప్రసాదరావు, శైల రవికుమార్, వై.ప్రకాష్‌బాబు పాల్గొన్నారు.

## ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

### పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, వైకాపాకు ఎప్పుడు బుద్ధి చెబుతామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు. మంగళవారం ఎం.రాజపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచేయడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని ఆయన చెబుతూ బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసీపీ నాయకులకు దమ్ముందా? జగన్ సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెబుతుండడమే తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన తప్పుబట్టారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సే జగన్‌కు రాజకీయంగా నేడు చివరి ఛాన్స్ అని జయకృష్ణ అన్నారు. ఓటమి భయంతో బదిలీలంటూ 77 మందిని జగన్ మడతపెట్టారని, మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారని ఆయన ఎద్దేవా చేశారు. రూ.10లు ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి జాడే లేదని, ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలో ఐదేళ్ల విధ్వంసం కనిపిస్తోందని ఆయన అన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని జగన్ నోటి నుంచి వచ్చేవి అన్ని అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్‌కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడదని అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని ఆయన చెబుతూ సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్‌రెడ్డికి లేదన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణీకులను ఇబ్బంది పెట్టి ఆర్‌టిసి స్కూల్ బస్సుల్ని లాక్కుని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్‌రెడ్డి రౌడీగ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్‌తో దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్‌కు 5 కోట్లు ప్రజలకు మధ్య యుద్ధం అని ఆయన అన్నారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్‌ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్నబీమా, అమరావతి, 16లక్షల కోట్లు పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయని ఆయన గుర్తు చేశారు. జగన్‌రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలివేటు, కోడికత్తి సీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకు రావడంతో పాటు జగన్ పేరు చెబితే అధిక ధరలు, పన్నులు, చార్జీల పెంపు, అప్పులు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకు వస్తాయని జయకృష్ణ అన్నారు. విలేకర్ల సమావేశంలో జయకృష్ణతో పాటు రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, అరకు పార్లమెంటరీ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, రౌతు కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ కొత్తవలస జగదీష్, రౌతు చిన్నంనాయుడు,మండల ముఖ్య నాయకులు, కెఎస్ఎస్‌లు, గ్రామ నాయకులు, మహిళలు పెద్దలు ఉన్నారు.

## జనసేన బలోపేతానికి కలసికట్టుగా కృషి చేయండి



### ఉత్తరాంధ్ర జనసేన పార్టీ నాయకులు బీపీనాయుడు

వీరఘట్టం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఉత్తరాంధ్ర జనసేనపార్టీ నాయకులు బిపి నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గిరిజన గ్రామమైన కుంబిడి ఇచ్ఛాపురంలో ఆయన జనసేన... గిరిశానా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మన నియోజకవర్గంకి ఒక బలమైన నేత గిరిజన నేత మాజీ జెడ్పీటీసీ నిమ్మల నిబ్రమ్‌ని సమన్వయకర్తగా నియమించారని కనుక ప్రతి ఒక్కరు జనసేన పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. మన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం పెట్టి ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నారన్న విషయం ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మత్స పుండరీకం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతూ ఎక్కడా ప్రజలకి రక్షణ లేకుండా చేస్తూ బిసి, ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ నిధులు లేకుండా సామాన్య జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.ఈ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని, జనసేన-తెలుగుదేశం పార్టీల పొత్తుల ధర్మంలో భాగంగా ఉమ్మడి అభ్యర్థిని గెలించాలని కోరారు. జనసేన జాని మాట్లాడుతూ ఇప్పుడు జగన్ ప్రభుత్వంని చూసి విద్యార్థుల జీవితం నాశనం అయిపోయిందని ఎక్క డ ఎలాంటి జాబ్ కేలండర్ లేక విద్యార్థులు, నిరుద్యోగులు విసిగిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుంబిడి జనసేన నాయకులు, ప్రజలు స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ జగన్ పథకాలు పేరు పెట్టి ప్రజల సొమ్మును తినే తిమింగలం లాంటివాడని ఖచ్చితంగా ఈ సారి జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థికే తామంతా అండగా నిలుస్తామని అన్నారు. కార్యక్రమంలో వీరఘట్టం మండలం జనసేన టీం నందివాడ పండు, సాయిపవన్, అచ్యుత్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## అమ్మవారి కాలనీలో రహదారులు లేక నానా ఇబ్బందులు



రాజాం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారు కాలనీ ఏడవ లైన్‌లో సత్యసాయిబాబా గుడి ఎదురుగా ఉన్న వీధిలో కాలువలు, సీసీ రోడ్లు లేక స్థానికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం పడితే వీధిలో నడవలేని పరిస్థితి. ఈ విషయంపై పూర్వపు మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం పురోగతి కనిపించలేదు. రహదారి లేకపోవడంతో రాత్రి సమయంలో పాములు భయంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. తక్షణమే మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి 15వ ఆర్థిక సంఘ నిధులతో రహదారులు మంజూరు చేయవల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వానికి అండగా నిలవండి.. రానున్నది టీడీపీ ప్రభుత్వమే

### పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రజలందరూ అండగా నిలబడి అఖండ మెజార్టీతో టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన సొంత గ్రామం ఎం.రాజపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిమ్మక జయకృష్ణ తల్లి గ్రామ సర్పంచ్ నిమ్మక రమణమ్మ సోదరుడు తోటపల్లి ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ నిమ్మక పాండురంగ ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను ప్రతి ఇంటికి చేరేలా బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ క్యాలెండర్‌ను డోర్‌టు డోర్ పంపిణీ చేయాలని గ్రామ నాయకులకు, బిఎల్‌ఏలకు, కెఎస్ఎస్‌లకు ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ రాష్ట్రంలో ఆరాచక పాలన రాజ్యమేలుతుందని దాన్ని గద్దించాలంటే ఓటే ఆయుధమని తెలుగుదేశం పార్టీని గెలిపించి ఈ రాక్షస పాలన నుంచి విముక్తి చెందాలని నిమ్మక జయకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు,అరకు పార్లమెంటరీ బిసి సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, పార్లమెంటరీ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, వీరఘట్టం పట్టణ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ,వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి చింత ఉమా,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, వీరఘట్టం పట్టణ తెలుగుదేశం నాయకులు బల్ల హరిబాబు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల చంటి, వీరఘట్టం టౌన్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు రాయిపిల్లి రత్నాకరరావు, వైస్ సర్పంచ్ తాండ్రోతు సూరప్పలనాయుడు,శంకరరావు,భాస్కరరావు,మండల ముఖ్య నాయకులు, గ్రామ బిఎల్‌ఏ మరియు కెఎస్ఎస్‌లు, గ్రామ నాయకులు, మహిళలు,పెద్దలు పాల్గొన్నారు.

## నేడు వాలంటీర్లకు సేవ పురస్కార అవార్డుల ప్రధానం

రాజాం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థ పెట్టినప్పటి నుంచి నేటి వరకు వారి సేవలను గుర్తించి ఉత్తమ కనబర్చిన వారికి సేవ పురస్కార అవార్డులను ప్రధానం చేస్తూ వస్తున్నారు. వాటిని మూడు కేటగిరిల కింద విభజిస్తూ మొదటి కేటగిరి సేవా వజ్ర 45000, సేవారత్నం 30వేలు, సేవామిత్ర 15000 నగదు బహుమతితో పాటు ప్రశంసపత్రాన్ని అందిస్తున్నారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం కూడా ఈ సేవ అవార్డులను రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ చేతుల మీదుగా ప్రధానం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారు.వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

## 160 స్థానాలతో టీడీపీ ఘన విజయం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమి 160 స్థానాలతో ఘన విజయం సాధిస్తుందని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం సాయంకాలం మండలంలోని హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధి ఉప్పరిపేట, బాపన్నపేట, చిన్నహరిశ్చంద్రపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాయి తప్పా వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. టీడీపీ విజయం అనంతరం వైసీపీ కంటే వెయ్యి రెట్లు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అందరూ ఆదరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. హరిశ్చంద్రపురం నుంచి బాపన్నపేట వరకు ఒక కోటి 20లక్షల రూపాయల నిధులతో తారురోడ్డుకు పనులు గతంలో ప్రారంభించామని నేటి ప్రభుత్వం ఆ పనులు నిలుపుదల చేసిందని ప్రజలు గమనించాలని అన్నారు. సంక్షేమానికి ఆరాధ్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని బడుగు, బలహీన వర్గాలకు కిలో బియ్యం 2 రూపాయలకు, పింఛన్లు, గృహాలు అందించగా అనంతరం చంద్రబాబునాయుడు హయాంలో సంక్షేమాలు, అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున సమకూర్చడం జరిగిందన్నారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు రా స్థలం టైం నువ్వే చెప్పు, ఎక్కడికైనా వస్తా, దేని మీదనైనా చర్చిస్తా అని చంద్రబాబునాయుడు జగన్మోహన్‌రెడ్డికి సవాల్ విసిరితే దానికి సమాధానం లేదన్నారు. మద్యపానం పూర్తిగా నిషేదిస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మోసం చేశారన్నారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు ఇరిగేషన్ ప్రాజెక్టు ఒక్కటి కూడా లేదన్నారు. కేవలం మహిళలపైన, ఎస్సీ, ఎస్టీలు, బలహీన వర్గాలపైన దాడులే జరిగాయన్నారు. రేషన్ ఇస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పుకుని రేషన్ ఇవ్వడం జరుగుతుంది, రేషన్ పాటు గతంలో నిత్యావసర సరుకులు అందజేసేవారమని ఆయన అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా పథకాలు గురించి ఆయన వివరించారు. రాష్ట్రానికి 10లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. విద్యుత్ ధరలు పెంచుకుంటూ పోయారన్నారు. ప్రభుత్వంలోకి వస్తే ఉద్యోగాలు కల్పిస్తామన్న జగన్మోహన్‌రెడ్డి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడితే 20లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేటు స్వయం ఉపాధి రంగాల్లో కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, ఉప్పాడ జయరాం, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి హనుమంతు అప్పలరాజు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, సీనియర్ కార్యకర్త పాగోటి ముత్తురాజు, దుంపల నర్సింహామూర్తి, కోరాడ పెద్దగోవింద, దేవాది సింహాద్రి, బాడాన రమణమ్మ, కర్రి అప్పారావు, గొండు లక్ష్మణరావు పల్లిరాంబాబు ఉన్నారు.

## వాలంటీర్ల సేవలు ఎనలేనివి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తున్న వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కమల కళ్యాణ మండపంలో నిర్వహించిన వలంటీర్లకు సన్మాన కార్య క్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పేందుకు వలంటీర్ల వ్యవస్థను తీసుకు వచ్చారన్నారు. ఇందుకు ప్రతి వలంటీర్ శక్తివంచన లేకుండా కృషి చేస్తూ అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకు వెళ్తున్నారన్నారు. అదే విధంగా మండలానికి సేవావజ్ర 1, సేవా రత్న 5, సేవామిత్ర 293 అవార్డులు వచ్చాయని సేవామిత్ర ప్రతి వలంటీర్‌కు అందించడం జరుగుతుందన్నారు.వచ్చే ఏడాది నాటికి సేవా వజ్ర సాధించేందుకు ప్రతి వలంటీర్ పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్,జెడ్పీటీసీ గూడ ఎండయ్య,పిఎసిఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు,పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,మండల నోడల్ అధికారి,చలానా వాసుదేవరావు,తహశీల్దార్ జానకమ్మ,ఎపిఓ రవి,కార్యదర్శులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## సభ విజయవంతం అయినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన : పిళ్ళా,అవనాపు



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : సోమవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు పిళ్ళా విజయకుమార్, అవనాపు విజయ్ అభినందన సభను తన స్వగృహంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశామని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా కూడా పార్టీని బలోపేతం చేసేందుకు స్వర్గీయ అవనాపు సూరిబాబు మొదలు కొని నేటివరకు మేము కూడా పార్టీ వెన్నంటే ఉంటూ పట్టణ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ పార్టీ అభివృద్ధికి పెద్దలు బొత్స సత్యనారాయణ ఆశీస్సులతో ముందుకు వెళ్ళిన సందర్భాలు పాత్రికేయ మిత్రులకు కూడా తెలిసిందే. అయితే స్థానిక ఎమ్మెల్యే నిరంకుశ పోకడల వల్ల మా కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్నో ఒడుదుడుకులను దాటుకుని మాకు జరిగిన అన్యాయాన్ని పెద్దలు విజయసాయిరెడ్డి సుబ్బారెడ్డి కూడా తెలియజేసినప్పటికీ ఆశించిన ఫలితం చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకానొక సందర్భల్లో ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్ళిన సందర్భాలు గుర్తు తెచ్చుకున్నారు. విధి లేని పరిస్థితి మా తండ్రి రాజకీయ ప్రవేశ చేసిన తెలుగుదేశంపార్టీలో చేరినట్లు తెలిపారు. అలాగే గతంలో తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేసినప్పుడు మున్సిపల్ కౌన్సిలర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పిళ్ళా విజయ్కుమార్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. గతం గతహ అనే ఆలోచనలో పెద్దలు, మాజీ కేంద్రమంత్రి సమక్షంలో నిన్నటి రోజున తెలుగుదేశంపార్టీలో చేరి విజయనగరం నియోజకవర్గం ఇన్చార్జి అదితి గజపతిరాజు గెలుపునకు అందరూ సహాయ సహకారాలతో కృషి చేస్తామని వారు విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు, రౌతు చంటి, ఎర్ర ప్రసాద్, అవనాపు అప్పలనాయుడు తనయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడ్కో ఇల్లు ప్రారంభోత్సవం : డిప్యూటీ సీఎం



సాలూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఉనన చంద్రంపేట సమీపంలో నూతనంగా నిర్మించిన టిడ్కో గృహాల ప్రారంభోత్సవం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ఎంతో సంబరంగా జరిగింది. మంగళవారం ఉదయం అక్కడికి చేరుకున్న రాజన్నదొరకు టిట్కో ఇల్లు లబ్దిదారులు మేళతాళాలతో స్వాగతం పలకుతూ పూలు విసురుతూ ఘనంగా ఆహ్వానించారు. ముందుగా డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శిలాఫలం ఆవిష్కరించి నూతన గృహాల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన మూడు కోట్ల వేస్ట్ వాటర్ ప్లాంట్ను రాజన్నదొర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సంకల్పంతో నిరుపేదల సొంత ఇంటి కల టిట్కో ఇల్లు 980 మందికి ఇవ్వడం ద్వారా నెరవేరిందన్నారు. అంతేకాకుండా మిగిలిన ఇల్లు త్వరలోనే అందిస్తామని స్పష్టం చేశారు. గత టీడీపీ ప్రభుత్వం ఉంటే టిట్కో ఇల్లు కోసం ప్రతినెల బ్యాంకుకు మూడు వేల కట్టాల్సి వచ్చేదని ఈ విధంగా 20 సంవత్సరాలకు ఏడు లక్షల 20 వేల అయ్యేదని కాని జగనన్న ప్రభుత్వంలో ఒక్క రూపాయికే టిట్కో ఇల్లు ఇవ్వడం నిజంగా పేదలంటే సీఎం జగన్కు ఎంతో ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పివో విష్ణు చరణ్, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, ఇఇ ఎస్.జ్యోతి, మున్సిపల్ చైర్పర్సన్ ఈశ్వరమ్మ వైస్ చైర్మన్లు దీప్తి, అప్పలనాయుడు, కమిషనర్ ప్రసన్నవాణి, జరజాపు ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రసాబాసగా సర్వసభ్య సమావేశం



బలిజిపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మండలాధ్యక్షురాలు గుడివాడ నాగమణి ఆధ్వర్యంలో జరిగింది. విద్యుత్ పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూశాఖపై చర్చ ఘనంగా జరిగింది. తరువాత మిగతా శాఖలవారీగా ముఖ్యంశాలపై చర్చ జరిగింది. అలాగే తాగునీటి సమ్య ఎక్కడ వాట్లకూడదని జడ్పీటీసీ అలజంగి రవి మాట్లాడారు. ఉపాధి హామీ పని సక్రమంగా జరిగేటట్లు బిల్లులు సకాలంలో అయ్యేట్లు అధికారులకు ఎంపిపి సూచించారచు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, జడ్పీటీసీ అలజంగి రవి వైస్ ఎంపిపి వెలది సాయిరాం, ఎంపిడిఓ రమేష్నాయుడు, ఏవో భానుమూర్తి తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

## గిరిశిఖరాల్లో ప్రజల భవష్యత్కు బాబుగ్యారంటీ



పాచిపెంట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి, పాచిపెంట తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ప్రజల భవిష్యత్కు బాబు గ్యారంటీ అనే కార్యక్రమం మంగళవారం ఏజెన్సీ గిరిజన గ్రామాలైన గుమ్మిడిగూడ, కటారికోట గిరిశిఖర గ్రామాల్లో నిర్వహించారు. గుమ్మిడిగూడ పంచాయతీ నుంచి 200 మంది పిన్నింటి ప్రసాద్బాబు ఆధ్వర యంలో గ్రామ నాయకుఉల గవరయ్య, పెద్దయ్య సమక్షంలో గుమ్మడి సంధ్యారాణి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్రెడి ప్రభుత్వంలో అధిక కరెంటు బిల్లులు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయయని రోజు కూలీ చేసుకునే మాకు ఎలా బతకాలోతెలియటం లేదన్నారు. గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో ఉంటాయని, లబ్దిదారులు అందరికీ అనిన పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకాలు అందిస్తామన్నారు. ఆడబిడ్డ నిధి కింద 15వందల రూపాయలు ఏడాదికి 18 వేలు, ఐదేళ్ళకు 90 వేలు తల్లికి వందనం, ప్రతి తల్లికి 15వేలు దీపం కథకం ఏడాదికి ఊడు గ్యాస్ సిలిండర్లు ఉచితం బస్సు ప్రయాణం మహిళలకు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు మాతమూరు మాజీ ఎంపిటిసి ముఖి సూర్యనారయణ, మిర్తివలస సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలినాయుడు, మండల తెలుగుదేశపార్టీ కార్యకర్తలు గిరిజన పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు.

## దేవుడుబాబు ఆశ్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



రామభద్రపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని కొండకెంగువ గ్రామంలో దేవుడుబాబుగా పేరొందిన నిత్యానంద స్వామి ఆశ్రమాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, ఎదేపా ఇన్చార్జి బేబినాయన సందర్శించి పూజలు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం బీష్మఏకాదశి రోజున నిత్యానంద స్వామి ఉత్సవాలను ఆయన జీవించి ఉన్నప్పటి నుంచి జరపడం ఆనవాయితీగా వస్తోంది. ఉత్తరా ంధ్ర జిల్లాలతో పాటు తూర్పు గోదావరి, ఒడిసా, చత్తస్గడ్లో అధిక సంఖ్యలో భక్తుఉ ఈ ఆశ్రమాన్ని సందర్శిస్తారు. గ్రామస్తులు ఎంతో ఘనంగా నిర్వహించే ఉత్సవంలో భాగంగా స్వామి చిత్రపటాన్ని కోలాటం, తప్పెటగుళ్ళు డ్యాన్స్లు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో భజనలతో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ సరపంచ్ కంచపల్లి సుజాత మంల పరిషత్ ఉపాధ్యక్షుడు బెల్లా ప్రసాద్ తదితరులు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, వైకాపా మండల యువజన విభాగ అధ్యక్షుడు పత్తిగుళ్ళ ఏకనాథ్, మండల పార్టీ కార్యదర్శి థాట్రాజ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో సెంచూరియన్ భేష్

### గిరిజన వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కట్టమణి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉన్నత విద్యలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ముందంజలో ఉందని కే ంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టివి కట్టమణి కొనియాడారు. మంగళవారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఇక్కడ అమలు చేస్తున్న కోర్సులు, నైపుణ్య విద్య గురించి ఆయన వైస్ చాన్సలర్ ప్రశాంత్కుమార్ మహంతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఇక్కడ ప్రయోగశాలలు, పేపర్ లెస్ పరీక్షల విధానం, జైరో ప్లేన్ తయారి, బ్యాటరీ ఆటోల తయారీ యూనిట్ రోబోటిక్స్, కంప్యూటర్ న్యూమెరికల్ కంట్రోల్ యూనిట్ కుట్టు యంత్రాల యూనిట్ టిష్యూ కల్చర్, పాలి హౌస్ తదితర వాటిని పరిశీలించి ఇక్కడ ప్రయోగశాలలు ఇతర రకాల సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యను బోధించ డానికి వీలుగా అన్ని పరికరాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డాక్టర్ పుష్పలత, ప్రొఫెసర్ ఎం.ఎల ఎన్ ఆచార్యులు, ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు, డాక్టర్ సన్నీడి యోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డాక్టర్ దీపక్, డాక్టర్ అరుణ్కుమార్, కిషోర్మహాపాత్రో, గిరిజన వర్శిటీ నుంచి డాక్టర్ అనిరుద్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడికి నిరసన



కురుపాం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు వెళ్ళిన ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టుపై భౌతిక దాడులను ఖండిస్తూ కురుపాంలో జర ్నలిస్టులు తమ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనను వ్యక్తం చేస్తూ ఎన్నికలు డిటీకి వినతి పత్రం కురుపాం ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. జిల్లా ఏపిడబ్ల్యూజే జాయింట్ సెక్రటరీ నెల్లి శ్రీనివాసరావు, కురుపాం పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భక్తులకు తాగునీరు పంపిణీ



మక్కువ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి ఐదొవ వారం జాతర సందర్భంగా మంగళవారం సాలూరు నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త గేదెల రిషివర్ధన్ సహాయ సూచనల మేరకు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. మక్కువ మండలం జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులు ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకటేష్, వెంపడాపు సుగుణేశ్వరరావు, సోషల్మీడియా కన్వీనర్ వసంత్కుమార్, ప్రచార కమిటీ మెండర్, రహీం, కార్యకర్తలు నాయకులు పవన్ కల్యాన్ అభిమానులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామాన్యులకు అందని సామాజిక న్యాయం



కురుపాం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సామాన్యులకు అందనంత దూరంలో సామాజిక న్యాయం నేడు ఉందని ట్రైబల్ రేట్స్ ఫారం జిల్లా అధ్యక్షుడు ఇంటి కొప్పల రామకృష్ణ అన్నారు. మంగళవారం రపపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ప్రత్యేకించి ఆదివాసీ ప్రాంతంలో సామాన్యులకి న్యాయం జరగని పరిసిథతి ఈ రోజుకి ఉంది. ఎందుకంటే కోర్టులు, లాయర్లు అంటే చాలా మంది భయపడుతున్న పరిస్థితి ఈ రోజుల్లో కూడా ఉందని కాబటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ సలహామండలి సమావేశాలు అలాగే నాయిా స్థానాలు, న్యాయమూర్తులు అవగాహన సదస్సులు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏరాప్టఉ చేయాలని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో ఈ రోజు ఊడా చాలా మంది ఆదివాసీ యువతి, యువకులు తప్పుడు కేసులపై జైల్లో మగ్గుతూ ఉన్న పరిస్థితి ఈ రోజు కూడా ఉంది కాబట్టి చట్టాలపై అవగాహన కల్పించినట్లు అయితే ఖచ్చితంగా ఆదివారీ యువతీ, యువకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో ఆదివాసీ ప్రాంతంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలనిక ఏంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కల్యాణమస్తు, షాదీతోఫా నిధులు విడుదల



పార్వతీపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

కల్యాణమస్తు, షాదీతోఫా నిధులను జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ విడుదల చేశారు. మంళవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన కల్యాణమస్తు షాదీతోఫా అయిదవ విడత నిధులు విడుదల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్, లబ్దిదారులు వర్చువల్గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 172 మంది నూతన వధూవరులకు అందజేశారు. జిల్లాలో బి.సి కార్పొరేషన్ నుంచి 124 జంటలకు అరవై రెండు లక్షల రూపాయలు, కులాంతర వివాహ చేసుకున్న నాలుగు జంటలకు మూడు లక్షల రూపాయలు, ఎస్.సి కార్పొరేషణ నుంచి 16 జంటలకు పదహారు లక్షల రూపాయలు, కులాంతర వివాహం చేసుకున్న 8 జంటలకు తొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయలు, ఎస్.టి కారొ ్రేషన్ను ద్వారా 13 జంటలకు పదమూడు లక్షల రూపాయలు, కులాంతర వివాహం చేసుకున్న 4 జంటలకు నాలుగు లక్షల ఎనభైవేల రూపాయలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ద్వారా మూడు దివ్యాంగులైన జంటలకు నాలుగు లక్షల యాభైది వేల రూపాయలు చొప్పున 172 జంటలకు ఒక కోటి 12 లక్షల 90 వేల రూపాయలు నిధులను ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. కల్యాణమస్తు కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమకు ఎంతో అండగా ఉంటుందని, వధువు తల్లిదండ్రులకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు ఇస్తుందని కార్యక్రమానికి హాజరైన నూతన వధూవరులైన లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## వైద్య శిబిరంలో 407 మందికి చికిత్సలు



వేపాడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 407 మందికి చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు వేపాడ పిహెచ్సి వైద్యులు డాక్టర్ కె.రాజు, ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ నాగమణి, డాక్టర్ రజిత, డాక్టర్ ఈశ్వరరావు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పిహెచ్సి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎనిమిది వాహనాలు వేలం



మక్కువ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వివిధ కేసుల్లో పట్టుబడిన 8 వాహనాలను బుధవారం స్థానిక పోలీస్స్టేషన్లో వేలం వేయనున్నట్లు ఎస్.ఐ నరసింహామూర్తి తెలిపారు. వాహనాల వేలంపాటలో పాల్గనాలనుకునేవారు ఉదయం 11 గంటలకు పోలీస్స్టేషన్కు తమ ఆధార్ కార్డును తమ వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు.

## టిడిపి సూపర్సిక్స్ పథకాలు ప్రజల్లోనికి తీసుకువెళ్లాలి

### నియోజక వర్గ ఇన్చార్జ్ బంగార్రాజు



భోగాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని బూత్ కన్వీనర్లు ఇంటింటికి తీసుకువెళ్లాలని టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు సూచించారు. మండలంలోని పోలిపల్లిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మండలంలోని పలువురు బూత్ ఇన్చార్జ్లకు సూపర్ సిక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రూపొందించిన ఆరు పథకాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ పదకాల గురించి ప్రజలకు వివరించి రిజిస్ట్రేషన్ చేయాలని , రామతీర్థం శంఖారావం సభలో చేసిన ప్రతిజ్ఞ మేరకు ఈ కార్యక్రమాన్ని శత శాతం పూర్తి చేయాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్లపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నీలాపు అప్పలరామిరెడ్డి, తాడ్డి సత్యనారాయణ,కురిమినేని దివాకర్, బోడ్డ హరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎంఎల్సి సురేష్బాబు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త




రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన మండలం లోని మొయిద విజయరాంపురం గ్రామానికి చెందిన శీర వెంకటరావు కుటుంబానికి సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన 2.20 లక్షల రూపాయిల చెక్కును మృతుని భార్య సత్యవతికి మంగళవారం ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్బాబు) అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్బాబు మాట్లాడుతూ నిరంతరం పేదల సంక్షేమం కోసం పాటుపడుతూ వారి కష్టాలను తీర్చే నాయకుడు సిఎం జగన్మోహన్రెడ్డి అని పేర్కొన్నారు. జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం పేదప్రజలకు దేవుడు ఇచ్చిన వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెనుమత్స సంతోష్బాబు,సర్పంచ్ అట్టాడ కృష్ణ, వైసిపి నాయకులు ధవళ లక్ష్మణరావు,గ్రామ పెద్దలు వై.కృష్ణ, టి.శంకరరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటులో రైతులను భాగస్వాములు చేయాలి



శృంగవరపుకోట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జిందాల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటులో బాగస్వాములు చేయాలని జిందాల్ సంస్థకు భూములు ఇచ్చిన రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బొడ్డవర ప్రాంతంలో ఉన్న జిందాల్ సంస్థ కార్యాలయం ఎదుట భూ నిర్వాసిత రైతులు నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ముందు జిందాల్ యాజమాన్యం భూ నిర్వాసిత రైతులు అభిప్రాయాలు సేకరించాలని, కంపెనీ విధివిధానాలను తెలియజేయాలని కంపెనీలో రైతులను బాగస్వాములు చేయాలని తెలిపారు. జిందాల్ యాజమాన్యం గతంలో అల్యూమినియం పరిశ్రమ ఏరాప్టఉ చేస్తామని చెప్పి భూ భూములను తీసుకున్నారని నేటికి 15 ఏళ్ల కావస్తున్నా పరిశ్రమ ఏర్పాటు కాలేదని ఇపుడ్డఉ ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని ఇది కూడా పూర్తవుతుందో లేదో తెలియదని తెలిపారు. పేర్ల విషయం కూడా తేల్చలేదని తెలిపారు. జిందాల్ యాజమాన్యం భూ నిర్వషిత రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్సీ రఘురాజు దృష్టికి తీఉకెళ్ళామని తెలిపారు. మాకు న్యాయం జరిగేవరకు జిందాల్ యాజమాన్యంపై పోరాటం చేస్తామిన రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.మురళీరాజు, కేత వీరన్న, వర్రీ సత్యరావు, డి.కనకం, యాళ్ళ రమణ, రైతులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ఆశయాలకి అనుగుణంగా వాలంటీర్లు సేవలు



గరివిడి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సీఎం ఆశయాలకి అనుగుణంగా వాలంటీర్లు సేవలు అందిస్తున్నారని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన సే వజ్రా, సేవరత్న పురస్కారానికి ఎంపికైన వాలంటీర్లకు సత్కరించి పురస్కార పత్రాలను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు విస్తృత సేవలు సకాలంలో అందుతున్నాయన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థకు దేశానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. వాలంటీర్ల సేవలు నిరూపమాన మన్నారు. జగన్మోహన్రెడ్డికి వాలంటీర్లు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైకాపా అధ్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు, పొన్నాడ కుమార్, వైస్ ఎంపిపిలు గణపతిరాజు, రామ కృష్ణంరాజు, జీ.వి శ్రీరాములునాయుడు తదితర అధికారులు, ప్రజాప్రతినిదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలి



సాలూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సాలూరు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.దేవుడుబాబు తెలిపారు. అందులో భాగగా మంగళవారం ఉదయం స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంల అసాంఘిక కార్యక్రమాలపై 23వ వార్డులో మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో మన కంటి ముందుగానే మన ప్రాంతంలో గాని జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉంటూ పోలీసుశాఖ వారికి సహకరించాలని తెలిపారు. నేర నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ వారికి రపజందరూ సహాయ సహకారాలు అందస్తే సమాజంలో యువత చెడు మార్గం పట్టదని తెలిపారు. గంజాయి సారా, మద్యం తాగడం వల్ల యువకులు మైతకంలో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మహిళా పోలీసు శ్రావణి మహిళలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సం

### తిలకించి పులకించిన భక్తజనం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో మంగళవారం రాత్రి సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవం కన్నులపండుగగా జరిగింది. దేవస్థానం ఆవరణలో పూలు, విద్యుత్ కాంతుల మధ్య అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సీతారామ లక్ష్మణులను వేంచేపు చేసి అర్చక స్వాములు సీతారాముల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వక్షేణ పూజతో ఈ కళ్యాణోత్సవం ప్రారంభమయింది. కళ్యాణోత్సవం తిలకించేందుకు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వందలాది మందిభక్తులు దేవస్థానానికి చేరుకున్నారు. కళ్యాణోత్సవం మంగళవారం అర్ధరాత్రి రెండున్నర గంటల వరకు సాగింది. కళ్యాణోత్సవానికి ముందు నవ వధూవరులను వేర్వేరుగా ఊరేగింపు చేసే ఎదురు సన్నాహకార్యక్రమం ఘనంగా జరిగింది. అనాదిగా వస్తున ్న ఆనవాయితీ ప్రకారం సీతారామలక్ష్మణులను అశ్వ,గరుడ, హంస వాహనాలపై రామతీర్థం ప్రధాన వీధుల్లో ఊరేగింపు సాంప్రదాయాలను పాటించారు. ఈ కార్యక్రమంలో భక్తులుకూడా ఊరేగింపు లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందించారు. ఊరేగింపు అనంతరం సీతారామలక్ష్మణులను సుందరంగా తీర్చిదిద్ద ్దిన కళ్యాణమండపంపై వేంచేపు చేసి కళ్యాణోత్సవ ఘట్టాలను ప్రారంభించారు. కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చక స్వాములు ఖండవిల్లి సాయి రామాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కిరణ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్కుమార్, రామ్గోపాల్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని ఆద్యంతం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లుచేశారు. వరుడు శ్రీరామచంద్రుడి ప్రతినిదులుగా ఆలయ దర్మకర్త పూసపాటి అశోక్గజపతిరాజు తరపున దేవస్థానం అధికారులు పాల్గొని శ్రీరామచంద్రునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే వధువు సీతమ్మ తరపున అనాదిగా వస్తున్న ఆచారంప్రకారం పూసపాటిరేగ కు చెందిన ఏకుల రామారావు కుటుంబీకులు హాజరై వివాహ సామగ్రిని సమకూర్చారు. సమారు మూడు గంటల పాటు జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులార్పకుండా చూసి ఆనందించారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులతో దేవస్థానం ఆవరణ కళ కళలాడింది. భక్తుల కోసం దేవస్థానం అధికారులు ఏరా ్పటుచేసిన టెంట్లు నిండాయి. మొత్తం ఘట్టాలలో సీతమ్మ తలపై శ్రీరామ చంద్రుడు జీలకర్ర బెల్లంపెట్టిన సన్నివేశం, తలంబ్రాలు చల్లుకున్న సన్నివేశం చూసి భక్తులు తరించారు. కళ్యాణోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా భోగాపురం సిఐ బి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ రామగణేష్ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

VIZIANAGARAM
MUNICIPAL CORPORATION

e-Proc. Short NIT No.1072/2023/F3/04/2023-24, Dt.20-02-2024

Supply and delievery of Conservancy Articles i.e., Lime and Coconut Brooms to Vizianagaram Municipal Corporation.
Est. Cost Rs. 8.00 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | 21-02-2024, 10.30 A.M. |
| Download end date & time | 28-02-2024, 10.30 A.M. |
| Bid Submission Closing Date&Time | 28-02-2024, 11.00 A.M. |
| Bid opening date & time | 28-02-2024, 11.30 A.M. |

Contact Nos. 9849907018, 9849908121.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

21-2pg10exHT.qxd:21-2pg10exHT.qxd 1/1/02 6:56 AM Page 1



## పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు చుక్కలు చూపిన
# భారత్ సంతతి చిన్నోడు!




### ప్రపంచ క్లాసికల్ చెస్‌లో కొత్త చరిత్ర సృష్టించిన అశ్వథ్ కౌశిక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు భారత్ సంతతకి చెందిన ఒక చిన్న పిల్లవాడు చుక్కలు చూపించాడు. అంతేకాకుండా ఎత్తుకు పై ఎత్తు వేసి గ్రాండ్‌మస్టర్‌ను మట్టికరిపించి క్లాసికల్ చెస్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించాడు. భారత్ సంతతికి చెందిన అశ్వథ్ కౌశిక్ తన కంటే వయసులో దాదాపు ఐదు రెట్లు పెద్ద అయిన జసెక్‌ను ఖంగుతినిపించాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డు. స్విడ్జర్లాండ్ వేదికగా జరుగుతున్న బర్గ్‌డోర్ఫర్ స్టాడ్‌థాస్ ఓపెన్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత సంతతికి చెందిన 8 ఏళ్ల 6 నెలల 11 రోజులు కలిగిన అశ్వథ్ కౌశిక్ పోలెండ్ గ్రాండ్‌మాస్టర్, 37 ఏళ్ల వయస్సు కలిగిన జసెక్ స్టొపాకుతో ఆడుకున్నాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డుగా నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు సెర్బియాకు చెందిన లియోనిడ్ ఇవానోవిక్ పేరిట ఉండేది. ఈ ఏడాది ఇదే నెల 12వ తేదీన 8 ఏండ్ల 11 నెలల ఇవానోవిక్ తన ప్రత్యర్థి బల్గేరియాకు చెందిన 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ మిల్కో పొప్‌చెవ్‌ను బెల్గ్రేడ్ ఓపెన్‌లో ఓడించడమే ఇంత వరకూ రికార్డు. తాజాగా అశ్వథ్ ఈ రికార్డును అధిగమించి అత్యంత పిన్న వయసులో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్‌లో 37,338వ ర్యాంకు కలిగిన అశ్వథ్ భారత్ మూలాలు ఉండటం విశేషం. 2017లో అశ్వథ్ కుటుంబం సింగపూర్ వలస వెళ్లింది. జసెక్‌ను ఓడించిన తర్వాత సింగపూర్ చెస్ ఫెడరేషన్ సీఈవో, మాజీ గ్రాండ్‌మాస్టర్ కెవిన్ గో అశ్వథ్‌పై ప్రశంసలు కురిపించాడు. అతడి విజయం ఎంతో మంది చిన్న పిల్లలకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించాడు. అశ్వథ్ విజయంపై అతడి తండ్రి శ్రీరమ్ కౌసిక్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన జీవితంలో ఇది అత్యంత గర్వించదగ్గ క్షణాల్లో ఒకటని రాశాడు.




# ఐదుగురు ఒకేసారి ఆటకు గుడ్ బై

### మంచి ఆటగాళ్లను కోల్పోయిన టీమ్ ఇండియా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2023-24 చివరి దశకు చేరుకుంది. అయితే ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌తో ఐదుగురు దేశవాళీ టాప్ క్రికెటర్లు రిటైర్ కాబోతున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బంగాల్ కెప్టెన్ మనోజ్ తివారీ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. బీహార్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం తన 19 ఏళ్ల కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. బంగాల్ తరపున 148 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 47.86 యావరేజ్‌తో 10,195 పరుగులను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 30 శతకాలు కూడా ఉండటం విశేషం. తివారీ గతంలో టీమ్ ఇండియాకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టీమ్ ఇండియా వెటరన్, ఝార్ఖండ్ ప్లేయర్ సౌరభ్ తివారీ కూడా క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం తన 17 ఏళ్ల కెరీర్‌కు ముగింపు పలికాడు. ఝార్ఖండ్ తరపున 115 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ 22 శతకాలు బాది 8,030 పరుగులు చేశాడు. భారత్ తరపున 3 వన్డేలు కూడా ఆడాడు. కాగా టీమ్ ఇండియా ఓపెనర్, విదర్భ మాజీ కెప్టెన్ ఫైజ్ ఫజల్ కూడా డొమాస్టిక్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ రంజీ ట్రోఫీ సీజనులో హరియాణాతో మ్యాచ్ ఆడిన అనంతరం క్రికెట్ ఆటకు బై చెప్పినట్లు ప్రకటించాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడిన అతడు 24 శతకాలు, 39 అర్ధ శాతకాల సాయంతో 9,183 పరుగులు సాధించాడు. ఇతడు కూడా 2106లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోని కెప్టెన్సీ టీమ్ ఇండియా తరపున అంతర్జాతీయ ఆరంగేట్రం చేశాడు. అలాగే టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్, మరో ఝార్ఖండ్ క్రికెట్ ఆటగాడు వరుణ్ అరోన్ కూడా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం క్రికెట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. 2008లో ఫస్ట్ క్లాస్ ఆరంగేట్రం చేసిన వరుణ్ 65 మ్యాచ్‌లు ఆడాడు. 168 వికెట్లు తీశాడు. ఇందులో ఆరుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. అదేవిధంగా భారత్ ఫాస్ట్ బౌలర్, ముంబాయి వెటరన్ పేసర్ ధవల్ కులకర్ణి కూడా క్రికెట్ ఆటకు ముగింపు పలికాడు. రంజీ ట్రోఫీ 2023-24 సీజన్ అనంతరం ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుండి తప్పుకోనున్నట్లు తెలిపాడు. ముంబాయి తరపున ఇప్పటి వరకూ 95 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 281 వికెట్లు తీశాడు. 2016లో ధోని సారథ్యంలోనే టీమ్ ఇండియా తరపున కులకర్ణి ఆరంగేట్రం చేశాడు. అతడికి ధోనీ నుండి కూడా మంచి సపోర్టు సైతం ఉండటం విశేషం. కానీ తర్వాత కులకర్ణి అనివార్య కారణాలతో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది.

# రంజీ క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశవాళీ క్రికెట్‌లో మంచి పాపులర్ అయిన రంజీ ట్రోఫీ-2024 తుది అంకానికి చేరుకుంది. లీగ్ దశలో అద్భుతంగా ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్‌కు అర్హత సాధించాయి. నాలుగు ఎలైట్ గ్రూప్‌ల నుండి ముంబై, ఆంధ్రా, విదర్భ, కర్నాటక, బరోడా, తమిళనాడు, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్ జట్లు నాకౌట్ బెర్తులు దక్కించుకున్నాయి.

దీంతో మంగళవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) క్వార్టర్ ఫైనల్ తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకూ క్వార్టర్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. క్వార్టర్ ఫైనల్ 1 కింద నాగ్‌పూర్‌లో విదర్భ, కర్నాటక జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 2 కింద ముంబైలో ముంబై, బరోడా జట్ల మధ్య, క్వార్టర్ ఫైన్ 3 కింద కోయంబత్తూర్‌లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 4లో భాగంగా ఇండోర్‌లో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. సెమీస్ బెర్తు కోసం ఈ చాంపియన్ జట్ల మధ్య తగ్గాపోరు ఖాయమనిపిస్తోంది. నాగ్‌పూర్‌లోని వీసీఏ సివిల్ లైన్స్ స్టేడియం తొలి క్వార్టర్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు చాంపియన్ విదర్భ, 8 సార్లు విజేత కర్నాటకను ఢీకొననుంది. రంజీల్లో తిరుగులేని ముంబైకి రెండో క్వార్టర్స్‌పోరులో ఐదు సార్లు చాంపియన్ బరోడా జట్టు సవాల్ విసరనుంది.

ఈ మ్యాచ్‌కు ముంబైలోని బీకేసీ గ్రౌండ్ వేదిక కానుంది. కోయంబత్తూరులోని శ్రీ రామకృష్ణన్ కాలేజీ మైదానంలో జరిగే మూడో క్వార్టర్ ఫైనల్లో తమిళనాడు, సౌరాష్ఠ జట్లు తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఇక నాలుగో క్వార్టర్ పోరులో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్లు తలపడనున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. అయితే ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను ఏ టీవీ చానెల్ టెలికాస్ట్ చేయడం లేదు. కానీ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు టీవీతో పాటు, జియో సినిమా యాప్, క్రిక్‌బజ్, ఈఎస్పీఎస్ క్రిక్‌ఇన్ఫోలో లైవ్ స్కోరును తెలుసుకునే అవకాశం ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి.

# ముక్కోణపు సిరీస్ కోసం భారత్‌కు నేపాల్ క్రికెట్ జట్టు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నేపాల్‌లో క్రికెట్‌కు ఎంత క్రేజ్ ఉందో చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అసోసియేట్ దేశైనా, స్టార్ ప్లేయర్లు లేకున్నా, ఆ దేశంలో క్రికెట్‌ను ఆరాధిస్తారు. నేపాల్ ఏ దేశం మీదనైనా మ్యాచ్ ఆడితే ఆ దేశ అభిమానులు భారీగా తరలిరావడం సర్వసాధారణంగా జరుగుతుంది. సరైన స్టేడియం లేకున్నా నిలబడి మ్యాచ్ చూస్తూ క్రికెట్‌పై తమ అభిమానాన్ని చాటుకుంటారు. కొన్ని సందర్భాల్లో క్రికెట్ లవర్స్ చెట్టు ఎక్కి మ్యాచ్‌లు చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నేపాల్‌కు భారత విదేశాంగ మంత్రి బంపర్ ఆఫర్ ఇచ్చారు. భారత్ క్రికెట్ మైదానాన్ని నేపాల్ క్రికెట్ జట్టు తమ హోమ్ గ్రౌండ్‌గా ఉపయోగించుకోవచ్చని భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ క్రికెట్‌కు గత నెలలో శుభవార్త చెప్పారు. ఈ నేపథ్యంలోనే 120 ప్రపంచ కప్ 2024 కోసం ట్రై సిరీస్ కోసం భారతదేశంలో పర్యటించాలని నేపాల్ క్రికెట్ జట్టు సిద్ధవుతోంది. నేపాల్ జట్టు గుజరాత్, బరోడాలతో కలిసి ముక్కోణపు సిరీస్‌ను ఆడుతోంది. మొత్తం ఈ సిరీస్‌లో ఒక్కో జట్టు మిగిలిన జట్టుతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 7 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్ మార్చి 31 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుతుంది. ఈ సిరీస్‌కు ఫ్రెండ్‌షిప్ కప్ అని పేరు పెట్టారు. మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 1 గంటల నుండి ప్రారంభమవుతాయి. టీ 20 వరల్డ్ కప్‌కు నేపాల్ ఇప్పటికే అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆసియా క్వాలిఫయర్స్ పోరులో యూఏఈను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన నేపాల్, తొలిసారి టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్‌తోనేపాల్ గ్రూప్ డిలో ఉంది. జూన్ 1వ తేదీ నుండి 29వ తేదీ వరకూ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

# రూ.లక్ష వరకు టాక్స్ నోటీసుల ఉపసంహారణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలకు తగ్గట్టుగా 2015-16 మదింపు సంవత్సరం వరకు ఉన్న పన్ను నోటీసుల ఉపసంహారణకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) సిద్ధం అవుతోంది. అప్పటి వరకు ఉన్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి, ఒక్కో పన్ను చెల్లింపుదారుకు రూ.లక్ష వరకు ఉన్న పన్ను బకాయి నోటీసులను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, పన్ను బాకీ నోటీసులు ఉపసంహరించుకునేందుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2010-11 ఆర్థిక సంవత్సరం వరకు రూ.25వేల మేర, 2011-12 నుంచి 2015-16 నాటికి ఉన్న రూ.10వేల లోపు నోటీసులను వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. వీటి విలువ మొత్తం రూ.3,500 కోట్ల మేరకు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే సిబిడిటి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది జనవరి 31 నాటికి ఆదాయపు, సంపద, బహుమతి పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు రూ.లక్షకు లోబడి ఉన్నప్పుడు వాటిని నిలిపివేయాలని ఆదేశాలకు ఇచ్చింది. రూ.లక్ష పరిమితి అసలు పన్ను బాకీ, దానిపై వడ్డీ, అపరాధ రుసుము, సెస్, సర్‌ఛార్జీ తదితరాలన్నీ కలిపిఉంటాయి. టిడిఎస్, టిసిఎస్ చేసిన వారికి ఇచ్చిన డిమాండ్ నోటీసులకు ఈ నిబంధన వర్తించదు. నోటీసులను ఉపసంహరించుకున్నంత మాత్రాన




రీఫండ్‌ను క్లెయిం చేసుకోవడం సాధ్యం కాదు. అసెసీలు ఆదాయపు పన్ను విభాగం వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమకు ఇప్పటికే ఏమైనా పన్ను బాకీ నోటీసులు వచ్చాయా అన్నది చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఇటీవలమాట్లాడుతూ, పన్నువివాదాలు దాదాపు 1.11 కోట్ల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు.

# డీజిల్ ఎగుమతులపై హూతీ దాడుల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలపై చేపట్టిన దాడులు భారత్ డీజిల్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. 2022 లో ఇదే నెలతో పోలిస్తే ఈ మార్గంలో అత్యంత తక్కువగానే రవాణా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం కారణంగా యూకే, ఐరోపా దేశాలకు రవాణా ఛార్జీలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు రిఫైనరీల నిర్వహణ ఖర్చులు కూడా ఎక్కువ కావడంతో పశ్చిమ దేశాలకు సరఫరా కంటే తూర్పు దేశాలకు విక్రయించడం ఆర్థికంగా కొంత లాభదాయకంగా మారింది. వోర్టెక్సా లిమిటెడ్ డేటా ప్రకారం జనవరి తొలి రెండు వారాలతో పోలిస్తే పశ్చిమ దేశాలకు చమురు ఎగుమతి 90శాతం తగ్గిపోయింది. ఇది రోజుకు 18వేల బ్యారెల్స్‌కు మాత్రమే పరిమితమైంది. దీనికి నౌకల్లో రవాణా ఛార్జీలు గణనీయంగా పెరగడమే ప్రధాన కారణం. 'ఐరోపా, అట్లాంటిక్ సముద్రంవైపు వెళ్లే నౌకలు హూతీల కారణంగా కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పోలిస్తే తూర్పున సింగపూర్ ప్రాంతంవైపు విక్రయించడం లాభదాయకంగా ఉంది' అని నిపుణులు చెబుతున్నారు. భారత్ నుంచి ఫిబ్రవరి నెలలో డీజిల్ వంటి ఇంధనం ఐరోపాలోకి వెళ్లలేదు. ఒక్క షిప్‌మెంట్ మాత్రం యూకేకు చేరుకొంది. ఇటీవలే మార్లిన్ సిసిలీ, మార్లిన్ లా ప్లాటా నౌకలు భారత్‌లో ఇంధనం నింపుకొని రోటర్‌డామ్ వైపు బయల్దేరాయి. మరోవైపు బంగ్లాదేశ్, సౌదీ అరేబియా వంటి దేశాలకు భారత్ డీజిల్ ఎగుమతులు పెరిగినట్లు వోర్టెక్సా డేటా చెబుతోంది. యుకె, ఐరోపా దేశాలతో భారత్ చేసే 80శాతం వాణిజ్యం ఎర్ర సముద్ర మార్గంలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. రష్యా నుంచి భారత్‌కు వచ్చే ముడి చమురు కూడా రూట్ మారిస్తే, ఖర్చు పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హూతీలపై దాడులు చేసేందుకు అమెరికా చేపట్టిన సైనిక సంకీర్ణంలో భారత్ చేరలేదు. కానీ ఆ ప్రాంతంలో జరిగే పరిణామాలపై కన్నేసి పెట్టేందుకు ఇప్పటికే పలు యుద్ధనౌకలను అక్కడికి తరలించిన విషయం విదితమే.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 349పాయింట్లు పెరిగి 73,057 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74 పాయింట్లు పెరిగి 22,196 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ ఎన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, మీడియా, పవర్, రియాల్టీ 0.8-2శాతం చొప్పున పుంజుకోగా, ఆటో, ఐటి, మెటల్ దాదాపు ఒక శాతం పడిపోయాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిసాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, డాలర్ ఇన్‌ఫ్లోల కారణంగా మంగళవారం భారత రూపాయి 0.07శాతం పెరిగింది. అయితే యుఎస్ డాలర్‌లో సానుకూల టోన్, పెరుగుతున్న ముడి చమురు ధరలు పదునైన లాభాలను తగ్గించాయి.




# టెస్లా పవర్‌లో 2వేల కొత్త కొలువులు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** టెస్లా పవర్ ఇండియా ఇటీవల తన విస్తరణ ప్రణాళిలలో భాగంగా ఏకంగా 2వేల మందికిపైగా ఉద్యోగులను రిక్రూట్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. ఇంజినీరింగ్, ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, సపోర్ట్ ఫంక్షన్‌లలోని వివిధ విభాగాలలో ఉద్యోగులను నియమించుకోనున్నట్లు సంస్థ ప్రకటనలో వెల్లడించింది. సస్టైనబుల్ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ సేవలను అందిస్తున్న టెస్లా పవర్‌కంపెనీ బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను కూడా ప్రారంభించింది. కంపెనీ ఈ 2026 నాటికి దేశవ్యాప్తంగా ఈ రీస్టోర్ యూనిట్లను సుమారు ఐదు వేలకు చేర్చడానికి కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే వివిధ రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి సన్నద్ధమవుతోంది. భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించడంతో భాగంగా ప్రతిభావంతులైన కొత్త ఉద్యోగులను తీసుకోనున్నట్లు, వారికి మా సహకారాన్ని అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని టెస్లా పవర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కవిందర్ ఖురానా అన్నారు.




# వాణిజ్యం

# ఉల్లి ఎగుమతులపై నిషేధం యధాతథం: కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశీయంగా ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి గత యేడాది ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం, ఇది మార్చి 31, 2024 వరకు కొనసాగుతుందని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ మంగళవారం తెలిపారు. గత యేడాది ఉల్లి ధరలు ఎక్కువగా ఉండడం తో వాటి ధరలను కట్టడి చేయడంతో పాటు, ఉల్లి లభ్యతను పెంచడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ యార్చ 31, 2024 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధంవిధించింది. అయితే ప్రస్తుతం ధరలు కొంతమేరకు అదుపులో ఉండడంతో నిషేధాన్ని తొలగిస్తారని ఊహాగానాలు వచ్చాయి. దీనిపై తాజాగా వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి స్పష్టతనిచ్చారు. దేశంలో ఉల్లిని తక్కువ ధరలో అందించడానికి, ప్రజలందరికీ లభ్యత విషయంలో సమస్యలు రానీయకుండా చూడడానికి నిషేధాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఇటీవల శీతాకాలంలో ఉల్లి పంట విస్తీర్ణం తక్కువగా ఉండడం, పటం దిగుబడి ఆశించిన మేరకు వచ్చే అవకాశం లేకపోవడంతో మార్చి 31 తర్వాత కూడా నిషేధాన్ని ఎత్తివేసే అవకాశం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2023 రబీ సీజన్‌లో ఉల్లి ఉత్పత్తి 22.7 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. ఇంతకుముందు దేశంలో ఉల్లి ధరలు భారీ స్థాయికి చేరడంతో 2023 ఆగస్టులో, డిసెంబరు 31, 2023 వరకు ఉల్లిపాయల ఎగుమతిని నిషేధించారు. 2023 అక్టోబర్‌లో, వినియోగదారులకు ఉపశమనం కలిగించడానికి రిటైల్ మార్కెట్‌లలో బఫర్ ఉల్లిపాయ స్టాక్‌ను కిలోకు రూ.25 సబ్సిడీ రేటుతో విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది.



# విభోర్ స్టీల్ షేర్లు భేష్

**ముంబై, ఫిబ్రవరి 20:** స్టీల్ పైపుల తయారీ సంస్థ విభోర్ స్టీల్ ట్యూబ్స్ షేర్లు అరంగేట్రంలో అదరగొట్టాయి. ఐపిఒలో ఇష్యూ ధర రూ.151 కాగా, ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 181.46 శాతం పెరిగి రూ.450 వద్ద లిస్టయింది. బిఎస్‌ఇలో 178.81 శాతం పెరిగి రూ.421 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తర్వాత షేరు విలువ 192.72 శాతం పెరిగి రూ.442 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒలో కనీసం రూ.14,949తో 99 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని విభోర్ స్టీల్ ట్యూబ్స్ నిర్దేశించింది. దీంతో లిస్టింగ్‌లో ఇన్వెస్టర్లు ఒక్కో లాట్‌పై రూ.27,126 లాభాన్ని పొందారు. అప్పర్ సర్క్యూట్ వద్ద రూ.28,809 ఆర్జించినట్లయింది. లిస్టింగ్‌లో కంపెనీ మార్కెట్ విలువ బిఎస్‌ఇలో రూ.838.14 కోట్లుగా నమోదైంది. ఈ ఐపిఒ ఫిబ్రవరి 13-15 మధ్య జరిగింది. షేర్ల ధరల శ్రేని రూ.141-151గా నిర్ణయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ తెలిపింది. భారీ ఇంజినీరింగ్ పరిశ్రమల్లో ఉపయోగించే అత్యున్నత నాణ్యత కలిగిన స్టీల్ ట్యూబులు, పైపులను ఈ కంపెనీల తయారు చేస్తుంటుంది. చమురు, నీరు, గ్యాస్ సరఫరా చేసే వాటితో పాటు వ్యవసాయ అవసరాలకోసం వినియోగించేపైపులనూ అందిస్తుంది. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసే లోహపు బ్యారియర్లను తయారు చేస్తుంది. జిందాల్ పైప్స్‌ను ఈ కంపెనీ ప్రధాన కస్టమర్లలో ఒకటి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.